Postel No. MBN/08/2016-2018




పురాతనమైన సమస్త రోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల నొప్పులకు సమూలంగా వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాశ్రమము
నారాయణపేట రోడ్డు,ఊట్కూర్ మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :24 | సంచిక :244 | సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | శుక్రవారం 26 డిసెంబర్ 2025 | పేజీలు :12 | వేల రూ5 /-


## పొలిటికల్ థ్రిల్లర్ గా...
# దానం సీరియల్

**హైదరాబాద్, డిసెంబర్ 25:**తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం ఇప్పుడు క్లైమాక్స్ దశకు చేరుకుంది. ముఖ్యంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారం ఒక పొలిటికల్ థ్రిల్లర్‌ను తలపిస్తోంది. సాంకేతిక అంశాల సాకుతో కొందరు ఎమ్మెల్యేలు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నా, దానం నాగేందర్ విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. ఆయన తీసుకున్న నిర్ణయం, ఇప్పుడు ఆయన చేస్తున్న వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీవల ఐదుగురు ఎమ్మెల్యేల



విషయంలో ఇచ్చిన రూలింగ్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. వారు పార్టీ మారలేదని స్పీకర్ తేల్చిచెప్పినప్పటికీ, మిగిలిన ఐదుగురు ఎమ్మెల్యేల పరిస్థితి ఏంటన్నది ఉత్కంఠ రేపుతోంది. ఇందులో అందరి దృష్టి దానం నాగేందర్‌పైనే ఉంది. ఎందుకంటే ఆయన కేవలం పార్టీ కండువా కప్పుకోవడమే కాదు, ఏకంగా కాంగ్రెస్ తరపున ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఇది రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత వేటుకు తిరుగులేని సాక్ష్యం.బిఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని సికింద్రాబాద్ - మిగతా3లో

## లిక్కర్ అమ్మకాలు
# అర్ధరాత్రి వరకు ఓ పెన్

**హైదరాబాద్, డిసెంబర్ 25:**న్యూ ఇయర్ వేళ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మద్యం విక్రయదారులు, వినియోగదారులకు ఊరటనిచ్చేలా డిసెంబర్ 31వ తేదీన మద్యం విక్రయాల వేళలను పొడిగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేక జీవోను జారీ చేసింది.ఎక్సైజ్ శాఖ ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రంలోని అన్ని వైన్ షాపులు డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి 12:00 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఇక బార్లు, క్లబ్బులు , టూరిజం ప్రాంతాల్లోని హోటళ్లు, అలాగే ప్రత్యేకంగా అనుమతి పొందిన ఈవెంట్ నిర్వాహకులకు రాత్రి ఒంటి గంట వరకు పని చేయడానికి అనుమతి ఉంటుంది.మరోవైపు న్యూ ఇయర్ వేళ హద్దుదాటి ప్రవర్తించే వారిపై పోలీస్ శాఖ నిఘా పెట్టనుంది.



డిసెంబర్ 27వ తేదీ నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ కూడా ప్రత్యేక తనిఖీలు , డ్రైవ్స్ చేపట్టనుంది. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా వచ్చే మద్యం , నిషేధిత - మిగతా3లో



## కీ రోల్ కానున్న
# పెన్ డ్రైవ్

**హైదరాబాద్, డిసెంబర్ 25:**తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు అనూహ్య మలుపు తిరిగింది. ఇన్నాళ్లూ విచారణ, అరెస్టుల చుట్టూ తిరిగిన ఈ కేసు దర్యాప్తు ఇప్పుడు ఒక పెన్‌డ్రైవ్ కేంద్రంగా మారింది. అందులో నిక్షిప్తమైన సమాచారం బీఆర్ఎస్ అగ్రనాయకత్వానికి కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు వద్ద లభించిన ఈ పెన్‌డ్రైవ్‌లో ట్యాపింగ్‌కు సంబంధించిన పక్కా ఆధారాలు ఉన్నాయని సిట్ భావిస్తోంది. ఈ సాక్ష్యాల ఆధారంగానే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులకు నోటీసులు జారీ చేసేందుకు రంగం సిద్ధమవుతున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతోంది.ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న సమయంలో ప్రభాకర్ రావు అత్యంత రహస్యంగా సేకరించిన సమాచారాన్ని ఈ పెన్‌డ్రైవ్‌లో భద్రపరిచినట్లు సిట్ గుర్తించింది. ఇందులో ఉన్న వివరాలు చూసి అధికారులే విస్తుపోతున్నారు. కేవలం ఫోన్ నంబర్లు మాత్రమే కాకుండా.. హైకోర్టు జడ్జీలు, ప్రముఖ జర్నలిస్టులు, కీలక రాజకీయ నాయకులు, బడా వ్యాపారవేత్తల పూర్తి ప్రొఫైల్స్ ఇందులో ఉన్నట్లు సమాచారం. వందల సంఖ్యలో ట్యాప్ చేసిన ఫోన్ నంబర్లు, వారి వ్యక్తిగత సమాచారం ఇందులో నిక్షిప్తమై ఉందిప్రస్తుతం సిట్ కస్టడీలో ఉన్న మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావును ఈ పెన్‌డ్రైవ్ ఆధారంగానే అధికారులు ప్రశ్నిస్తున్నట్లు తెలిసింది. ఎల్లుండి వరకు ఆయన్ను విచారించనున్న నేపథ్యంలో.. ఈ పెన్‌డ్రైవ్‌లోని డేటాను ఎవరి ఆదేశాల - మిగతా3లో

## రేవంత్ స్కెచ్ లో కేసీఆర్..
# అసెంబ్లీకి వస్తారా..?

**హైదరాబాద్, డిసెంబర్ 25:**కృష్ణా జలాల విషయంలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన ఆరోపణలపై క్విక్‌గా రియాక్ట్ అయ్యారు సీఎ రేవంత్ రెడ్డి. వెంటనే చిట్ చాట్ పేరుతో అన్ని అంశాలపై మాట్లాడిన సీఎం రేవంత్..ఏకంగా కొడంగల్ వేదికగా గులాబీ బాస్‌కు బిగ్ సవాల్ చేశారు. ఈ నెల 29 నుంచి అసెంబ్లీ స్టార్ట్ అవుతుంది. నీళ్లా..నిధులా..నియమకాలా, సంక్షేమ పథకాలా..ఆప్షన్ మీదే..ఏ అంశామైనా చర్చించేందుకు రెడీ అంటూ ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. ముఖాముఖి తేల్చుకుందాం రమ్మంటూ సవాల్ చేస్తున్నారు. అయితే అన్ని అంశాల కంటే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని రేవంత్ ప్రధాన అస్త్రంగా వాడుకునే అవకాశం ఉందట. అసెంబ్లీ వేదికగా ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని చర్చకు పెట్టి..బీఆర్ఎస్ పార్టీని పూర్తిగా కార్నర్ చేయాలనేది రేవంత్ వ్యూహమంటున్నారు. సేమ్‌టైమ్ కేసీఆర్ సభకు వస్తే..కృష్ణా జలాల ఎపిసోడ్‌కు కూడా అక్కడే ఫుల్ స్టాప్ పెట్టాలనేది రేవంత్ స్కెచ్‌అట. సభలు పెట్టి కేసీఆర్ ప్రజల్లోకి వెళ్లే కంటే ముందే అసెంబ్లీకి రావాలంటూ సవాల్ చేస్తూ రేవంత్ కొత్త ఎత్తుగడ వేశారన్న చర్చ జరుగుతోంది. %ూశ్రీంశీ =ఖుఃం%: నేనూ హీరోయిన్‌నే.. మీది చేతగానితనం.. నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే..: శివాజీపై అనసూయ మళ్లీ ఫైర్. కృష్ణాజలాల అంశంతో పొలిటికల్‌గా యాక్టీవ్ కావాలని కేసీఆర్ ప్లాన్



చేస్తున్నారు. అందుకే నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌లో సభలకు రెడీ అవుతున్నారు. ఈ మీటింగ్‌లకు తాను స్వయంగా హాజరవుతానని..ఇక నుంచి ఐయామ్ ఆన్ ది ఫీల్ అంటూ చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ చేతగాని తనం వల్లే తెలంగాణకు - మిగతా3లో

## మంటల్లో
# బస్సు దగ్ధం..



### ప్రయాణికుల సజీవ దహనం

**బెంగళూరు:**కర్ణాటకలో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును కంటైనర్ లారీ ఢీకొట్టిన ఘటనలో బస్సులో న మంటలు చెలరేఆయి. ప్రయాదంలో 18 మందికి పైగా సజీవ దహనం అయ్యారు. ట్రావెల్స్ బస్సు మంటల్లో పూర్తిగా కాలి బూడిదైయింది. బెంగళూరు నుంచి గోకర్ణ కు వెళ్తుండగా హిరియూర్ లోని గోర్లట్లు వద్ద ఘటన చోటు చేసుకుంది. గుఉరువారం ఉదయం 3గంటల ప్రాంతంలో ఘటన జరిగింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం వుంది. మృతులు అంతా గోకర్ణ చెందిన వారిగా గుర్తించారు. బస్సు లో 31 మంది ప్రయాణికులు వున్నారు. .

## ఆటగాళ్ల ఎంపికలో
# బంధుప్రీతికి ఆనాడే అంతం : ప్రధాని మోదీ


ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతి 2014 లోనే అంతమైందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఇప్పుడు కష్టపడేతత్వం, నైపుణ్యం ఉన్న పేద పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని అన్నారు. యువతలో క్రీడా సంస్కృతి, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఢిల్లీలో నిర్వహించిన 'సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా వేలాది ప్రతిభావంతులైన క్రీడాకారులను దేశం గుర్తిస్తున్నదని ప్రధాని చెప్పారు. 2014 కు



ముందు క్రీడాకారుల - మిగతా3లో

## మూడు మున్సిపల్
# కార్పొరేషన్లుగా హైదరాబాద్

**హైదరాబాద్, డిసెంబర్ 25:**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పాలనాపరమైన సంస్కరణలకు ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. డివిజన్ల పునర్విభజన ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకోవడంతో.. క్షేత్రస్థాయిలో పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు జోన్లు, సర్కిళ్ల సంఖ్యను భారీగా పెంచాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ నిర్ణయించారు. ఈ ప్రతిపాదిత ప్రణాళికపై రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడమే తరువాయి.. వారం రోజుల్లో కొత్త సర్కిళ్లు, జోన్ల హద్దులను ఖరారు చేస్తూ అధికారిక ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది.గతంలో 650 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న జీహెచ్ఎంసీ.. ఇటీవల 27 శివారు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల విలీనంతో




ఏకంగా 2,053 చదరపు కిలోమీటర్లకు విస్తరించింది. ప్రస్తుతం ఆరు జోన్లు, 30 సర్కిళ్ల ద్వారా సాగుతున్న పరిపాలన ఇంత - మిగతా3లో

## వాజ్‌పేయి ప్రసంగాలు, వ్యక్తిత్వం
# యువతకు మార్గదర్శకాలు

**: కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబర్ 25:** అటల్ జీ 101వ జన్మదినం సందర్భంగా దేశమంతా ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుకుంటున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని , భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు కేంద్రమంత్రి. అనంతరం మాట్లాడుతూ.. అటల్ బిహారీ వాజ్‌పేయి మంచి వక్త, మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని కొనియాడారు. ఒక్క ఓటు తేడా ఉంటే నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేసి ప్రధాని పదవిని తృణ ప్రాయంగా వదులుకున్న మహోన్నతమైన నేత అటల్ జీ అని అన్నారు. భారతదేశ రక్షణ కోసం ఎంతో కృషి చేసి




సుపరిపాలన అందించిన నేత అని తెలిపారు. సర్వ శిక్ష అభియాన్ పేరుతో విద్యాలయాల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేశారని చెప్పారు.. పేద ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యుదయం కోసం అనేక సంస్కరణలు తీసుకోచ్చిన నేత అటల్ అని అన్నారు.

ఆయన ప్రసంగాలు, వ్యక్తిత్వం దేశ యువతకు మార్గదర్శిగా నిలిచాయన్నారు. పాకిస్థాన్ వెన్నుపోటు పొడిస్తే తిరిగి పాక్‌కు మూడు చెరువుల నీళ్ళు తాగించి పాక్‌ను మట్టికరిపించిన ఘనత అటల్‌కు దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఒక దేశం నుండి మరొక దేశానికి.. ఢిల్లీ నుంచి లాహోర్‌కు బస్‌లో వెళ్లిన మొదటి ప్రధాని మోదీ అని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి పేరుతో దేశ వ్యాప్తంగా రోడ్ల విస్తరణ చేసిన ఘనత ఆయనది అని అన్నారు. దేశ ప్రగతిలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడన్నారు. దేశ యువతకు అటల్ జీ జీవితం ఒక స్ఫూర్తి అనితెలిపారు. నేడు వాజ్‌పేయికు యావత్ దేశం ఘనంగా నివాళి అర్పిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# గుమ్మా అటవీ ప్రాంతంలో ఎన్‌కౌంటర్..

### ఇద్దరు మావోయిస్టులు మృతి

**హైదరాబాద్** : ఒడిషా రాష్ట్రం కంధమాల్ జిల్లా బెల్ఘర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుమ్మా అటవీ ప్రాంతంలో బుధవారం భద్రతా దళాలతో జరిగిన కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మా అటవీ ప్రాంతంలో సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారం మేరకు కోటగడ్‌లో స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో ఎదురుపడిన మావోయిస్టులు.. భద్రతా బలగాలపై కాల్పులు జరిపారు. దీంతో ఎదురుకాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మృతుల్లో రాయగఢ్ ఏరియా కమిటీ సభ్యుడు, బారి అలియాస్ రాకేష్, మరొకరు అమృత్‌గా గుర్తించారు. సంఘటన స్థలంలో రెండు ఆయుధాలను పోలీసులు స్వాధీనం



చేసుకున్నారు. కాగా, బారి తలపై రూ.22 లక్షల నగదు బహుమతి ప్రకటించగా, అమృత్ తలపై రూ.1.65 లక్షల రివార్డు ప్రకటించారని అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్లు కొనసాగుతున్నాయని, మరిన్ని బలగాలను మోహరించామని ఏడీజీ (యాంటీ నక్సల్ ఆపరేషన్స్) సంజీబ్ పాండా తెలిపారు.

## సంపాదకీయం


# సంక్షేమ రథం.. అభివృద్ధి పథం

అభివృద్ధి, సంక్షేమం అనే మాటలను రోజూ నేతల నోట మనం వింటున్నాం. అలాగే, ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయనో లేక సంక్షేమం పేరుతో ఖజానాను గుల్లచేసి, అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నాయనే వాదనలూ మన చెవినపడుతూనే ఉంటాయి. అయితే, సంక్షేమం, అభివృద్ధి అనేవి రెండు వేర్వేరు అంశాలు. ఇవి ఒకదానితో ఒకటి పోటీపడే అంశాలు కావు. అవి పరస్పరాధారితాలు. సంపూరకాలు. సంక్షేమం అనేది కాలక్రమంలో అభివృద్ధికి దారితీస్తుంది. ప్రజల ఆర్థిక పరిస్థితిని, జీవన ప్రమాణాలను తర్వాతి స్థాయికి తీసుకుపోతుంది.సరైనదిశగా దీనిని అమలు చేస్తే, కాలక్రమంలో ఇక.. సంక్షేమ కార్యక్రమాలతో పనిలేని సమాజం ఏర్పడుతుంది. తొలిదశలో ప్రాథమిక అవసరాలైన కూడు, గూడు, గుడ్డ వంటివి సమకూర్చటం, తర్వాతి దశలో విద్య, వైద్య సౌకర్యాలు అందించడం ద్వారా పౌరుల ఆర్థిక, సామాజిక స్థితి దిగజారకుండా చూస్తూనే, కొంతకాలానికి వాటిని మెరుగుపడేలా చేయటమే సంక్షేమం అసలైన అర్థం. పౌరులకు కనీస అవసరాలు, విద్య, వైద్యంతో బాటు తగిన ఉపాధి, కనీస విరామం, వినోదాలను అందిస్తే వచ్చే సానుకూల ప్రగతినే ఆర్థికవేత్తలు.. అభివృద్ధి అంటున్నారు. అభివృద్ధి, సంక్షేమం మధ్య సమతుల్యతను పాటిస్తూ ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవటమే ఇప్పుడు వాటికి పెద్ద కసరత్తుగా మారుతోంది. మనదేశంలో కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధి కోసం కొన్ని అనవసర పథకాలను అమలు చేస్తున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీలు ఎన్నికల వేళ.. ఓట్ల కోసం హడావుడిగా ఆయా పథకాలను అమలు చేసిన ఘటనలు గతంలో, వర్తమానంలోనూ చాలానే ఉన్నాయి. ఓటర్లను ఏమార్చుతూ, ఓట్లు రాల్చుకునేందుకు ఆయా పార్టీలు ప్రజలు పన్నులుగా కట్టిన డబ్బును స్వలాభం కోసం పథకాలకు వెచ్చించటం ఖచ్చితంగా అభ్యంతరకరమే. వాటిని ఉచితాలు అనటంలో తప్పులేదు. కానీ, ఒక నిర్దిష్టమైన సామాజిక, ఆర్థిక ప్రగతిని సమాజంలో తీసుకొచ్చేందుకు, నిపుణులతో చర్చించి, ఒక స్పష్టతతో, పథకాల లక్ష్యాలను ముందుగా నిర్దేశించుకుని, ఎన్నికలకు ముందే తమ పథకం లక్ష్యం, దానిని అమలుచేసే మార్గం గురించి నిర్దిష్టంగా ప్రజలకు ముందే చెబితే వాటిని ఉచిత పథకాలు అనలేము. పైగా, మన రాజ్యాంగం పౌరులకు సంక్షేమ రాజ్యమనే హామీనిచ్చింది. మన రాజ్యాంగంలోని 14వ అధికరణ సమానత్వపు హక్కును ప్రతిపాదించగా, 38వ అధికరణ పౌరులందరికీ సమాన అవకాశాలను ఇచ్చేలా పూచీపడింది. మన దేశంలోని ఆర్థిక అసమానతల గురించి, వాటికి గల చారిత్రక, ఆర్థిక, సామాజిక నేపథ్యాల గురించి, ఈ అసమానతలను సరిదిద్దటానికి రాజ్యం.. ఏ విధంగా సంక్షేమంపై దృష్టిపెట్టాలనే అంశాలను నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ తన 'అన్సర్టెన్ గ్లోరీ: ఇండియా అండ్ ఇట్స్ కాంట్రడిక్షన్స్'అనే పుస్తకంలో వివరంగా రాశారు. ఇందులో పలు రాష్ట్రాల అభివృద్ధి నమూనాలను సేన్ చర్చించారు. తమిళనాడు ఇతర రాష్ట్రాల కంటే ఎందుకు, ఏ రంగాలలో ముందున్నదనే విషయాన్ని ఆయన గణాంక సైతంగా చెప్పుకొచ్చారు. దేశ ఆర్థిక ప్రగతి తీవ్ర మందగమనంలో ఉన్నప్పుడూ.. తమిళనాడు వృద్ధి బాటలోనే పయనించిందని సేన్ ప్రశంసించారు. దేశం మొత్తంలో తయారీ రంగంలో గుజరాత్ ముందంజలో ఉన్నప్పటికీ, అభివృద్ధి పంపిణీ, మానవ వనరుల అభివృద్ధిలో బాగా వెనకబడి ఉందని, కేరళ మానవ వనరుల అభివృద్ధిలో ముందంజలో ఉన్నా.. తయారీ రంగం, ఐటిలో బాగా వెనుకబడిందని వివరించారు. కానీ, అన్ని రంగాలలో సంతులిత అభివృద్ధి సాధించిన ఏకైక రాష్ట్రంగా తమిళనాడు నిలిచిందని, ఇదంతా తమిళనాడు పాలకులు ఆచరించిన రాజకీయ సిద్ధాంతం చలువేనని ఆయన విశ్లే షించారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఆ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని, గ్రామీణ స్థాయినుంచే ఉచిత వృత్తి విద్యకు ప్రాధాన్యతనిచ్చిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఇక.. సంక్షేమ పథకాలను 'ఉచితాలు' అంటూ ఎద్దేవా చేస్తూ.. వాటి సామాజిక, ఆర్థిక ప్రయోజనాలను తక్కువ చేసి చూపే ప్రయత్నాలూ జరుగుతున్నాయి. ప్రజల సొమ్మును మిఠాయిలుగా పంచుతున్నారని వాదించేవారు మన ప్రభుత్వాలు కట్టించిన ఉచిత టాయిలెట్లు, అందించిన గ్యాస్ కనెక్షన్లు, గృహ పథకాలూ అలాంటివేనని చెప్పగలరా? అంటే.. లేదు అనే సమాధానమే వస్తుంది. ఉచితాలు, అనుచితాల విషయంలో తార్కికమైన చర్చ కంటే.. రాజకీయ విమర్శలు అధికం కావటంతో మన పథకాలలో ఏవి ఉచితాలు, ఏవి అనుచితాలనేది నిర్దిష్టంగా గీతగీసినట్లు వేరుచేయటం కష్టంగామారుతోంది. బీహార్, మధ్యప్ర దేశ్ రాష్ట్రాల్లో ప్రభుత్వ స్కూలులో చదివే బాలికలకు సైకిళ్ల పంపిణీ జరుగుతోంది. తమిళనాడులో గతంలో 'అమ్మ'క్యాంటీన్లు, వర్తమానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 'అన్న' క్యాంటీన్లు నడుస్తున్నాయి. ఈ పథకాలన్నీ మంచి ఫలితాలను రాబట్టాయని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. బీహార్‌లో సైకిళ్ల మూలంగా బాలికా విద్య పెరిగింది. పొరుగూళ్లకువెళ్లి చదువుకునే వీలు.. వారికి స్వేచ్ఛనూ ఇచ్చింది. అన్న క్యాంటీన్ల మూలంగా పట్టణ, నగర ప్రాంతాలలోని వీధి వ్యాపారులు, శ్రామిక వర్గం వేళకింత చౌకగా పొట్ట నింపుకుంటున్నారు. ఢిల్లీలో ఆమ్ఆద్మీ పార్టీ ఇచ్చిన ఉచితవిద్యుత్ ఉన్నత, మధ్యతరగతికి కంటగింపుగా ఉన్నప్ప టికీ, దేశరాజధానిలో ఈ వర్గాలకు సేవలందించే లక్షలాది పేద, అసంఘటిత రంగ కార్మికులకు మేలు జరిగింది. తెలంగాణలో ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్‌టిసి ప్రయాణం విషయంలోనూ పేద, దిగువ మధ్యతరగతి శ్రామిక వర్గాలకు కలుగుతున్న మేలును నేడు ప్రత్యక్షంగా చూస్తున్నాం.ఏది సంక్షేమ పథకం? ఏది ఉచితం? అనే విషయంలో సామాన్యులతో పోల్చితే కంటే సామాజికవేత్తలు, ఆర్థికవేత్తల దృష్టికోణం భిన్నంగా ఉంది. వ్యక్తి ప్రయోజనం 'కంటే సామాజిక ప్రయోజనం చేకూర్చే విద్య, ఆరోగ్య సేవలు పౌరులకు ఉచితంగా లభిస్తే, దీర్ఘకాలంలో వాటి ఫలితం ఉంటుందని వారి వాదన. ఉచితాలపై గతంలో సుప్రీంకోర్టులో దాఖలైన కేసు విచారణ సమయంలో నాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి రమణ మాట్లాడుతూ.. 'ఒక క్షురకునికి షేవింగ్ కిట్, ఒక విద్యార్థికి సైకిల్, గీత కార్మికులకు అవసరమైన పనిముట్లు, రజకునికి ఇస్త్రీ తయారీ రంగంలో గుజరాత్ ముందంజలో ఉన్నప్పటికీ, అభివృద్ధి పంపిణీ, మానవ వనరుల అభివృద్ధిలో బాగా వెనకబడి ఉందని, కేరళ మానవ వనరుల అభివృద్ధిలో ముందంజలో ఉన్నా.. తయారీ రంగం, ఐటిలో బాగా వెనుకబడిందని వివరించారు. మన స్వరాజ్య పోరాట లక్ష్యం కేవలం స్వాతంత్ర్యాన్ని పొందటమే కాదు. ఒక సర్వసత్తాక, సంక్షేమ, స్వావలంబన గల దేశంగా దీనిని మలచటం కూడా. కనుక, ఉమ్మడి అవసరాల్ని తీర్చటానికి పౌరులు ఏర్పరుచుకున్న పాలనా వ్యవస్థలు.. తమ రాజకీయ అధికారం కోసం అసలు లక్ష్యాన్ని పణంగా పెట్టి పౌరులు పేదలను తాత్కాలికంగా సంతోషపెట్టినా దీర్ఘకాలంలో నష్టపోయేది పేదలేనని వాస్తవాన్ని ఎరుకలో ఉంచుకుంటూ పథకాల రూపకల్పన చేయాలి. సకల జనులకు స్వాతంత్ర ఫలాలు అందే వరకు అవసరమైన మేర సంక్షేమం అందించాల్సిన బాధ్యత నుంచి మన ప్రభుత్వాలు వైదొలగకుండా చూడాల్సిన బాధ్యత పౌరసమాజం మీదే ఉంది.

# నేడు బాబా ఆమ్టే జయంతి

### దీన జన బాంధవుడు బాబా ఆమ్టే

నిరు పేదలు, అన్నార్తుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహెూన్నత వ్యక్తి బాబా ఆమ్టే.. అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ ఆమ్టే. ప్రముఖ సంఘసేవకుడిగా ప్రసిద్ధిగాంచిన బాబా ఆమ్టే ముఖ్యంగా కుష్టు రోగుల పాలిట దేవుడిగా మారినాడు.డిసెంబర్ 26, 1914లో మహారాష్ట్రలోని వార్ధా జిల్లా హింగన్‌ఘాట్‌లో ఒక ఉన్నత దేశస్థ బ్రాహ్మణ జాగిర్దార్ కుటుంబంలో జన్మించాడు. అతని అసలు పేరు మురళీధర్ దేవదాస్ అమ్టే కాగా చిన్నతనంలోనే అతన్ని బాబా అని పిలిచేవారు. బాబా అనేది ఎవరో ప్రధానం చేసిన బిరుదు కాదు అది తల్లిదండ్రులు పెట్టిన ముద్దుపేరు. న్యాయశాస్త్రంలో శిక్షణ పొందిన తరువాత వార్ధాలో న్యాయ అభ్యాసం ప్రారంభించాడు. అదే సమయంలో భారత జాతీయోద్యమ పోరాటం జరుగుతుండేది. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో అరెస్ట్ కాబడిన జాతీయ నేతల తరపున కోర్టులలో వాదించేవాడు. క్రమక్రమంగా మహాత్మా గాంధీ వైపు ఆకర్షితుడైనాడు. గాంధీజీతో పాటు కొంత కాలం సేవాగ్రం ఆశ్రమంలో గడిపినాడు. ఆ తరువాత జీవితాంతం వరకు గాంధీజీ సిద్ధాంతాలకే కట్టుబడినాడు. వేషధారణలో




కూడా గాంధీజీ వలె ఖద్దరు దుస్తులనే వాడేవాడు. గాంధీజీ వలె జీవితాంతం అణగారిన వర్గాల కృషికై పాటుపడ్డాడు.సమాజంలోని రుగ్మతలు, పేదల దీన స్థితికి చలించే ఆయన తన జీవితాన్ని కుష్టు రోగుల సేవలకు, వారి పునరావాసానికి కృషి చేశారు. పర్యావర్ణ పరిరక్షణకూ, అడవులు పెంపకానికి ఆయన కృషి చేశారు. కుష్టురోగుల సేవలకై చంద్రాపూర్ జిల్లాలో ఆనంద్‌వన్ ఆశ్రమాన్ని స్థాపించి అతను కూడా వారితోపాటే అక్కడే జీవితాన్ని గడిపి 2008, ఫిబ్రవరి 9న తన ఆశ్రమంలోనే మృతి చెందిన మహనీయుడు. ఉన్నత కుటుంబంలో జన్మించి భోగభాగ్యాలను వదిలి అణగారిన వర్గాల మేలు కొరకై జీవితాంతం కృషిసల్పిన అతని కృషి మరవలేనిది.బాబా ఆమ్టే సేవలకు గుర్తింపుగా అనేక అంతర్జాతీయ, జాతీయ అవార్డులు వచ్చాయి. రామన్ మెగసేసే అవార్డు, జాతీయ పద్మ అవార్డులు ఆయనను వరించాయి. డిసెంబర్ 26, 2018న, సెర్చ్ ఇంజన్ గూగుల్ అతని 104వ పుట్టినరోజు సందర్భంగా, గూగుల్ డూడుల్‌తో అతనిని స్మరించుకుంది. ఆయన ఈ లోకం విడిచి వెళ్లిపోయిన ఆమ్టే కుమారుడు ప్రకాశ్ ఆమ్టే తండ్రి సేవలను కొనసాగిస్తున్నారు. ఆయన బాటలోనే నడిచి తండ్రికి తగ్గ తనయుడిగానే గుర్తింపు తెచ్చుకున్నారు.

# రికార్డుల వేటలో ప్లాటినం

పసిడి ప్రియులకు బంగారం ధరలు షాక్ ఇస్తుంటే, ప్లాటినం ఏకంగా రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తోంది. ట్రేడింగ్‌లో ప్లాటినం ధర ఒకానొక దశలో ఔన్స్‌కు %వి%2,378 అనే చారిత్రాత్మక గరిష్ట స్థాయిని చేరుకుంది. ఈ ఏడాది ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్లాటినం ఏకంగా 162% పెరగడం విశేషం. 1987 తర్వాత ప్లాటినం ధరలో ఇంతటి భారీ వార్షిక పెరుగుదల నమోదు కావడం ఇదే తొలిసారి.రికార్డుల వేటలో ప్లాటినం.. 2025లో బంగారం కంటే రెట్టింపు లాభఅంతర్జాతీయ ఉద్రిక్తతలు: ముఖ్యంగా అమెరికా-వెనిజులా మధ్య పెరుగుతున్న భౌగోళిక ఉద్రిక్తతలు ఇన్వెస్టర్లను సురక్షితమైన పెట్టుబడిగా భావించే విలువైన లోహాల వైపు మళ్ళించాయిఅమెరికా ఫెడరల్ రిజర్వ్ వచ్చే ఏడాది వడ్డీ రేట్లను మరింత తగ్గించవచ్చనే అంచనాలతో డాలర్ విలువ పడిపోవడం ప్లాటినం ధరలకు




కలిసొచ్చింది.త: ప్రపంచంలోనే అతిపెద్ద ప్లాటినం ఉత్పత్తి దేశమైన దక్షిణాఫ్రికాలో మైనింగ్ సమస్యల వల్ల వరుసగా మూడో ఏడాది కూడా ఉత్పత్తిలో లోటు కనిపిస్తోంది.వాహన రంగంలో డిమాండ్: పెట్రోల్, డీజిల్ కార్లపై ఐరోపా సమాఖ్య 2035 నాటికి విధించాలనుకున్న నిషేధాన్ని సవరించడంతో, పొల్యూషన్ కంట్రోల్ కోసం ఉపయోగించే ప్లాటినంకు మళ్ళీ డిమాండ్ పెరిగింది.సాధారణంగా అందరూ బంగారం పైనే దృష్టి పెడతారు. కానీ 2025లో ప్లాటినం రాబడి బంగారాన్ని మించిపోయింది.గోల్డ్: ఈ ఏడాది 80% పెరిగింది.
సిల్వర్: అక్టోబర్‌లో వచ్చిన షార్ట్ స్క్వీజ్ వల్ల 150% లాభపడింది.ప్లాటినం: అన్నింటినీ వెనక్కి నెట్టి 162% వృద్ధితో కింగ్‌లా నిలిచింది.మరోవైపు పల్లాడియం ధర కూడా ఈ ఏడాది 121% పెరిగి, మూడేళ్ల గరిష్టమైన %వి%2,022కి చేరుకుంది. అమెరికా అధ్యక్షుడి కఠిన వాణిజ్య విధానాలు, ఇతర దేశాలపై ఆంక్షల హెచ్చరికల నేపథ్యంలో విలువైన లోహాల ధరల జోరు ఇప్పుడప్పుడే తగ్గేలా కనిపించడం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సేవా కార్యక్రమాలు మరువని ప్రజలు

### సెన్సేషనల్ తీర్పు ఇచ్చిన బూరుగుపల్లి గ్రామస్తులు

### వినూత్న కార్యక్రమాలతో జిల్లాలో ఆద్మర్శంగా నిలుస్తున్న సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్

**చొప్పదండి:** నిరంతరం ప్రజలకు సేవ చేయాలనే తపనతో తన శాయ శక్తుల పరి తపిస్తూ పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు సహాయాలు రక్తదానాలు ఇలా ఎన్నో రకాల కార్యక్రమాలను చేపట్టిన దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ కు బూరుగు పల్లి గ్రామ ప్రజలు పట్టం కట్టారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో గౌడ కల్లు గీత కార్మిక కుటుంబానికి చెందిన కీ. శే.దూలం బక్కయ్య గౌడ్ లచ్చవ్వ దంపతుల ఏకైక పుత్రుడు దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ మధ్యతరగతి కుటుంబానికి చెందడంతో తన శక్తికొలది విధ్యాబ్యాసం కొనసాగించి ల్యాబ్ టెక్నీషియన్ గా పలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో పనిచేస్తూ గత కొంతకాలంగా నమ్మకంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అపెక్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ తనకు వచ్చిన సాలరీలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తూ వస్తున్నాడు. తన సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై తన స్నేహితులు కూడా తనకు అండగా నిలబడి ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయాలు అందిస్తూ పలు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యంగా రాష్ట్ర మొత్తం కుదిపేసిన కరోనా వైరస్ లాక్ డౌన్ సమయంలో నిరుపేదలకు ఉచిత నిరంతర అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. హాస్పిటల్స్ లో అడ్మిట్ అయి అత్యవసర సమయంలో రక్తం అందక ఇబ్బంది పడుతున్న వారికి నేనున్నాను అంటూ ముందుకు వచ్చి 56 సార్లు పైగా తానే స్వయంగా రక్తదానం చేస్తూ మరియు ఇతర స్నేహితులతో కూడా రక్తదానం చేపిస్తూ ఎందరో ప్రాణాలను కాపాడాడు. గ్రామాలలో వైద్యం అందక డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న వారికి ఇతరత్రా ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారికి అండగా నిలిచి తన మిత్ర బృందంతో కలిసి ఆర్థిక సహాయాలు చేశాడు. బూరుగుపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించేందుకు తన కృషి ఎంతో ఉంది. గ్రామంలో హాస్పిటల్స్ కు వెళ్లి పేద ప్రజలు అధిక బిల్లులతో బాధపడుతున్న వారికి తానే స్వయంగా సంబంధిత




డాక్టర్లతో మాట్లాడి బిల్లులను తగ్గించడం పరీక్షలలో రాయితీలు ఇప్పించడం ఉచితంగా వైద్య పరీక్షలు చేపించడం జరిగింది. బీజేపీ ఓ బి సి జిల్లా మోర్చా అధ్యక్షులుగా కొనసాగుతూ ఎంపీ బండి సంజయ్ కుమార్ అండదండలతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాడు. గంగాధర మండలం లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా కొనసాగి మండలంలో ఎంతోమందికి సహాయ కార్యక్రమాలు చేపట్టి ఉచిత కంటి ఆపరేషన్లు కూడా చేపించాడు. బూరుగుపల్లి గ్రామంలో ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలిగిన నేనున్నాను అంటూ అందరి ఇంటిలో కుటుంబ సభ్యులు ఉన్నాడు. స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామ ప్రజల మద్దతుతో గ్రామ సర్పంచిగా పోటీలో నిలబడి ప్రత్యర్థులపై అత్యధిక మెజారిటి సాధించి జిల్లాలోనే చరిత్ర సృష్టించాడు. బూరుగుపల్లి గ్రామ ప్రజలు డబ్బులకు ప్రలోభ పడకుండా దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ గతంలో చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి గ్రామానికి నిజమైన సేవ చేసే నాయకుడు కావాలని సర్పంచ్ గా గ్రామస్థులు భారీ మెజార్టీతో గెలిపించి పట్టం కట్టారు. సర్పంచ్ గా గెలిచిన తర్వాత భారీ ఊరేగింపుగా గ్రామంలో తిరిగి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సర్పంచ్ గా బాధ్యతలను గ్రామపంచాయతీ భవణంలో నాలుగు గోడల మధ్య తీసుకోకుండా లో గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద బహిరంగంగా ప్రజల సమక్షంలో దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ సర్పంచ్ గా తన బాధ్యతలను చేపట్టి పలు వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాడు. సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్న వెంటనే గ్రామంలో మృతి చెందిన వారి దహన సంస్కారాలు కేవలం ఒక్క రూపాయికే చేనున్నట్లు తీర్మానం చేసి తొలి సంతకం చేశాడు. గ్రామంలో పుట్టినరోజు సందర్భంగా వారి ఇంటికి గ్రామపంచాయతీ నుండి పాలకవర్గం సభ్యుల చేతుల మీదుగా ఒక మొక్కను పంపించి శుభాకాంక్షలు తెలిపుతున్నట్లు ప్రకటించి పర్యావరణానికి ప్రాముఖ్యత కల్పించాడు. గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడానికి పాలకవర్గంతో సమావేశమై నిర్ణయాలు తీసుకున్నాడు. చికెన్ సెంటర్ ల నుండి వ్యర్థ పదార్థాలను పరిసర ప్రాంతాల్లో వేయకుండా వరద కాలువ సమీపంలో ప్రత్యేక గోతి తవ్వించి అక్కడే పడేయాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని చికెన్ సెంటర్ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి పాలకవర్గం సమక్షంలో నిర్ణయం తీసుకున్నారు. ఇలా వినూత్న నిర్ణయాలు తీసుకున్న బూరుగుపల్లి సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్ రాష్ట్రంలోనే సెన్సేషనల్ అయ్యాడు. సర్పంచ్ గా తాను తీసుకున్న నిర్ణయాలకు గ్రామ ప్రజలు జిల్లాలోని ఆయా గ్రామాల ప్రజలు కూడా సోషల్ మీడియాలో చూస్తే ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇలాంటి నివార్థ సేవా గుణం ఉన్న నాయకులు ఈ తరంలో ఉండడం చాలా అరుదుగా ఉండాలని ఇలాంటి యువ నాయకులు, విద్యావంతులు ముందుకు వచ్చి కలుస్తమైన రాజకీయాలను మార్చి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం..

**బస్సు టైరు పేలి తొమ్మిది మంది మృతి**

**చెన్నై-తిరుచ్చి జాతీయ రహదారిపై ఘటన**

**డివైడర్ను దాటి కార్లను ఢీకొన్న ప్రభుత్వ బస్సు**

**మృతుల్లో నలుగురు మహిళలు, చిన్నారి**

**చెన్నై:** చెన్నై-తిరుచ్చి జాతీయ రహదారిపై బుధవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తిరుచ్చి నుంచి చెన్నై వెళ్తున్న తమిళనాడు స్టేట్ ఎక్స్ప్రెస్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ ) బస్సు టైరు పేలడంతో జరిగిన ఈ ప్రమాదంలో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో నలుగురి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.పోలీసుల కథనం ప్రకారం.. కడలూరు జిల్లా ఎళుత్తూరు సమీపంలో బస్సు ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా ముందు టైరు పేలిపోయింది. దీంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు ఒక్కసారిగా సెంట్రల్ డివైడర్ను ఢీకొట్టి, అవతలి వైపు రోడ్డుపైకి దూసుకెళ్లింది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న రెండు కార్లను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాద తీవ్రతకు రెండు కార్లు ఆనవాలు లేకుండా నుజ్జునుజ్జయ్యాయి. కార్లలో ప్రయాణిస్తున్న ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, చికిత్స పొందుతూ మరో ఇద్దరు ప్రాణాలు విడిచారు. మృతుల్లో కరూరుకు చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి రాజరత్నం (69), ఆయన భార్య రాజేశ్వరి




(57), డ్రైవర్ జయకుమార్ ఉన్నారు. మరో కారులో ప్రయాణిస్తున్న పుదుక్కోట్టై వాసులు ముబారక్, తాజ్ బిర్కా, సిరాజుద్దీన్ కూడా ఈ ప్రమాదంలో మరణించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. వాహనాల శిథిలాల మధ్య చిక్కుకున్న మృతదేహాలను వెలికితీయడం అధికారులకు కష్టతరంగా మారింది. ఈ ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి, గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించింది.

# లిక్కర్ అమ్మకాలు అర్ధరాత్రి వరకు ఓ పెన్

- మొదటి పేజీ తరువాయి

మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా ఎక్కడికక్కడ సోదాలు చేపట్టనుంది. ముఖ్యంగా డిసెంబర్ 30 , 31 తేదీలలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ఎక్సైజ్ శాఖ నిర్ణయించింది. సిటీలోనే కాకుండా చెక్ పోస్టుల వద్ద కూడా నిఘా పెంచనుంది.ఇక నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా సృష్టిస్తూ, హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీసులు హెచ్చరించారు. తాగి వాహనాలు నడిపే వారిపై బుధవారం నుంచి న్యూ ఇయర్ రోజు వరకు నగరవ్యాప్తంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు నగర సీపీ సజ్జనార్ వివరాలను వెల్లడించారుక్రిస్మస్, వైకుంఠ ఏకాదశి,



నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో ఎలాంటి

అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. హాట్ స్పాట్లు, గతంలో నేరాలు జరిగిన ప్రాంతాల్లో సిబ్బందిని మోహరించాలని, పాత నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు.డిసెంబరు 31 రాత్రి నగరవ్యాప్తంగా 100 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని సీపీ తెలిపారు. ఇందుకోసం 7 ప్లాటూన్ల అదనపు బలగాలను రంగంలోకి దించుతున్నామన్నారు. కొత్త సంవత్సరం జోష్‌లో మోతాదు మించి తాగి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడితే వాహన సీజ్‌తో పాటు రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

## రేవంత్ స్కెచ్ లో కేసీఆర్.. అసెంబ్లీకి వస్తారా..?

- మొదటి పేజీ తరువాయి

న్యాయంగా రావాల్సిన నీటి వాటా దక్కడం లేదన్న వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లాలనుకుంటున్నారు. అయితే ఇంతలోపే అసెంబ్లీ సమావేశాలు పెట్టి..కేసీఆర్ సభకు రమ్మని సవాల్ చేస్తున్నారు రేవంత్. కేసీఆర్ అసెంబ్లీకి వెళ్తారా? లేదా? అసలు తెలంగాణకు నీటి వివాదాలు రావడానికి కేసీఆరే కారణమంటున్న రేవంత్..పార్టీ ఆఫీసుల్లో కూర్చొని మాట్లాడటం కాదు..దమ్ముంటే అసెంబ్లీకి రావాలంటూ ఛాలెంజ్ విసురుతున్నారు. అయితే కేసీఆర్ అసెంబ్లీకి వెళ్తారా లేదా అన్నది డౌటే. ఎందుకంటే ఆయన ప్రతిపక్షంలోకి వచ్చినప్పటి నుంచి ఏ చర్చలో పాల్గొన్న సందర్భాలు లేవు. తెలంగాణ భవన్‌లో లేకపోతే ఫాంహౌస్‌లో నేతలను ఉద్దేశించి మాట్లాడటమో..ప్రెస్‌మీట్ పెట్టడమో తప్ప..అసెంబ్లీ వేదికగా అపోజిషన్ లీడర్‌గా ఏ అంశాన్ని ప్రస్తావించలేదు కేసీఆర్. ఇదే అస్త్రంగా మల్చుకుని కేసీఆర్‌ను సభకు రప్పించేందుకు మరోసారి గేమ్ స్టార్ట్ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. ముఖ్యమంత్రి ముందు నుంచి పదే పదే ప్రస్తావిస్తున్న అంశం ఒకే ఒక్కటి. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని. ఎన్ని సార్లు సవాల్ చేసినా..రేవంత్ మాటలను కేసీఆర్ పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించలేదు. కేటీఆర్, హరీశ్‌తోనే కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల ప్రశ్నలకు సమాధానం చెప్పించారు కేసీఆర్. అయితే రేవంత్ మొత్తం కేసీఆర్ లేవనెత్తిన కృష్ణా జలాల అంశంలో ఆయన చేతనే చేత సమాధానం చెప్పించాలనే ఎత్తుగడ వేస్తున్నట్లు టాక్. అసెంబ్లీ వేదికగా రేవంత్ వర్సెస్ కేసీఆర్ అన్నట్లుగా చర్చ జరగాలనేది సీఎం స్కెచ్ అన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే టాపిక్ ఏదైనా చర్చకు రెడీ అంటూ రేవంత్ సవాల్ విసురుతున్నారని అంటున్నారు. అల్టిమేట్‌గా కేసీఆర్‌ను సభకు రప్పించాలన్నది రేవంత్ మైండ్ గేమ్ అన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ రేవంత్ సవాల్‌ను స్వీకరించి కేసీఆర్ సభకు వస్తే..ముందు ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని చర్చకు పెట్టే ప్లాన్ చేస్తున్నారట. కృష్ణావాటర్ విషయంలో కేసీఆర్ కేంద్రం దగ్గర ఒప్పుకున్న




అంశాలను ఎక్స్‌పోజ్ చేస్తూ..తెలంగాణకు నీటి వాటాలు దక్కకుండా చేశారని వివరించాలని అనుకుంటున్నారట. మరి రేవంత్ సవాల్‌ను స్వీకరించి కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా లేక ఎప్పటిలాగే లైట్ తీసుకుంటారా అనేది వేచి చూడాలి.

## మందు బాబులకు అలర్ట్..

**హైదరాబాద్‌లో డిసెంబర్ 31 వరకు..**

నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు ప్రారంభించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. బుధవారం ప్రారంభమైన ఈ తనిఖీలు డిసెంబర్ 31వ తేదీ వరకు కొనసాగనున్నాయి. నగరంలో 120 ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు ఉంటాయని హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ తెలిపారు తొలి రోజు అయిన బుధవారమే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో 304 మందిని పట్టుకున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన 304 మంది వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని



సీపీ సజ్జనార్ హెచ్చరించారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో నగర వాసులకు పలు సూచనలు చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే వాహనాలను సీజ్ చేయడమే కాకుండా, పది వేల రూపాయల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష కూడా ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం పబ్‌లకు వెళ్లే వారు తమ డ్రైవర్లను వెంట తీసుకెళ్లాలని కమిషనర్ తెలిపారు (%ఎముతీ వఅు ఎతీబఅు ఎతీఅజఅఅస్త్ర ఎష్త్రవషఎం%). లేదంటే క్యాబ్ బుక్ చేసుకుని ప్రయాణించాలని సూచించారు. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా సెలబ్రేషన్స్ చేసుకోవాలని పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## ఆటగాళ్ల ఎంపికలో బంధుప్రీతికి ఆనాడే అంతం : ప్రధాని మోదీ

- మొదటి పేజీ తరువాయి

ఎంపికలో అవినీతి, అక్రమాలు ఉండేవని, ఆ విధానానికి ముగింపు పలికి దశాబ్దమైందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులు పూర్తిగా మెరుగయ్యాయని తెలిపారు. ప్రస్తుతం పేద కుటుంబాల పిల్లలు కూడా ప్రతిభ, కష్టపడే తత్వంతో క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని చెప్పారు. 2014 కు ముందు క్రీడల కోసం దేశ బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయిస్తే.. ఆ తర్వాతి కాలంలో రూ.3 వేల కోట్ల కంటే ఎక్కువ కేటాయిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ప్రత్యేక పథకాల ద్వారా అర్హులైన అథ్లెట్లకు నెలకు రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు.

## రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు... డిప్యూటీ సీఎం భట్టి

**ఖమ్మం జిల్లా**ప్రపంచవ్యాప్తంగా మనుషులు ప్రేమ ఆప్యాయతతో జీవించాలి మధిర నియోజకవర్గంలోని బయ్యారం చర్చిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ..చారిత్రాత్మకమైన బయ్యారం చర్చి నిర్మించుకొని 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చర్చ్ కు చేరుకున్న సోదర సోదరీమణులందరికీ, స్నేహితులకు, రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా బయ్యారం చర్చ్ కు రావడం ఫాదర్ తో ప్రార్థనలు చేయించుకొని కేవలం మధిర నియోజకవర్గంలోని కుటుంబాలకే కాకుండా రాష్ట్రం మరియు దేశంలోని అన్ని కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రధానంగా మానవ మనుగడకు ప్రపంచవ్యాప్తంగా సహజీవనంతో జీవించేలా తద్వారా మానవ మనుగడకు మనం అంతా ప్రేమతో ఆప్యాయతో బతికేలా ఉండాలని ప్రతి సంవత్సరం ఈ చర్చి నుంచి ప్రభువును ప్రార్థిస్తున్నానన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ప్రభువు ఆశీర్వాదాలు ఉండాలని మంచి జరగాలని, కుటుంబాలు బాగా ఎదిగి పిల్లలు మంచిగా చదువుకొని ఎదగాలని ఫాదర్ తో ప్రార్థన చేయించుకుని ఇక్కడి నుంచి బయలుదేరుతానన్నారు. కేవలం ప్రార్థనలు చేయించుకుని బయలుదేయటమే కాదు ప్రభువు ఏ సందేశాన్ని అయితే మానవాళికి అందించారూ ఇతరుల కోసం, వారి ఇబ్బందుల నుంచి బయటపడేయడం కోసం ఎలా జీవించాలో ప్రభువు జీవితం మనకు నేర్పిస్తుంది అన్నారు. ఒకరికి మరొకరు సహాయ సహకారాలతో జీవించేందుకు ప్రభువు ఆశీస్సులు మనందరిపై ఉండాలని ప్రభువును ప్రార్థిస్తున్నాను అన్నారు. ప్రజలందరి యోగక్షేమాల కోసం ఈ అధికారం ఉపయోగపడే విధంగా మన ఆలోచనలు మనం మార్గం ఉండేటట్టుగా ప్రభువు మనల్ని నడిపించాలని ఆ ప్రభువును కోరుకుంటున్నానని తెలిపారు. ప్రభువు చూపించిన మార్గంలో పయనిస్తూ తోటి వారి కోసం పనిచేద్దామని మరోసారి ఎంతో చారిత్రాత్మకమైన ఈ బయ్యారం చర్చి నుంచి 125 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎంతో వైభవంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలుసుకొని ఆ వేడుకలు వైభవంగా జరగాలని ప్రపంచవ్యాప్తంగా శాంతి సందేశం వెళ్లేలా ఉత్సవాలు భారీగా ఉండాలని తాను కోరుకుంటున్నాను.బయ్యారంలో అభివృద్ధి కోసం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం భగవంతుడు నిండుగా మనకు శక్తిని ఇవ్వాలని ఆయన శక్తితో వచ్చే అధికారం హోదాతో కూడా ప్రజా సంక్షేమ కోసం ఉపయోగపడేట్టుగా మన ఆలోచనలు మన మార్గాన్ని నడిపించే విధంగా వారు ఆశీర్వదిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ రాబోయే రోజుల్లో మంచి జరగాలని ఈ క్రిస్మస్ సందర్భంగా విస్మస్ శు భాకాంక్షలు తో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందరికి తెలియజేస్తున్నానన్నారు.

## పొలిటికల్ థ్రిల్లర్ గా... దానం సీరియల్

- మొదటి పేజీ తరువాయి



పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేశారు. ఒక పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా ఉండి, మరో పార్టీ తరపున ఎన్నికల్లో పోటీ చేయడం అనేది ఫిరాయింపుల నిరోధక చట్టం కింద నేరుగా అనర్హతకు దారితీస్తుంది. స్పీకర్ నుంచి నోటీసులు అందినప్పటికీ దానం ఇప్పటివరకు వివరణ ఇవ్వకపోవడం గమనార్హం.అయితే, తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచాయి. “నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను.. రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్–ఎంఐఎం కలిసి 300 డివిజన్లలో గెలుస్తాయి” అని ఆయన ప్రకటించడం ద్వారా తన రాజకీయ గమ్యంపై స్పష్టత ఇచ్చేశారు. అంటే స్పీకర్ తనపై నిర్ణయం తీసుకునే వరకు వేచి చూడకుండా, తానే ఒక అడుగు ముందుకేయాలని దానం భావిస్తున్నట్లు కనిపిస్తోంది.దానం నాగేందర్ ఇప్పుడు రాజీనామా అస్త్రాన్ని ప్రయోగించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. స్పీకర్ అనర్హత వేటు వేస్తే, భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. అలా కాకుండా, ముందే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే.. ప్రజల్లోకి నైతికతతో వెళ్ళినట్లు ఉంటుంది. ఉప ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేసేందుకు అర్హత లభిస్తుంది. కోర్టు కేసులు, అనర్హత వేటు ముప్పు నుంచి శాశ్వతంగా బయటపడవచ్చు.దానం నాగేందర్ కేవలం ఖైరతాబాద్‌కే పరిమితం కాకుండా, గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా తన పట్టు నిలుపుకోవాలని చూస్తున్నారు. 300 డివిజన్లలో ప్రచారం చేస్తానని ప్రకటించడం ద్వారా, తాను కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదగాలని కోరుకుంటున్నట్లు అర్థమవుతోంది. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడం ద్వారా తన ప్రాధాన్యతను నిరూపించుకోవాలని ఆయన ప్లాన్. ఒకవేళ దానం నాగేందర్ రాజీనామా చేసి ఖైరతాబాద్‌లో ఉప ఎన్నిక వస్తే, అది తెలంగాణ రాజకీయాల్లో ఒక టర్నింగ్ పాయింట్ అవుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీ తన బలాన్ని నిరూపించుకోవడానికి ఇది ఒక పరీక్ష.దానం నాగేందర్ వ్యవహారం ఇప్పుడు కేవలం ఒక ఎమ్మెల్యే అనర్హతకు సంబంధించిన అంశం కాదు. ఇది తెలంగాణలో రాబోయే రాజకీయ సమీకరణాలకు దిక్సూచి. స్పీకర్ నిర్ణయం కంటే ముందే ఆయన రాజీనామా చేసి ఎన్నికల బరిలోకి దిగితే, అది రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనమే అవుతుంది. దానం తీసుకునే ఈ బోల్డ్ స్టెప్ సక్సెస్ అయితే, మిగిలిన ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కూడా అది ఒక మార్గదర్శకంగా మారే అవకాశం ఉంది.

## కీ రోల్ కానున్న పెన్ డ్రైవ్

- మొదటి పేజీ తరువాయి



మేరకు సేకరించారు.? ఎవరికి చేరవేశారు.? అన్న కోణంలో లోతుగా ఆరా తీస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను , మరో మాజీ ఎస్ఐబీ చీఫ్‌ను విచారించిన సిట్.. ఇప్పుడు ప్రభాకర్ రావు ఇచ్చే సమాచారంతో కేసుకు ముగింపు పలికే దిశగా వెళ్తోంది.అసలు ఈ ట్యాపింగ్ పర్వం ఎవరి ప్రయోజనాల కోసం జరిగింది.? అన్నదే ఇప్పుడు సిట్ ముందున్న ప్రధాన ప్రశ్న. ప్రభుత్వంలోని పెద్దల ఆదేశాలు లేనిదే ఇంతటి భారీ నిఘా యంత్రాంగం నడవడం అసాధ్యమని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుల పాత్రపై అనుమానాలు బలపడుతున్నాయి. పెన్‌డ్రైవ్‌లో ఉన్న సమాచారం కను క నేరుగా రాజకీయ పెద్దలకు లింక్ అయితే, వారికి నోటీసులు ఇవ్వడం ఖాయమని పోలీసు వర్గాల టాక్. ఈ పెన్ డ్రైవ్ వ్యవహారం బయటకు రావడంతో.. అందులో ఎవరెవరి పేర్లు ఉ న్నాయన్నది ఇప్పుడు రాజకీయ, మీడి యా, న్యాయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ట్యాపింగ్ కేసులో ఇన్నాళ్లూ దొరకని కీలక లింక్ ఈ పెన్ డ్రైవ్ రూపంలో దొరికిందని, ఇదే ఈ కేసులో గేమ్ ఛేంజర్ కాబోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు. త్వరలోనే ఈ కేసులో మరిన్ని సంచలన అరెస్టులు లేదా నోటీసులు వెలువడే అవకాశం ఉంది.

## మూడు మున్సిపల్ కార్పొరేషన్లుగా హైదరాబాద్

- మొదటి పేజీ తరువాయి




భారీ విస్తీర్ణానికి సరిపోవడం లేదని అధికారులు గుర్తించారు. ముఖ్యంగా ఎల్బీనగర్ జోనల్ కార్యాలయం నుంచి పెద్దఅంబర్‌పేట్ వంటి సుదూర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, వీధిలైట్లు, రహదారుల పనులను పర్యవేక్షించడం జోనల్ కమిషనర్లకు సవాలుగా మారింది. ఈ సమస్యను అధిగమించడానికి ప్రస్తుతమున్న 6 జోన్లను 12కు, 30 సర్కిళ్లను 60కి పెంచాలని నిర్ణయించారు. దీనివల్ల ప్రతి జోన్ పరిధిలో సగటున ఐదు సర్కిళ్లు ఉండి, పర్యవేక్షణ మరింత సులభతరం కానుంది.వచ్చే ఏడాది జనవరి నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభం కానుంది. ఒకసారి జనగణన మొదలైతే, తదుపరి రెండేళ్ల వరకు డివిజన్ల మార్పులు లేదా పునర్విభజన చేపట్టడం సాధ్యపడదు. ఈ సాంకేతిక ఇబ్బందిని దృష్టిలో ఉంచుకుని.. ప్రభుత్వం అత్యంత వేగంగా శివారు ప్రాంతాల విలీనాన్ని పూర్తి చేసి పునర్విభజన ప్రక్రియను కొలిక్కి తెచ్చింది. ఈ వ్యవస్థీకరణ కేవలం సౌలభ్యం కోసం మాత్రమే కాకుండా.. భవిష్యత్తులో జీహెచ్ఎంసీని మూడు స్వతంత్ర మహానగరపాలక సంస్థలుగా విభజించాలనే ప్రభుత్వ దీర్ఘకాలిక వ్యూహానికి పునాదిగా కనిపిస్తోంది.ప్రభుత్వ ప్రాథమిక ఆలోచన ప్రకారం.. మూసీ నదిని సరిహద్దుగా తీసుకుని నగర విభజన జరగనుంది. మూసీకి దక్షిణాన ఉన్న ప్రాంతాలన్నింటినీ కలిపి ఒక కార్పొరేషన్‌గా దీనికి ‘జీహెచ్ఎంసీ’ పేరునే కొనసాగించే అవకాశం ఉంది. ఉత్తరాన ఉన్న ప్రాంతాలను సికింద్రాబాద్, సైబరాబాద్ పేరుతో మరో రెండు కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసే దిశగా కసరత్తు సాగుతోంది. ఈ చారిత్రాత్మక మార్పు ద్వారా నగరంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయించడం, ట్రాఫిక్, వ్యర్థాల నిర్వహణ వంటి సమస్యలను స్థానికంగానే పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం. ఈ పునర్ వ్యవస్థీకరణ పూర్తయితే.. హైదరాబాద్ మహానగరం పాలనాపరంగా సరికొత్త రూపురేఖలను సంతరించుకోనుంది.

వార్తాతరంగాలు
శుక్రవారం 26 డిసెంబర్ 2025

## పేద క్రైస్తవ కుటుంబాలకు
# రైస్ బ్యాగ్ లు పంపిణి...

**ప్రపంచ శాంతి, ప్రేమ కు ఏసుక్రీస్తు భోదనలు ఆదర్శం:విహెచ్ఆర్**

**క్రైస్తవ కుటుంబాలు అంటే కెసిఆర్ కు అమితమైన ప్రేమ...**

**రామగుండం ప్రజలు అబద్రతలో ఉన్నారు.**

**ప్రజలు సంఘటితమైతేనే రౌడీ పాలన అంతమైతది.**

**కాలుష్యం అంతం...**

**సుభీక్ష రామగుండం నాలక్ష్యం: వ్యాల్ల హరీష్ రెడ్డి**



**గోదావరిఖని:** క్రిస్మస్ డే సందర్భంగా గోదావరిఖని లోని కల్వరి సువార్త సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వేళ్ళ హరీష్ రెడ్డి పాల్గొని క్రైస్తవ కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫాస్టర్ జీవరత్నం తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. 30మంది పేద క్రైస్తవ కుటుంబాలకు 25కిలోల రైస్ బ్యాగ్ లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. క్రైస్తవ సోదరులు అంటే కెసిఆర్ గారికి అమితమైన ప్రేమ అని అన్నారు కెసిఆర్ పాలనలో క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ సందర్భంగా ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారని గుర్తు చేశారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ మానవాలికి శాంతి, ప్రేమా, సేవాగుణం నేర్పించాయని పేర్కోన్నారు. రామగుండం ప్రజలు అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతున్నారు. ఇక్కడ ప్రజాస్వామ్యం లేదని, అధికారులు, పోలీసులు ఎమ్మెల్యే ఆదేశాలు పాటిస్తున్నారని అన్నారు. పేద ప్రజల ఇండ్లు కూల్చడమే ప్రజా పాలననా అని ప్రశ్నించారు. ప్రజలు సంఘటితమైతే రౌడీ పాలన అంతమవుతుందని సూచించారు. ప్రస్తుతం రామగుండం దేశంలో ఎక్కడా లేనివిధంగా కాలుష్య కోరల్లో చిక్కుతుందని కాలుష్యాన్ని తరిమికొట్టి ఆరోగ్య సేవ గుణం గల రామగుండం గా తీర్చిదిద్దేందుకు అందరూ ఏకతాటిపైకి రావాలని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంత ప్రజల సంక్షేమం, చిరు వ్యాపారులకు నష్టం జరగకుండా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా హరీష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జహీద్ పాషా, పోలాడి శ్రీనివాస్ రావు, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, నడిపల్లి సాయి సిగిరి రాము కొండా సురేష్ పొయిల రవి కే రాములు అనిల్ అల్లి గణేష్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరి శెట్టి మల్లేష్ అన్న కుటుంబానికి న్యాయం చేయాలి...

**అభివృద్ధి పేరుతో కూల్చివేతలు తగదు.**


**బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి.**




**గోదావరిఖని :** ఇటీవల గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో అక్రమంగా కూల్చివేసిన సిరి శెట్టి మల్లేష్ అన్న కుటుంబానికి అండగా ఈరోజు బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి నిలిచారు. ఎమ్మెల్యే సూచనల మేరకు మున్సిపల్ అధికారులు సిరి శెట్టి మల్లేష్ జీవనాధారమైన ఇల్లును కూల్చివేయడంతో, మల్లేష్ కుటుంబంతో సహా అదే ప్రదేశంలో టెంట్ వేసుకుని న్యాయపోరాటానికి దిగారు. ఈ పోరాటానికి సంఘీభావంగా ఈరోజు సంధ్యారాణి అక్కడికి చేరుకొని తమ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, రామగుండం ఎమ్మెల్యే మల్లేష్ అన్న కుటుంబానికి ఆధారమైన ఇల్లును కూల్చివేసి వారిని రోడ్డుమీదికి తీసుకొచ్చారని తీవ్రంగా విమర్శించారు. అభివృద్ధి అంటే నిర్మాణాలు జరగాలి కానీ కూల్చివేతలే ఎజెండాగా పెట్టుకుని ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం కాదని అన్నారు.రామగుండం ప్రజల పరిస్థితి కనకపు సింహాసనం మీద శునకాన్ని కూర్చోబెట్టినట్టుగా మారిందని వ్యాఖ్యానించారు. ప్రజలు ఓట్లు వేసి గెలిపించినా వారినే రకరకాలుగా వేధిస్తూ శునకానందం పొందుతున్నారని మండిపడ్డారు. రామగుండంలో ప్రజలంతా భయభ్రాంతులకు గురయ్యేలా వారి పాలన సాగుతోందని ఆరోపించారు.మల్లేష్ అన్నకు తక్షణమే న్యాయం చేయాలని, కూల్చివేసిన అదే స్థలంలో మళ్లీ షాపు/ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ,గుండబోయిన భూమయ్య మరియు సీనియర్ నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్,సులువ లక్ష్మీనరయ్య,పిడుగు కృష్ణ, మచ్చ విశ్వాస్,కుమ్మరి మల్లేష్,అందే రాజ్ కుమార్, పంగ రవి,అంకరి భరత్, మాదరబోయిన రాకేష్, గంగరాజు,మీస వికాస్,జక్కుల పద్మ,వంశీ,ఏరుకొండ తిరుపతి,హనుమాన్ల వెంకటేష్,కళ్యాణ్,బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు...

## క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు





**సిద్ధిపేట:**సిద్ధిపేట పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గోన్నారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు అందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు. ప్రతి ఏడాది ఆనవాయితీగా క్రిస్మస్ వేడుకల్లో ఇక్కడ పాల్గొంటునాను. ఈ పవిత్ర మాసంలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది క్రిస్టియన్ లు ఈ పండగ జరుపుకుంటున్నారు. ఏసు ప్రభువు ఎంతో మంచి సందేశాన్ని ప్రపంచానికి అందించారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను, క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు..యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా ఉండాలి కెసిఆర్ గత ప్రభుత్వంలో క్రిస్మస్ సందర్భంగా రెండు రోజుల పాటు సెలవులు ఇచ్చారు. కెసిఆర్ అన్ని మతాలను గౌరవించారు. క్రిస్మస్ కిట్టు, బతుకమ్మ చీరెలు, రంజన్ తోపా ను కెసిఆర్ అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రిస్మస్ కిట్టు అందించడం లేదు, మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.

## మరో బస్సు ప్రమాదం

**ప్రయాణికులు క్షేమం**

**హైదరాబాద్:**హైదరాబాద్ టు గోవా వెళ్తున్న ఎస్ ఆర్ కే ట్రావెల్స్ బస్సులో అకస్మాత్తుగా మంటలు చేలరేగాయి. 40 మంది ప్రయాణికులతో హైదరాబాదు నుంచి ఎస్ ఆర్ కే ట్రావెల్స్ బస్సు బయలుదేరింది. కర్ణాటక హొూస్పేట వద్దకు చేరగానే బస్సు వెనుక భాగంలో మంటలు రేగాయి. ప్రయాణికులు మంటలను గుర్తించి డ్రైవర్ను అప్రమత్తం చేసారు. బస్సులో మంటలను అదుపుచేసే ఎక్టింగ్విషర్లు అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది వాటర్ కాన్ లతో మంటలను అదుపుచేసారు. సమయానికి ప్రయాణికులు గుర్తించడంతో పెను ప్రమాదం తప్పింది. గురువారం తెల్లవారుజాము 5 గంటలకు ఘటన జరిగింది.

## మామూళ్ల మత్తులో
# మైనింగ్, రెవెన్యూ శాఖలు!

**మహబూబ్ నగర్, డిసెంబర్ 25:**రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేరుతో తన అనుచర వర్గం పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో మట్టి దందాకు తెర లేపుతోంది. అధికార పార్టీ మాదే మంత్రి మావాడే నంటూ పగలు రాత్రి అని తేడా లేకుండా ప్రభుత్వ భూములు, గుట్టలను ధ్వంసం చేస్తూ అడ్డగోలుగా భారీ హిటాచీలతో గోతులు తీసి టిప్పర్ల ద్వారా మట్టి సరఫరా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కోట్లు వెనకేసుకుంటున్నారు.రాత్రుళ్ళు టిప్పర్లు, పగలు ట్రాక్టర్లు రోడ్ల నిండా హంగామా చేస్తున్నాయి. అడిగిన అధికారులకు మంత్రి మావాడే అంటూ జవాబిస్తూ జాతీయ రహదారి నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇళ్ళ పేరుతో తమకు నచ్చినట్లు మట్టిని తరలిస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇతరులకు మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.నిబంధనల ప్రకారం మైనింగ్ రెవెన్యూ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాలి కానీ అధికార పార్టీ అండ దండ పుష్కలంగా ఉందంటూ కొంతమంది మండల, జిల్లా స్థాయి అధికారులతో లోపాయికారి ఒప్పందాలు చేసుకొని కాంగ్రెస్ ఖద్దరు నేతలు పగలు రాత్రి అని తేడా లేకుండా మట్టి తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దగ్గర్లోని ఇతర రైతుల పంట పొలాల గుండా అక్రమంగా ప్రయాణిస్తూ ప్రశ్నించిన వారిని టిప్పర్ తో తొక్కిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ తమ వెనకాల మంత్రి అండదండలు ఉన్నాయంటూ ఇతర పార్టీ లీడర్లను కూడా బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ మధ్య జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ పోటీ చేసి అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి గోరంగా పరాజయం పాలైనట్లు అందుకు ప్రధాన కారణం అక్రమ మట్టి తరలింపు,



అహంకారం, దౌర్జన్యాలేనని బాహాటంగా చర్చించుకుంటున్నారు. అయినప్పటికీ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఇలాంటివారిని ప్రోత్సహిస్తున్నారా అని సామాన్యులు ముక్కున వేలేసుకుంటున్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రభుత్వ భూములు, గుట్టలు ధ్వంసం అవుతున్న సంబంధిత మండలాల రెవెన్యూ అధికారులు జిల్లా మైనింగ్ శాఖ అధికారులు పోలీసు అధికారులు సైతం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం వెనక అవినీతి ముడుపుల మతలబు ఉందని చర్చ జరుగుతుంది.తెలకపల్లి మండలం రామగిరి గుట్టలు, తూడుకుర్తి గ్రామంలోని ఎర్రగుట్టలు, గన్యాకుల గ్రామంలోని గుట్టలు, పెద్దకొత్తపల్లి మండల పరిసరాల్లోని కుమ్మరి గుట్టలు, కోడేర్ ఇతర ప్రాంతాల్లో సహజ సిద్ధంగా ఏర్పడిన భారీ కొండలను సైతం రియల్ ఎస్టేట్ వ్యాపారులు ధ్వంసం చేసి మట్టి దందాకు తెర లేపారు. నిత్యం పర్యవేక్షణ చేయాల్సిన రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు ఒక్కో ప్రాంతంలో గుట్టలను తవ్వుకోవడం కోసం తెర వెనక ధర నిర్ణయించి భారీ మొత్తంలో ముడుపులు అందుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఆయా ప్రాంతావాసులు తరచూ రెవెన్యూ పోలీస్ మైనింగ్ శాఖ అధికారులకు ఫిర్యాదులు అందినా పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమంగా ఇసుక తరలించడం కోసం రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు ఇతర ప్రైవేటు వ్యక్తుల చేత అద్దె పద్ధతిన టిప్పర్లను కూడా ఏర్పాటు చేసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి.ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే ఒక సామాన్యుడు ట్రాక్టర్ మట్టి తీసేందుకు ప్రయత్నించినా వెంటనే వాలిపోయే రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖ అధికారులు భారీ స్థాయిలో హిటాచిలతో పెద్ద మొత్తంలో గోతులు తీసినా ఎందుకు స్పందించడం లేదో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులుతోంది. మట్టి మాఫియా చెప్తున్నట్లుగా ఇందుకు నిజంగానే మంత్రి అండగా నిలిచాడా అన్న అనుమానాలు లేకపోలేదు.బిఆర్ఎస్ నేతల అవినీతి అక్రమాలు ఆగడాలను విసిగి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపిన ప్రజలకు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమైన నేతల అనుచరులు చేస్తున్న అరాచకాలు భంగపాటుకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి మట్టి దందాల కారణంగా ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతో పాటు వాతావరణ సమతుల్యత దెబ్బతిని భారీ వృక్షాలు నేలకూలి ఇతర జీవరాసులు కూడా మృత్యువాత పడే ప్రమాదం లేకపోలేదని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయా గ్రామ పంచాయతీలు పరిపాలన పగ్గాలు చేతబట్టిన నేపథ్యంలో ఇప్పటికైనా ఈ అక్రమాలకు కళ్లెం పడుతుందా వేచి చూడాలి.

# ఎక్కడ నుంచైనా ఔటర్ కు...

**హైదరాబాద్, డిసెంబర్ 25:**హైదరాబాద్ నగరవాసుల ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు హెచ్ఎండీఏ సరికొత్త ఎలివేటెడ్ కారిడార్లను ప్రతిపాదించింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుండి గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు పది కిలోమీటర్ల మేర ఆరు వరుసల ఎక్స్‌ప్రెస్ వే నిర్మించనున్నారు. అలాగే, షేక్‌పేట్ నాలా నుండి గండిపేట సీబీఐటీ వరకు 200 అడుగుల రహదారి విస్తరణతో పాటు భవిష్యత్తులో ఎలివేటెడ్ కారిడార్‌ను డిజైన్ చేస్తున్నారు. ఇప్పటికే ప్యారడైజ్ నుండి శామీర్‌పేట వరకు 18.5 కిలోమీటర్ల కారిడార్ పనులు ఖరారయ్యాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నగరం నడిబొడ్డు నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు సిగ్నల్ లేకుండా అతి తక్కువ సమయంలో చేరుకోవచ్చు.హైదరాబాద్ నగరం శరవేగంగా విస్తరిస్తున్న తరుణంలో.. కోర్ సిటీ నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవడం వాహనదారులకు పెద్ద సవాలుగా మారింది. ప్రస్తుతం ఉన్న రహదారులు పెరుగుతున్న వాహనాల రద్దీని తట్టుకోలేకపోతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ భారీ ఎలివేటెడ్ కారిడార్లు , ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.నగరం నడిబొడ్డు నుండి ఐటీ కారిడార్‌కు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సిద్ధం చేసింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుండి గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లేలా ఆరు వరుసల ఎక్స్‌ప్రెస్ వే నిర్మించనున్నారు. ఈ రహదారి ఫిలింనగర్, జడ్జెస్ కాలనీ,



దుర్గం చెరువు పక్క నుండి టి-హబ్ మీదుగా సాగుతుంది. సుమారు 10 కిలోమీటర్ల పొడవుండే ఈ మార్గంలో 7 కిలోమీటర్ల మేర అత్యాధునిక స్టీల్ బ్రిడ్జి నిర్మిస్తారు. ఎక్కడా సిగ్నల్ లేకుండా నేరుగా ఔటర్ చేరుకునేలా దీనిని రూపొందిస్తున్నారు.మెహదీపట్నం, టోలిచౌకి నుండి గండిపేట వైపు వెళ్లే వాహనాల కోసం ప్రత్యామ్నాయ మార్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. షేక్‌పేట్ నాలా నుండి మణికొండ పైప్‌లైన్ రోడ్డు మీదుగా గండిపేటలోని సీబీఐటీ కాలేజీ వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును 200 అడుగులకు విస్తరించనున్నారు. ఈ వెడల్పైన రహదారిపై భవిష్యత్తులో 7 కిలోమీటర్ల పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేలా డిజైన్ చేస్తున్నారు. ఇది పూర్తయితే పాత ముంబై హైవేపై ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది.సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి శామీర్‌పేట ఔటర్ జంక్షన్ వరకు 18.5 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. సుమారు 2,232 కోట్ల రూపాయలతో చేపట్టే ఈ ప్రాజెక్టులో 11.65 కిలోమీటర్ల ఆరు వరుసల ఫ్లైఓవర్ ఉంటుంది. హకీంపేట వద్ద భూగర్భ టన్నెల్ నిర్మాణం ఈ ప్రాజెక్టులో మరో ప్రత్యేకత. ఈ కారిడార్ పూర్తయితే కరీంనగర్, నిజామాబాద్, సిద్దిపేట వైపు నుండి వచ్చే వాహనాలు నగరం లోపలికి వేగంగా రావచ్చు. దీనిని 24 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.హైదరాబాద్‌లో ఈ ఎలివేటెడ్ కారిడార్లు ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా.. నగర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావం చూపుతాయి. గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో పని చేసే లక్షలాది మంది ఉద్యోగులకు ఈ కొత్త కనెక్టివిటీ రోడ్లు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. ట్రాఫిక్ జాంలు తగ్గడం వల్ల ఇంధన వినియోగం తగ్గి.. నగరంలో వాయు కాలుష్యం తగ్గుముఖం పడుతుంది.మణికొండ, గండిపేట, శామీర్‌పేట పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటం వల్ల ఆయా ప్రాంతాల్లో నివాస గృహాలకు డిమాండ్ పెరుగుతుంది. మెట్రో రైలు, ఈ కొత్త ఎలివేటెడ్ కారిడార్ల మధ్య అనుసంధానం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. నగరం నలుమూలల నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు గ్రీన్ ఛానెల్ కనెక్టివిటీని ఏర్పాటు చేయడం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలున్న నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం.

# సింపతీ పెంచే కుట్ర..

**సీఎం రేవంత్‌పై బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు**

**హైదరాబాద్, డిసెంబర్ 25:** సీఎం రేవంత్ రెడ్డి , మాజీ సీఎం కేసీఆర్ లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేసీఆర్ మీద రేవంత్ రెడ్డి మాట్లాడిన భాష సరైంది కాదన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు మాట్లాడే ముందు జాగ్రతగా ఉండాలని.. అంతేకానీ ఇలా దిగజారి మాట్లాడితే ఆ పదవికి ఉన్న గౌరవం తగ్గుతుందని హితవు పలికారు. మాజీ సీఎంపై రేవంత్ రెడ్డి వాడిన భాషమీదే తెలంగాణలో ప్రస్తుతం తీవ్ర చర్చ జరుగుతోందన్నారు. నీటి వాటాల అంశంలో తప్పు చేసిందే కేసీఆర్ అని అన్నారు.అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య ఒప్పందం జరిగిందని.. నీటి పంపకాల అంశంలో అప్పట్లో తాను చేసిన వ్యాఖ్యలను ఓ ఐఏఎస్ అధికారి ట్వీట్ చేశారని గుర్తుచేశారు. కృష్ణా జలాల అంశంలో కేసీఆర్ తప్పుడు నిర్ణయాల వల్లే ఇందంతా జరిగిందని విమర్శించారు. అనేకసార్లు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ తప్పించుకున్నారన్నారు. కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం వెనక సింపతీ పెంచే కుట్ర దాగుందని.. కానీ ఇందుకోసం మరీ ఇంత జుగుప్సాకరమైన భాష అవసరం లేదన్నారు. తెలంగాణకు పట్టిన పెద్ద శని కేసీఆర్ కుటుంబమని బండి ధ్వజమెత్తారు. కేసీఆర్ శని కాబట్టే ప్రజలు ఫామ్‌హౌస్‌కు పరిమితం చేశారని కామెంట్స్ చేశారు.



**వారిద్దరూ జైలుకెళ్లడం ఖాయం...**

రాష్ట్రంలో ఇద్దరు మంత్రులు వేల కోట్ల అక్రమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారని ఆరోపించారు బండి సంజయ్. వారిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థల నిఘా ఉందన్నారు. ఎప్పటికైనా ఆ ఇద్దరు రాష్ట్రమంత్రులు జైలుకెళ్లడం ఖాయమని సంచలన కామెంట్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై కేంద్ర ప్రభుత్వం వద్ద అధారాలు ఉన్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొంతమంది మంత్రులు వేల కోట్ల భూములను అమ్ముకుంటున్నారని.. దీన్ని ఎప్పటికైనా బయటపెడతామని హెచ్చరించారు. ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులు జైలుకెళ్లడం ఖాయమని ఆయన చెప్పారు. కాళేశ్వరం స్కామ్ నుంచి తప్పించుకోవడానికే కేసీఆర్ కృష్ణా జలాల అంశాన్ని కొత్తగా తెరమీదకు తెచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి సర్కార్ కూడా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. అప్పుడు పథకాల అమలుపై ప్రజలు నిలదీస్తారని కేసీఆర్ కొత్త అంశాలను తెరపైకి తెచ్చేవారని.. ఇప్పుడు రేవంత్ సైతం అదే డ్రామా ఆడుతున్నారని కేంద్రమంత్రి విమర్శించారు.

## డ్రంకన్ డ్రైవ్ లో పాల్గోన్న సీపీ సజ్జనర్...



**హైదరాబాద్:**బంజారాహిల్స్‌లోని టీజీ స్టడీ సర్కిల్ వద్ద డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలను బుధవారం అర్ధరాత్రి హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. తనిఖీలు జరుగుతున్న విధానాన్ని, సిబ్బంది పనితీరును పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. డ్రంకెన్ డ్రైవ్లో పట్టుబడిన వారితో మాట్లాడి.. మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట చర్యలు చేపట్టినట్లు సీపీ తెలిపారు. డిసెంబరు 31 రాత్రి వరకు నగరవ్యాప్తంగా 'స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్' నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఏడు ప్లాటూన్ల అదనపు బలగాలతో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని 120 ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడిపితే ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.తనిఖీల్లో పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. తీవ్రతను బట్టి డ్రైవింగ్ లైసెన్సు శాశ్వతంగా రద్దు చేసేలా రవాణా శాఖకు సిఫార్సు చేస్తామన్నారు.

# నిర్లక్ష్యం లక్షల్లో ప్రభుత్వాదాయానికి గండి..

**టెండర్ల కోసం వ్యాపారుల పడి గాపులు**

**అవుట్సోర్సింగ్ ఉద్యోగుల అవస్థలు**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 25 (స్కై న్యూస్)** వ్యవసాయ మార్కెట్ శాఖ జిల్లా ఇన్చార్జి అధికారి నిర్లక్ష్యం ఫలితంగా ప్రతినెల ప్రభుత్వానికి లక్షల రూపాయల గండి పడుతుందని పలువురు వాపోయారు . జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న రైతు బజార్ దుకాణ సముదాయం లో గత రెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న దుకాణాల టెండర్లు ఆహ్వానించకపోవడం పై పలువురు తీవ్రంగా విరుచుకపడుతున్నారు. గతంలో మార్కెట్ శాఖకు ఆదాయాన్ని సమకూర్చేందుకు ఖాళీగా ఉన్న స్థలంలో దుకాణాల సముదాయాన్ని నిర్మించి షాపుల నిర్వహణకు టెండర్లను ఆహ్వానించడంతో పెద్ద ఎత్తున దరఖాస్తుదారులు వాటిని దక్కించుకునేందుకు దరఖాస్తులు చేసి బహిరంగంగా సవాలు పాడి దుకాణాలను దక్కించుకున్నారు ఇక్కడ లేనివిధంగా వేలాది రూపాయలు ప్రతినెల చెల్లించే విధంగా అగ్రిమెంట్



చేసుకున్న కొందరు కొన్ని నెలల్లోనే తాము దుకాణాలను తీసివేస్తున్నామని వాటిని స్వాధీనం చేసుకుని తాము చెల్లించిన డిపాజిట్ చెల్లించాలని దరఖాస్తులు చేసుకున్న వాటికి స్వాధీనం చేసుకొని టెండర్లను ఆహ్వానించకపోవడం వల్ల వేలాది రూపాయల కిరాయిలు కార్యాలయానికి దక్కడం లేదని వాపోతున్నారు. కొద్దిరోజుల తర్వాత మొదటి అంతస్తులు నిర్మించిన దుకాణాలకు టెండర్లను ఆహ్వానించిన ఆశావాహులు పెద్దగా ఆసక్తిని కొనపరచకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. కింద ఉన్న షాపులకు భారీగా డిమాండ్ ఉన్నప్పటికీ అధికారుల నిర్వహణ పర్యవేక్షణ కోరవాడడంతో డిపాజిట్ చెల్లించిన వారు కూడా వాటిని దక్కించుకునేందుకు ఎదురుచూస్తున్నారు. అధికారులను చారవాణి ద్వారా సంప్రదించిన సరైన సమాధానం రావడం లేదని వాపోతున్నారు ఇప్పుడు అప్పుడు టెండర్లు పిలుస్తామని సమాధానం చెప్పడమే తప్ప ఆచరణలో చూపకపోవడం దురదృష్టకరమంటున్నారు. ఖాళీగా ఉన్న దుకాణాలకు టెండర్లను ఆహ్వానించి యువతకు ఉపాధి కల్పించాలని రైతులకు మేలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ పాలకమండలి మరియు ప్రజా ప్రతినిధులు జిల్లా ఉన్నత అధికారులు మార్కెటింగ్ శాఖ అధికారులపై చర్యలు తీసుకొని టెండర్ల ప్రక్రియను ప్రారంభించి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని కోరుతున్నారు

## ఎఫ్‌సిఎన్, వ్యవస్థాపకులు డాక్టర్ గీత ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ముఖ్య అతిథిగా కేశంపేట మాజీ జెడ్‌పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ డిసెంబర్ 25:-** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఎఫ్‌సిఎన్, వ్యవస్థాపకులు డాక్టర్ గీత ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేశంపేట మాజీ జెడ్‌పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిస్మస్ అనేది యేసు క్రీస్తు జన్మదినాన్ని గుర్తు చేసుకునే పవిత్రమైన పండుగని ఇది ప్రేమ,శాంతి,దయ వంటి విలువలను మనకు తెలియజెస్తుందని అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలి అనే గొప్ప సందేశాన్ని క్రిస్మస్ అందిస్తుందన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఎన్, వ్యవస్థాపకులు డాక్టర్ గీత డాక్టర్ థామస్ సిబ్బంది వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ లో ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతి వేడుకలు

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ డిసెంబర్ 25:-** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా అటల్జీ జయంతిని పురస్కరించుకొని బిజెపి పార్టీ నాయకులు షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న పేషెంట్లకు బ్రెడ్డు, పండ్లను అందించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి పేరు చెప్పగానే ప్రపంచ దేశాలలో ఉన్న అందరి ముఖంపై చిరునవ్వు కనిపిస్తుంది ప్రతిపక్షాలను సైతం తన యొక్క వాక్చాతుర్యంతో ఆకట్టుకున్న మహనీయుడు అటల్జీ, జవహర్లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పటి నుండి 2009వ సంవత్సరం వరకు సుమారు 4 దశాబ్దాల కాలం పాటు ఉత్తమ పార్లమెంటేరియన్ గా భారతదేశానికి ఎన్నో చిరస్మరణీయమైన సేవలను అందించిన దార్శనికుడు అలాగే భారతదేశం న్యూక్లియర్ దేశంగా ఎదగడానికి ఆనాడు 1998



సంవత్సరంలో పోక్రాన్ అనుపరీక్షలు నిర్వహించి ప్రత్యర్థులకు చమటలు పట్టించిన నేతగా అటల్జి చరిత్ర పుటలలో చిరస్థాయిగా మిగిలిపోయారు నేడు దేశవ్యాప్తంగా గ్రామాల నుండి పట్టణాలకు రోడ్డు కనెక్టివిటీ కొరకై ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనకు పురుడు పోసిన అమరుడు అటల్జి కావున ప్రతి ఒక్క భారత పౌరుడు అటల్జీ బాటలో నడుస్తూ



వారి ఆశలను సాధించాల్సిందిగా అందే బాబయ్య కోరడం జరిగింది అటల్జీ జయంతిని ఈ కార్యక్రమంలో కందూరి మనోహర్ రెడ్డి, మల్చలం మురళి, చెట్ల వెంకటేష్, వంశీకృష్ణ, అశోక్, మఠం ఋషికేష్, శ్రీనివాస్ చారి, ప్రవీణ్, జె నరసింహ, రామకృష్ణ, శివ శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాజ్ పేయి ఆశయాలకు అనుగుణంగా బలోపేతం....

**బిజెపి సీనియర్ నాయకులు పోల్ దాస్ రాము**



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 25 (స్కై న్యూస్)** దివంగత నేత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి ని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలకు అనుగుణంగా బిజెపి నాయకులు కార్యకర్తలు పనిచేస్తూ రాష్ట్రంలో బిజెపిని సంస్థగతంగా బలోపేతం చేయాలని బిజెపి జిల్లా సీనియర్ నాయకులు పోల్ దాస్ రాము కోరారు గురువారం ఆయన జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో అటల్ బిహారీ వాజ్ పేయి కఠిన నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని వివరించారు. దేశ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసే నిస్వార్థంగా సేవలు అందించాలని పదవులు ముఖ్యం కాదు రాజకీయాలలో నూతన వరువడిని సృష్టించాలని లక్ష్యంతో పదవిని సైతం త్యాగం చేశారని గుర్తు చేశారు. జాతీయ రహదారుల ఏర్పాటుతోపాటు ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకాన్ని కిసాన్ క్రెడిట్ కార్డుల పంపిణీ చేపట్టి ఎందరికో ప్రయోజనాలను కల్పించడం జరిగిందని అన్నారు దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కఠిన నిర్ణయాలు తీసుకొని బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. హిందుత్వ సిద్ధాంతాన్ని అనుసరించి బిజెపిని అనేక స్థానాలలో గెలిపించడం జరిగిందని నేడు నాయకులు కార్యకర్తలు ఆయన స్ఫూర్తితో గ్రామీణ ప్రాంతాలలో పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎలిమే రాము యాదగిరిరావు తిరుపతయ్య బొట్టు శ్రీను నేష లక్ష్మయ్య గాడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## సింగారం సర్పంచ్ నాగిరెడ్డిని సన్మానించిన క్లాస్ మేట్స్



**నారాయణపేట డిసెంబర్ 25: (స్కై న్యూస్, )** నారాయణపేట మండలం సింగారం సర్పంచ్ గా రెండో సారి ఎన్నికై పదవి భాధ్యతలు చెపట్టిన కొత్త కాపు నాగిరెడ్డినీ చిన్ననాటి క్లాస్ మెట్స్ గురువారం ఘనంగా శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.సర్పంచ్ నాగిరెడ్డి చిన్ననాటి నుంచివ్ జాజాపూర్ పాఠశాలలో చదువుకున్నారు.దాంతో తన క్లాస్ మెట్ నాగిరెడ్డి రెండోసారి సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా క్లాస్ మేట్స్, మిత్రులు మన్నే లక్ష్మి కాంత్ రంగాపూర్ ప్రభాకర్, మన్నే రామకృష్ణ ,కే.శ్రీనివాస్ ,కాత్రే రాములు సన్మానించి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ గా ఆదర్శవంతమైన పాలన అందిస్తాని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతు మృతి పై వదంతులు వ్యాపింప చేయకండి...



**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 25(స్కై న్యూస్):**జిల్లాలోని మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామం రైతు వేదిక వద్ద బుధవారం మధ్యాహ్నం ఉండవల్లి మండలం బొంకూరు గ్రామానికి చెందిన రైతు జమ్మన్న వృద్ధాప్య, రక్తపోటు కారణంగా అకస్మాత్తుగా గుండెపోటుతో మృతిచెందితే దీనిపై పలు వదంతులను వ్యాపింపచేయడం తగదని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొన్ని మీడియాల్లో రైతు మృతిపై వచ్చిన వార్తలపై కలెక్టర్ స్పందిస్తూ జమ్మన్న పండించిన 23 క్వింటాళ్లతో పాటు ఆయన బంధువు రఘు 120 క్వింటాళ్ల మొక్కజొన్నను తీసుకొని ఈ నెల 20న మానవపాడు మండలం కలుకుంట్ల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి అతని బంధువు రఘు తీసుకువచ్చారన్నారు. మొక్కజొన్న తేమ శాతం ఎక్కువగా ఉండడంతో కేంద్రం సమీపంలోనే ఎండబెట్టడం జరిగిందన్నారు. మొక్కజొన్న తేమ 14 శాతం ఉన్నప్పుడు ఈనెల 23న కేంద్రం ఇన్చార్జి కొనుగోలు చేశారన్నారు. కొనుగోలు తర్వాత మొక్కజొన్న ధర చెల్లింపు కోసం బయోమెట్రిక్ లో వేలిముద్ర వివరాలు ఇవ్వాలని కేంద్రం నిర్వాహకులు రఘుకు తెలియజేశారన్నారు. దాంతో రఘు ఈనెల 24న బొంకూరు గ్రామం నుంచి జమ్మన్నను వెంటబెట్టుకొని కలుకుంట్ల గ్రామానికి మధ్యాహ్నం చేరుకున్నారన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద జమ్మన్న ఒక గంట సేపు మాత్రమే ఉండడం జరిగిందని, కానీ మీడియాలో జమ్మన్న నాలుగు రోజులుగా కొనుగోలు కేంద్రం వద్ద వేచి ఉండాల్సి వచ్చిందనే వార్తల్లో వాస్తవం లేదన్నారు. బుధవారం బొంకూరు నుంచి కలుకుంట్ల రైతు వేదిక వద్దకు రాగానే జమ్మన్నకు అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి గుండెపోటు రావడంతో మృతి చెందడం జరిగిందన్నారు. వెంటనే మృతుడి బంధువులు అంబులెన్స్ పిలిపించి జమ్మన్న మృతదేహాన్ని అక్కడి నుంచి తరలించారన్నారు. జమ్మన్నకు రక్తపోటు ఉండడంతో కొంతకాలంగా చికిత్స తీసుకుంటూ మందులు వాడుతున్నట్లు తెలిసిందని కలెక్టర్ తెలిపారు. జమ్మన్న మృతిపై పలు మీడియాలో వచ్చిన సమాచారం సరైనది కాదని పేర్కొన్నారు.

## అటల్ బిహార్ 101జయంతి



**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 25)స్కై న్యూస్,):**గద్వాల పట్టణ బిజెపి అధ్యక్షురాలు రజక జయశ్రీ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఆమె మాట్లాడుతూ భరతమాత ముద్దు బిడ్డ, భారత మాజీ ప్రధాని, భారత రత్న శ్రీ అటల్‌బిబిహార్‌బివాజ్‌బిపేయి గారి 101 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని గద్వాల పట్టణంలో డి కె అరుణమ్మ బంగ్లాలో ఆయనను స్మరించుకుంటూ%ా%..భారతదేశ మాజీ ప్రధాని, మన దేశ పౌరుషాన్ని, పరాక్రమాన్ని, పోరాట ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన ధీరోదాత్తుడు, పోఖ్రాన్ అణు పరీక్షతో అగ్రదేశాల వెన్నులో వణుకు పుట్టించిన దురంధరుడు, సుపరిపాలనకు నిలువెత్తు రూపం, భారతరత్న అటల్ బిహారీ వాజపేయి గారి 101వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుడికి మా ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మండల వెంకట్రాములు రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు అనిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎగ్ బోట్ ఏ రవి శ్యాంసుందర్రావు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సమత దిల్ వాలే కృష్ణ గద్వాల మండలం అధ్యక్షులు శ్రీను గంజిపేట తిమ్మన్న పాండు బుజ్జి నర్సింహులు పాల్గొన్నారు.

# కాలుష్యంపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన నాగులపల్లి గ్రామ వాసులు



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, డిసెంబర్ 25:-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని నాగులపల్లి రోడ్డులో రోజురోజుకూ పెరిగిపోతున్న అనేక రకాలైన కాలుష్యంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను ప్రత్యేకంగా కలుసుకొని గోడు వెళ్ళబోసుకున్నారు ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు కాలనీలకు చెందిన ఎమ్మార్వో నాను చాకలి శ్రీను చాకలి యాదయ్య పరంజ్యోతి సుజాత అశోక్ మల్లేష్ అడ్వకేట్ అంజయ్య రఘు తదితరులు ఎమ్మెల్యేకు పలు విషయాలను వివరించారు నాగులపల్లి రోడ్డు ప్రాంతంలో ఉన్న నివాస ప్రాంతాల మధ్య కొందరు విచ్చలవిడిగా విద్యుత్ వైర్లను కాల్చి వాటి నుండి కాపర్లు కొందరు వ్యాపారులు చేస్తున్న పనులతో ప్రజలకు పొగ కాలుష్యం ఏర్పడి ఊపిరితిత్తులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్ వైర్లు కాల్చుతున్నారని ఈ పొగ వల్ల కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు అదేవిధంగా జంతువులకు సంబంధించిన కళేబరాలు వాటి వ్యర్థాలను కూడా ఇళ్ల మధ్య చదువుతున్నారని దీనివల్ల అంటురోగాలు వ్యాపిస్తున్నాయని పారిశుద్ధం లోపించి పరిసరాలు కాలుష్యం అవుతున్నాయని తెలిపారు అదేవిధంగా కాలనీల మధ్య ముఖ్యమైన రహదారులకు సర్వీస్ రోడ్లకు అడ్డంగా ఇబ్బందులు సృష్టిస్తున్నారని వీటి పై చర్యలు తీసుకొని చర్యలు చేపట్టాలని బస్తీ వాసులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్ నగర్ మున్సిపాలిటీలో ప్రభుత్వం పారిశుద్ధ్య చర్యలు ముంమ్మరంగ చేపడుతుందని ఎక్కడ పారిశుధ్యం లోపించిన ఊరుకునే పరిస్థితి ఉండదని ప్రజలు కూడా సహకరించాలని సూచించారు ప్రజలు కాలుష్యాన్ని నియంత్రించకుండా అగచట్ల గురి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని అంతకన్నా ముందు ప్రజలే సహకరించి ఇలాంటివి మానుకోవాలని అన్నారు ప్రజలకు మంచి వాతావరణాన్ని కల్పించేలా అధికారులు చర్యలు తీసుకుంటారని వారికి ఆదేశాలు జారీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు

## మాజీ ప్రధానమంత్రి భారతరత్న శ్రీ అటల్ బిహారి వాజ్ పేయి 101వ జయంతి సందర్భంగా అయిజ పట్టణంలో రక్తదాన శిబిరం...



**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 25)స్కై న్యూస్):** మాజీ ప్రధానమంత్రి భారత రత్న శ్రీ అటల్ బిహారి వాజ్ పేయి 101వ జయంతి సందర్భంగా..జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణం లో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు యస్, రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్లంపూర్ నియోజకవర్గ బిజెపి పార్టీ మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి తో పాటు జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, విచ్చేసి,ఈ కార్యక్రమానికి రిబ్బన్ కర్ట్ చేసి ప్రారంభించి,అయిజ పట్టణంలో ప్రతీ ఏటా అటల్ బిహారి వాజ్ పేయి జయంతి సందర్భంగా మేధా రక్తదానం శిబిరం నిర్వహించడం చాలా సంతోషమని,ఈ రక్తదాన శిబిరంలో చాలామంది రక్తదానం చేయడం చాలా సంతోషమని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## మాజీ ప్రధాని వాజ్ పాయ్ కి ఘన నివాళి



**నారాయణపేట డిసెంబర్ 25: (స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా బిజెపి నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు వాజ్ పాయ్ జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు.రాజకీయాల్లో విలువలు పెంచిన మహానాయకుడు అని అన్నారు.ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఆయన మార్గంలో నేటి యువ నాయకులు నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,జిల్లా కార్యదర్శి సుజాత కృష్ణ,మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘు పాల్,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్,నాయకులు మిర్చి వెంకటయ్య,శ్యామ్ సుందర్ గౌడ్ ,గోపాల్ యాదవ్,నక్క సత్యనారాయణ,పాండు,హన్మత్ రావు,కృష్ణ,బాబు తదితరులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు
శుక్రవారం 26 డిసెంబర్ 2025

## పెద్దయపల్లి ముఖ్య కూడలిలో రోడ్డు ప్రమాదం



షాద్ నగర్ సమీపాన బాలనగర్ మండలం లోని పెద్దయ్యపల్లి ముఖ్య కూడలిలో రోడ్డు ప్రమాదం జరిగింది సర్ఫ్ కంపెనీ ముందు రోడ్డు ప్రమాదం జరిగింది నారాయణపేట జిల్లా మరికల్ కు చెందిన మణికంఠ ప్రైవేటు కళాశాల విద్యార్థులు హైదరాబాద్ జలవిహార్ కు వెళ్తుండగా ముందున్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి బస్సు బోల్తా పడింది బస్సులో 40 మంది విద్యార్థులు ఉన్నారు గాయపడ్డ విద్యార్థులకు చికిత్స నిమిత్తం బాలనగర్ ఆసుపత్రిలో తరలించారు హైదరాబాదు నుండి వనపర్తి వైపు వెళ్తున్న మంత్రి వాకటి శ్రీహరి విషయం తెలుసుకుని ప్రమాద స్థలం వద్ద ఆగి పరిస్థితిని సమీక్షించారు భారీ క్రేను తీసుకువచ్చి స్కూల్ బస్సు ను పక్కకు తరలించారు అనంతరం మంత్రి వనపర్తి బయలుదేరి వెళ్లిపోయారు సీఐ నాగార్జున బాలనగర్ ఎస్సై లెనిన్ రాజాపూర్ ఎస్సై శివానంద ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## ఏసుక్రీస్తు బోధనలు ఆదర్శనీయం

**మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి**





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, డిసెంబర్ 25 :–** రంగారెడ్డి రెడ్డి జిల్లా కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రెడ్డిపాలెం చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించార ఇందులో భాగంగా సర్పంచ్ నరసింహారెడ్డి తో కలిసి మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసు ప్రభువు ప్రేమ, కరుణ అనుసరణీయమని దైవదూతగా వచ్చిన ఏసు త్యాగం, ప్రేమ, కరుణలతో ప్రజలందరికీ ఒక మార్గం చూపారని తెలిపారు పాపులను కూడా క్షమించడం ఆయన క్షమాగుణానికి నిదర్శనమని అన్నారు ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమన్నారు ఇతరుల కోసం కూడా ప్రార్థనలు చేసే గొప్ప మనసు క్రైస్తవుల సొంతమని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, పెండ్లిమడుగు రాజు గౌడ్,చిర్ర రాజు,సుధాకర్, జైపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ రాములు గౌడ్, వార్డ్ సభ్యులు జయేందర్ రెడ్డి,బోకుల రాజు,చందర్ నాయక్,నాయకులు దయానంద రెడ్డి,రవి నాయక్,నరేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోండి

**నారాయణపేట డిసెంబర్ 25:( స్కైన్యూస్)** చదువుకునే గిరిజన విద్యార్థులు ప్రి మెట్రిక్ స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోవాలని గిరిజన సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.5నుంచి8 తరగతుల గిరిజన విద్యార్థులకు కొత్త పథకం ద్వారా అలాగే 9,10 తరగతుల విద్యార్థులకు రాజీవ్ విద్యా దీవెన ద్వారా స్కాలర్ షిప్ ఇస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే స్కాలర్ షిప్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి వెబ్ సైట్ అందుబాటులో ఉందన్నారు.స్కాలర్ షిప్ సంవత్సరానికి 5 నుంచి 8 తరగతి బాలికలకు 1500,బాలురకు 1000 రూపాయలు,రాజీవ్ విద్యా దీవెన 9, 10 తరగతుల వారికి డే స్కాలర్ వారికి 2250 రూపాయలు సంవత్సరానికి ఇస్తుందని తెలిపారు.పాస్ పోర్ట్ ఫోటో, ఆధార్ కార్డు,బ్యాంక్ పాస్ బుక్,రేషన్ కార్డు,కులం సర్టిఫికేట్ జిరాక్స్,ఆదాయం సర్టిఫికేట్ ఒరిజినల్ తో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పై ధ్రువపత్రాలను ప్రధానోపా ధ్యాయులకి సకాలంలో అందజేయగలరని కోరారు. ఈ పాస్ ద్వారా పూర్తి చేసిన దరఖాస్తులను మంజూరు కొరకు జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి కార్యాలయం, రూము నెంబర్.123, మొదటి అంతస్తు, ఐ డి ఓ సి మహబూబ్ నగర్ పంపాలని తెలిపారు.

## గ్రామ అభివృద్ధి కి అంకితభావంతో పని చేయాలి: డాక్టర్ కాకర్ల



**నారాయణపేటడిసెంబర్25 (స్కైన్యూస్):**నారాయణపేట డిసెంబర్ 25:గ్రామాభివృద్ధికి అంకిత భావంతో పని చేయాలనీ అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాకర్ల భీమయ్య అన్నారు.గురువారం నారాయణపేట మండలం పేరపళ్ళ నూతన సర్పంచ్ ఆంజనేయులు ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి నూతన సర్పంచులు కృషి చేయాలని ప్రతి గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దేందుకు వారు ప్రయత్నించాలని ఆయన ఆకాంక్షించారు. అంతేకాక ప్రభుత్వం నుండి వచ్చే నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా నిలిచే విధంగా వారు ప్రయత్నించాలని ఆయన కోరారు. సన్మానం కార్యక్రమంలో వెంకటయ్య గౌడ్ గురు స్వామి వెంకటప్ప లక్ష్మప్ప సాలె బాలరాజ్ కానగడ్డ బాలరాజ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణతోనే ఉత్పాదకత పెంపు

**మండల పశు వైద్యాధికారి డాక్టర్ కల్పన...**



నాగర్ కర్నూల్ **డిసెంబర్ 25 (స్కై న్యూస్)** జీవాలలో అంతర పరాన జీవులను నిర్మూలించేందుకు నట్టల నివారణ మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని వైద్య శిబిరాలలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారులు డాక్టర్ కల్పన డాక్టర్ అశోక్ లు కోరారు గురువారం మండల పరిధిలోని నల్లవెల్లి చందుబట్ల గ్రామాలలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఇప్పటివరకు 2568 గొర్రెలకు మరియు 555 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తిని మూగజీవాలకు పెంపొందిస్తే సంపూర్ణ ఆరోగ్యంగా జీవించి ఉత్పాదకతను పెంచుతాయని వివరించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ లతో పాటు ప్రజాప్రతినిధులు పశు వైద్య సిబ్బంది మరియు గొర్రెల కాపరులు పాల్గొన్నారు

# యేసుక్రీస్తు భోదలు సర్వమానవాళికి ఆదర్శం

**కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

**చర్చిలను సందర్శించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన నేతలు**









**చుంచుపల్లి డిసెంబర్ 25( స్కై న్యూస్):** చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సెయింట్ పీటర్ చర్చి పాస్టర్ అనిల్ బాబు సెక్రటరీ రవి రత్నరాజు ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు .వాక్యోపదేశాన్ని జాన్ వెస్లీ భక్తులనుదేశించి ప్రసంగించినారు. క్రిస్మస్ సందర్భంగా రుద్రంపూర్ సెంట్ పీటర్స్ చర్చి ప్రాంగణంలోకి ఉదయకాలమే చేరుకున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ సందర్భంగా పాస్టర్ అనిల్ బాబు ఎమ్మెల్యే కూనంనేని కి ప్రత్యేక ప్రార్థనలు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా, నీతి, సత్యం, ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, అన్నారు. యేసుక్రీస్తు జన్మదినం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని గురువారం కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి మండలం పరిసర గ్రామాల్లోని పలు చర్చీల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. క్రిస్మస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని క్రైస్తవ కుటుంబాలనుద్దేశించి మాట్లాడారు. సర్వమతాలు మంచినే బోధిస్తాయని, అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పడం, మానవ సంబంధాలను మెరుగుపర్చడమేనన్నారు. పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి పండుగ ఉత్సవాల్లో భాగస్వామ్యం చేయడం, కులమతాలకతీతంగా అందరికి చర్చీలకు ఆహ్వానించి మతసామరస్యాన్ని చాటడం అభినందనీయమని ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్తులో కొనసాగించాలని కోరారు. సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు దోహదపడుతున్న చర్చీల అభివృద్ధికి సహకరిస్తానని, చర్చీల పాస్టర్ల సంక్షేమకోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేయాలని సూచించారు. ఉత్సవాలకు ఆహ్వానించిన చర్చికమిటీ సభ్యులకుపాస్టర్ లకు ఆయన అభినందనలు తెలిపారు. కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు జి వీరస్వామి, దుర్గారాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, చర్చి కమిటీ సభ్యులు వున్నారు.

# సర్వమానవాళికి క్రీస్తు బోధనలు మార్గదర్శకం

**క్రిస్మస్ సర్వలోక వేడుక - జ్ఞానులకు, సామాన్యులకు సమన్యాయం**

**రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల**



**పాల్వంచ డిసెంబర్ 25( స్కై న్యూస్):**క్రిస్మస్ పండుగ సర్వలోక వేడుక అనీ, జ్ఞానులకు, సామాన్యులకు సమన్యాయం జరుగుతుందని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాల్వంచ మండలం పరిధిలోని నాగారం కాలనీలో జరిపిన క్రిస్మస్ వేడుకల్లో కొత్వాల ముఖ్య అతిధిగా పాల్గొన్నారు క్రిస్మస్ కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు.పాస్టర్లు గద్దల విజయ్ కుమార్, జోసెఫ్ లను సన్మానించారు ఈ సందర్భంగా కొత్వాల క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి, మాట్లాడుతూ ప్రపంచంలోని సర్వమానవాళికి క్రీస్తు బోధనలు మార్గదర్శకం అనీ అన్నారు. నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలును కొత్వాల తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న గౌడ్, నిర్వాహకులు తాపర్ల సమ్మయ్య, తేజావత్ రవి, కేలోత్ శివ, భూక్యా ప్రసాద్, గుగులోత్ అచ్చమ్మ, తేజావత్ వినోద్, బోడా ప్రసాద్, బానోత్ మంచా, బోడా వీరన్న, భూక్యా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నివాసంలో క్రిస్మస్ వేడుకలు...

**శానిటేషన్ సిబ్బందికి నూతన దుస్తులు ప్రేమ విందు**

**40 మందికి నూతన వస్త్రాలు అందజేసిన ముఖ్య అతిథులు**





**చుంచుపల్లి డిసెంబర్ 25:స్కై న్యూస్):** భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు అక్కరపు రత్నకుమార్ నివాసంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రుద్రంపూర్ ఉమ్మడి పంచాయతీ మాజీ ఎంపిటిసి సుందరి బాయామ్మ జే ఏ ఓ , టీ జి ఎన్ పి డి సి ఎల్ జ్యోతి , గోపికృష్ణ ఫిజికల్ డైరెక్టర్ కె ఎస్ ఎం , ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వారు పాల్గొన్నారు. ఈ క్రిస్మస్ సందర్భంగా 40 మంది శానిటేషన్ సిబ్బందికి నూతన వస్త్రములు ముఖ్య అతిథులచే పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ సర్వ మానవాళికి ప్రేమ కరుణ దయ నేర్పించే జీసస్ పుట్టుక మాత్రమేనని అటువంటి మహనీయుడి పుట్టినరోజు సందర్భంగా వారితో పాటు కొందరికి వస్త్ర దానం ప్రేమ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ పద్మాలకు అభినందనలు తెలియజేసిన ముఖ్య అతిథులు. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ కలిగి ఉండాలని అందరితో మంచిగా కలిసిమెలిసి ప్రేమానురాగాలు తో ఉండడమే నాకు ఇష్టమని నేనొక్కడినే క్రిస్మస్ పండగ సందర్భంగా సంతోషంగా ఉంటే కాదని నాకున్న దాంట్లో నలుగురిని సంతోషపెట్టి ఒక్కరోజైనా ఆనందంగా ఉంచాలని ఆలోచనతో గత కొన్ని సంవత్సరాలుగా క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నామని మాకు ఉన్నదాంట్లోనే కొంతమందికి వస్త్ర దానం చేయడం మాకు మనసు తృప్తినిస్తుందని నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని ఏసుక్రీస్తు వారు తెలియజేసారని అటులనే మేము కూడా మా తోటి వారితో ప్రేమతో మెలగాలని అందరం ఒకటే అన్న సాంకేతిక తో అందరితో కలిసి మేము కూడా ప్రేమ విందులో పాల్గొంటామని అన్నారు. ఈ సందర్భంగా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ లకు ఘన సన్మానం






**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ డిసెంబర్ 25:–** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో శ్రామిక వర్గం నుండి టూ వీలర్ మెకానిక్లు సర్పంచ్ లుగా, డిప్యూటీ సర్పంచులుగా వార్డ్ సభ్యులుగా విజయం సాధించిన వారికి టూ వీలర్ మెకానిక్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ అధ్యక్షులు బంటారం సుధాకర్ గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ హాజరైనారయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృతి రీత్యా ద్వి చక్ర వాహనాల మెకానిక్లుగా శ్రామిక వర్గం నుండి పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించడం చాలా ఆనంద దాయకమని ఎన్ని ఉన్నా మనం వచ్చిన దారిని మనకు అన్నం పెట్టిన వృత్తిని మరవరాదన్నారు మహాత్మా గాంధీ చెప్పినట్లు గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు భారతదేశ భవిష్యత్తు గ్రామాలలోనే ఉందని, అవి దేశానికి వెన్నెముక వంటివని, అవి సంస్కృతి, సంప్రదాయాలకు కేంద్రాలుగా వ్యవసాయం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు ఆహార భద్రతకు దోహదపడే విధంగా చేస్తాయని అన్నారు అందుకే గ్రామాలు సుభిక్షంగా ఉంటేనే దేశం బావుంటుందని అన్నారు గ్రామీణ అభివృద్ధి దేశాభివృద్ధికి కీలకం అని పేర్కొన్నారు అందుకే గ్రామాల అభివృద్ధి కి నిస్వార్థం తో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు తోటి కార్మికుల పట్ల సేవా గుణంతో, వారి సమస్యలపై కోడా మీ కృషి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి భాస్కర్, కోశాధికారి రాజేష్, కార్యనిర్వహక అధ్యక్షులు కుమార్, సత్యం, వహీద్, సాయి, మల్లేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్సీఎన్ ఫౌండేషన్ లో అనాధ వృద్ధుల మధ్య క్రిస్మస్ వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, డిసెంబర్ 25:–** రంగారెడ్డి జిల్లాలోని ఫరూఖ్ నగర్ మండలం లింగారెడ్డి గూడా లో ఎఫ్సీఎన్ ఫౌండేషన్ లో గల అనాధ వృద్ధుల మధ్య క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్నగర్ ఎమ్మెల్యే వీళ్ళ పల్లి శంకర్ హాజరయ్యారు ఇందులో భాగంగా కేక్ కట్ చేసి వృద్ధులకు పంచారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు అక్రమమార్గంలో నడుస్తున్న ప్రతి ఒక్కరిని సక్రమ మార్గంలో నడిపించి ప్రపంచానికి ఆయన అందించిన శాంతి సందేశం ఎప్పటికీ చిరస్మరణీయమని ఈ సందర్భంగా ఆయన అన్నారు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు క్రీస్తు మార్గంలో నడవాల్సిన అవసరం ఉందన్నారు ప్రపంచశాంతికి బాటలు వేసిన మార్గం క్రీస్తు మార్గమేనని ఆయన వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఎఫ్ సి ఎన్ ఫౌండేషన్ చైర్మన్ గీత థామస్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చెంది తిరుపతిరెడ్డి, బసవమ్మ, లింగారెడ్డి గూడా గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ అశోక్, ఇబ్రహీం, మల్లేష్ యాదవ్, వీరేష్ గౌడ్, సీతారాం, తుపాకుల శేఖర్, అంజి యాదవ్, బుడ్డ నరసింహ, సుదర్శన్, శీను నాయక్, మహేందర్, శేఖర్, నరసింహ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు





## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి





**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, డిసెంబర్ 25:–** రంగారెడ్డి జిల్లాలోని షాద్ నగర్ పట్టణం లో జియోన్ ఎం.బి చర్చ్, జె.యల్.ఎమ్ చర్చ్ లలో క్రిస్మస్ వేడుకలలో ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ అనేది యేసు క్రీస్తు జన్మదినాన్ని గుర్తు చేసుకునే పవిత్రమైన పండుగని ఇది ప్రేమ,శాంతి,దయ వంటి విలువలను మనకు తెలియజెస్తుందని అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలి అనే గొప్ప సందేశాన్ని క్రిస్మస్ అందిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,రఘునాథ్ యాదవ్,మాజీ కౌన్సిలర్ ఈశ్వర్ రాజు,బిఎస్ సుధీర్,పాలమాకుల చెన్నయ్య,మాజీ సర్పంచ్ శేఖర్ పంతులు,యారం శేఖర్ రెడ్డి,నాయకులు సలీం,నర్సిమ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి



**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 25 (స్కై న్యూస్):**వనపర్తి ప్రిన్సిపల్ సబ్ కోర్టు జడ్జి కళా అర్చన గురువారం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పనికి దేవాలయంలో అర్చనలు నిర్వహించి స్వామి వారి శేష వస్త్రం చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా జరుపు కోవాలి

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

**నారాయణపేట డిసెంబర్ 25: (స్కైన్యూస్)**నూతన సంవత్సర వేడుకలు శాంతి యుతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ సూచించారు డిసెంబర్ 31, 2025 అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నారాయణపేట జిల్లాలో ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగ కుండా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించుకోవడం ప్రతి ఒక్కరి హక్కేనని, అయితే ఆ ఆనందం ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉండకూ డదని పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**అనుమతి లేని వేడుకలు, ర్యాలీలపై నిషేధం**

నూతన సంవత్సర వేడుకల పేరుతో జిల్లాలోని ప్రధాన కూడళ్లలో కేకులు కట్ చేయడం, బైక్ ర్యాలీలు నిర్వహించడం, అనుమతి లేకుండా పార్టీలను ఏర్పాటు చేయడం, డీజేలు భారీ సౌండ్ బాక్సులతో శబ్ద కాలుష్యం సృష్టించడం వంటి చర్యలు చట్టరీత్యా నిషేధించబ డినవని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ నిషేధాలను ఉల్లంఘించిన వారిపై పోలీస్ పరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు చట్టపరమైన శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

**కుటుంబంతో కలిసి ఇంట్లోనే వేడుకలు యువత, తల్లిదండ్రులకు సూచనలు**

జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరాన్ని తమ ఇండ్లలోనే కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సవంగా, శాంతియుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీసుల తరపున విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై తగిన పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ప్రజల క్షేమమే పోలీసుల ప్రధాన ధ్యేయమని, యువత క్షేమమే సమాజ భవిష్యత్తని భావించి ఈ సూచనలు జారీ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, భద్రతతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.




# శ్రీ తిమ్మప్ప స్వామికి వెండి బహూకరణ...

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 25 (స్కై న్యూస్):**ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహాలకు వెండి తొడుగుల నిమిత్తం సేకరిస్తున్న వెండి నీ అనేకమంది భక్తులు సమర్పిస్తున్నారు. గురువారం ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన మల్లారి రవీంద్ర జయమ్మ దంపతులు 120 గ్రాముల వెండిని స్వామి వారికి బహూకరించారు. ఈ సందర్భంగా పట్వారి అరవిందరావు అర్చకులు వారికి స్వామివారి శాలువా అందజేసి తీర్థప్రసాదాలు ఇచ్చారు.

# బంగ్లాలో ఆగని గొడవలు

**ఢాకా, డిసెంబర్ 25:** బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. ఉద్యమకారుల పేరుతో అల్లరి మూకలు అందరిపై దాడి చేసి, విధ్వంసం సృష్టించి తమ దారికి తెచ్చుకోవాలని అనుకుంటున్నాయి. అక్కడి మీడియా రంగం తీవ్రమైన ఒత్తిడికి గురవుతోంది. తాజాగా గ్లోబల్ టీవీ బంగ్లాదేశ్ న్యూస్ హెడ్ , ప్రముఖ యాంకర్ నజ్నిన్ మున్నీ లక్ష్యంగా తీవ్రస్థాయిలో బెదిరింపులు రావడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది.డిసెంబర్ 21, 2025న సుమారు 7 నుంచి 8 మంది యువకులు ఢాకాలోని గ్లోబల్ టీవీ కార్యాలయంలోకి చొరబడ్డారు. వారు యాజమాన్యాన్ని కలిసి, 48 గంటల్లోగా నజ్నిన్ మున్నీని తన పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆమెను తొలగించకపోతే, ఇటీవల బంగ్లాదేశ్‌లోని ప్రముఖ పత్రికలైన ప్రోథోమ్ అలో, ది డైలీ స్టార్ కార్యాలయాలను తగలబెట్టినట్లుగానే, గ్లోబల్ టీవీ ఆఫీసును కూడా తగలబెడతామని హెచ్చరించారు.ఈ బెదిరింపులకు పాల్పడిన యువకులు తమను తాము వివక్ష వ్యతిరేక విద్యార్థి ఉద్యమం సభ్యులుగా చెప్పుకున్నారు. నజ్నిన్ మున్నీ మాజీ ప్రధాని షేక్ హసీనా మద్దతుదారుగా ఉన్నారని ఆమె తన పదవిలో కొనసాగడానికి వీల్లేదని వారు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల హత్యకు గురైన షరీఫ్ ఉస్మాన్ హాదీ మరణవార్తను ఛానెల్ సరిగ్గా కవర్ చేయలేదని, వార్తల్లో పక్షపాతం చూపిందని వారు మండిపడ్డారు.ఈ ఘటనపై నజ్నిన్ మున్నీ ఫేస్‌బుక్ వేదికగా స్పందించారు. తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని స్పష్టం చేశారు. జర్నలిస్టుల స్వేచ్ఛను అణచివేయడానికి , వారిని భయపెట్టడానికి జరుగుతున్న కుట్రలో భాగంగానే ఈ బెదిరింపులు వస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఛానెల్ మేనేజింగ్ డైరెక్టర్ అహ్మద్ హొస్సేన్ కూడా ఆమెను తొలగించే డిమాండ్‌ను తిరస్కరించారు, ఆమె రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నారని వారు మద్దతుగా నిలిచారు. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా ప్రస్తుతం ఆమెను విధులకు రావొద్దని యాజమాన్యం సూచించింది. షేక్ హసీనా ప్రభుత్వం పడిపోయినప్పటి నుండి బంగ్లాదేశ్‌లో పత్రికా స్వేచ్ఛ ప్రశ్నార్థకంగా మారింది. అవామీ లీగ్ మద్దతుదారులుగా ముద్రవేసి జర్నలిస్టులపై దాడులు చేయడం, మీడియా కార్యాలయాలకు నిప్పు పెట్టడం నిత్యకృత్యంగా మారింది. కేవలం 15 రోజుల్లోనే మీడియాపై దాడులు తీవ్రమయ్యాయని, ఇది స్వతంత్ర జర్నలిజాన్ని గొంతు నొక్కడమేనని అంతర్జాతీయ పత్రికా సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో జర్నలిస్టుల భద్రత గాలిలో దీపంగా మారింది. నజ్నిన్ మున్నీకి వచ్చిన బెదిరింపులు అక్కడి మీడియా ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభానికి నిదర్శనంగా మారాయి.

# మీ సానుభూతి అవసరం లేదు శివాజీకి అనసూయ కౌంటర్

**హైదరాబాద్, డిసెంబర్ 25:**టాలీవుడ్‌లో ఇటీవల చర్చనీయాంశంగా మారిన 'దండోరా' సినిమా ఈవెంట్ వివాదం మరింత ముదురుతోంది. హీరోయిన్ల దుస్తులపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు ఇప్పటికే తీవ్ర విమర్శలకు దారి తీయగా, తాజాగా ఆయన తనను ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యలకు నటి అనసూయ భరద్వాజ్ గట్టిగా బదులిచ్చారు."త్వరలోనే మీ రుణం తీర్చుకునే అవకాశం నాకు కూడా రావాలని కోరుకుంటున్నా" అంటూ శివాజీ చేసిన వ్యాఖ్యల పట్ల అనసూయ తీవ్రంగా స్పందించారు. దీనిపై ఆమె సోషల్ మీడియా వేదికగా వీడియో విడుదల చేసి, తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించారు. చాలా దాటుకుని వచ్చానని.. మీ సానుభూతి తనకు అవసరం లేదని చెప్పారు. తనను ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసని అన్నారు.ప్రెస్ మీట్ లో తనను బాధితుడిగా చూపించుకునే ప్రయత్నాన్ని శివాజీ చేస్తున్నారని... అది పూర్తిగా నార్సిస్టిక్ ప్రవర్తన అని వ్యాఖ్యానించారు. శివాజీ వ్యాఖ్యలను వ్యక్తిగతంగా కాకుండా... మొత్తం మహిళలపై చేసిన వ్యాఖ్యలుగా ఆమె అభివర్ణించారు.

**పురుషులే కారణం..**

దండోరా' సినిమా ఈవెంట్‌లో హీరోయిన్ల దుస్తులపై నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం మహిళా కమిషన్ దాకా వెళ్లగా, శివాజీ ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణలు చెప్పినా వివాదం మాత్రం చల్లారడం లేదు.ఇప్పుడు ఈ అంశంపై సింగర్, సోషల్ యాక్టివిస్ట్ చిన్మయి మరోసారి ఘాటుగా స్పందించారు. శివాజీ వివరణలతో అసలు సమస్య పరిష్కారం కావడం లేదని... శివాజీ వివరణ ఇస్తున్న కొద్దీ, మహిళలకు ఇండస్ట్రీలో రక్షణ లేదనే విషయం మరింత స్పష్టమవుతోందని చెప్పారు.వేధింపులకు అసలు కారణం పురుషుల ప్రవర్తనే అని అంగీకరించడానికి చాలామంది సిద్ధంగా లేరని చిన్మయి తెలిపారు. మహిళల దుస్తులు, ప్రవర్తనపై వేలెత్తి చూపడం నేరాలను పరోక్షంగా ప్రోత్సహించినట్టేనని చెప్పారు. ఇలాంటి వ్యాఖ్యల వల్లే బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని బయటకు చెప్పడానికి భయపడుతున్నారని అన్నారు. ఇది ఒక మహిళ సమస్య మాత్రమే కాదని... మొత్తం మహిళా సమాజానికి సంబంధించిన అంశమని చెప్పారు.

# కళ్యాణానికి ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి





**ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 25( స్కై న్యూస్)** ఈనెల 25న సీతారామస్వామి దేవాలయ ఆవరణలో నిర్వహించనున్న యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఆదేశించారు గురువారం సాయంత్రం ఏర్పాట్లను పరిశీలించారు. మాజీ కౌన్సిలర్ సునీత నరేందర్ ఆధ్వర్యంలో పూర్తిచేయాలని ఆదేశించడంతో గత రెండు రోజులుగా స్థానిక నాయకులు కార్యకర్తలు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. అత్యంత వైభవంగా నిర్వహించే కళ్యాణానికి నియోజకవర్గం నలుమూలల నుండి భక్తులు హాజరవుతున్నందున ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా నీటి వసతి కళ్యాణం తిలకించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాదం నరేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తొమ్మిదవ వార్డు ఇన్చార్జ్ మిడిదొడ్డి సురేష్ వేణు తదితరులు పాల్గొన్నారు

# క్యాట్ లో నాన్ ఇంజనీరింగ్ విద్యార్థులే టాప్

**హైదరాబాద్, డిసెంబర్ 25:**దేశ వ్యాప్తంగా ఉన్న ప్రతిష్ఠాత్మక ఐఐఎంలు, మేనేజ్‌మెంట్ సంస్థల్లో ఎంబీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన కామన్ అడ్మిషన్ టెస్టు (క్యాట్) 2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. క్యాట్ ఫలితాల్లో మొత్తం 12 మంది 100 పర్సంటైల్ స్కోర్ సాధించారు. అయితే ఇందులో తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్కరు కూడా వంద శాతం స్కోర్ సాధించ లేకపోవడం గమనార్హం. గత ఏడాది 100 పర్సంటైల్ స్కోర్ పొందిన 14 మందిలో తెలంగాణ విద్యార్థులు ఇద్దరు, ఏపీ అభ్యర్థి ఒకరు చోటు దక్కించుకున్నారు. 100 పర్సంటైల్ సాధించిన 12 మందిలో ఇద్దరు అమ్మాయిలున్నారు. అలాగే ఈ 12 మందిలో ఏకంగా 9 మంది ఇంజనీరింగ్ బ్యాక్‌గ్రౌండ్ లేనివారే కావడం విశేషం. టాపర్లలో ముగ్గురు మాత్రమే ఇంజినీరింగ్ అభ్యర్థులు ఉన్నారు. గతానికి భిన్నంగా ఈసారి నాన్ ఇంజినీరింగ్ అభ్యర్థులు ఎక్కువ మంది టాపర్లుగా నిలవడం విశేషం. ఆ తర్వాత ర్యాంకుల్లో అంటే 99.99 పర్సంటైల్ సాధించిన వారు 26 మంది ఉన్నారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కరు మాత్రమే ర్యాంకు సాధించారు.కాగా ఈ ఏడాది నవంబరు 30వ తేదీన క్యాట్ 2025 పరీక్ష దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన సంగతి తెలిసిదే. ఈ పరీక్ష ఫలితాలను ఐఐఎం కోజికోడ్ తాజాగా విడుదల చేసింది. మొత్తం 2.95 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. ఇందులో 2.58 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 97 వేల మంది అమ్మాయిలు, 1.61 లక్షల మంది అబ్బాయిలు ఉన్నారు. టాపర్ల పేర్లను త్వరలోనే వెల్లడించనున్నారు. క్యాట్ స్కోర్ ఆధారంగా ఆయా ఐఐఎంలు ఇంటర్వ్యూ నిర్వహించి సీట్లు కేటాయిస్తాయి. 96 ఆపై పర్సంటైల్ వచ్చిన వారికి ఓపెన్ కేటగిరీలో అంటే రిజర్వేషన్ లేకున్నా ఐఐఎంల్లో సీటు కేటాయించనున్నారు. రిజర్వేషన్ ఉన్న వారికి 90కిపైగా పర్సంటైల్ దక్కినవారికే సీట్లు కేటాయించనున్నారు. మొత్తం 22 ఐఐఎంలతోపాటు దేశ వ్యాప్తంగా 93 ఇతర విద్యా సంస్థలు క్యాట్ స్కోర్ ఆధారంగా సీట్లను కేటాయిస్తాయి

# అజాత శత్రువు అటల్ జీ



రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్న గొప్ప నాయకుడు వాజ్ పెయి. ప్రజా సేవ కోసం బ్రహ్మచారిగా ఉండిపోయి... తన జీవితం మొత్తం దేశం కోసం అంకితం చేశారు. రెండు సీట్ల పార్టీని దేశ రాజకీయ చరిత్రలోనే అధికార పార్టీగా మలచిన అపర చాణుక్యుడు. పార్లమెంట్ సాక్షిగా నెహ్రూలాంటి నేతల్ని సైతం గడగడలాడించారు. హీటెక్కించే ప్రసంగాలు చేయడంలోనే కాదు.. హాస్యం పండిచండంలోనూ ఆయనకు ఆయనే సాటి. ప్రసంగాల్లో... చట్ట సభల్లో మధ్యమధ్యలో కవిత్వాన్ని కలగలిపి అందరితో శెభాష్ అనిపించుకున్నారు. ఆయన వాగ్ధాటి ఎలాంటిదంటే.. భారత ప్రధానిగా ఉన్న నెహ్రూనే ఓ సందర్భంలో.. అటల్ జీ దేశానికి ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీని, దాని మిత్రపార్టీలను ధీటుగా ఎదుర్కొని.. మిత్రపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అధికారం హస్తగతం చేసుకున్న నేత వాజ్‌పేయి. ప్రధానిగా పూర్తి పదవీకాలం పూర్తి చేసిన తొలి కాంగ్రెసేతర నేతగా వాజ్‌పేయి నిలిచారు. ఆర్‌ఎస్‌ఎస్, జనసంఘ్ నుంచి వచ్చినా... బీజేపీ లీడర్ గా ఎదిగినా.. అన్నివర్గాల ప్రజల మనసును గెలుచుకున్న వ్యక్తి అటల్ బీహారీ వాజ్ పేయి. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఏర్పడ్డ ఎన్డీయే కూటమికి సెక్యూలర్ ఫేస్ ఇవ్వడానికి ఎంతగానో కృషిచేశారాయన. అటల్ బిహారీ వాజపేయి డిసెంబర్ 25 1924 న గ్వాలియర్ లోని ఒక మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు కృష్ణాదేవి, కృష్ణబిహారీ వాజపేయి. ఆయన తాత పండిట్ శ్యాం లాల్ వాజపేయి వారి పూర్వీకుల నివాస ప్రాంతమైన ఉత్తరప్రదేశ్ లోని బటేశ్వర్ నుండి గ్వాలియర్ లోని మొరీనాకు వలస వెళ్ళాడు. ఆయన తండ్రి కృష్ణబిహారీ వాజపేయి గ్వాలియర్ ప్రాంతంలో ఒక ఉపాధ్యాయుడు, కవి. వాజపేయి గ్వాలియర్ లోని సరస్వతి శిశు మందిర్ లో విద్యాభ్యాసం చేశాడు. గ్వాలియర్ విక్టోరియా కళాశాల (ప్రస్తుతం లక్ష్మీబాయి కళాశాల)లో చేరి హిందీ, ఆంగ్లము, సంస్కృతంలో అత్యంత ప్రతిభావంతునిగా పట్ట భద్రుడైనాడు. కాన్పూరు లోని దయానంద ఆంగ్లో వైదిక కళాశాలనుండి రాజనీతిశాస్త్రంలో ఎం.ఎ పట్టాను పొందాడు. ఎం.ఎ డిగ్రీని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనాడు. వాజపేయి గ్వాలియర్లో ఆర్య సమాజపు యువ విభాగమైన ఆర్య కుమార్ సభతో తన సామాజిక కార్యశీలతను ప్రారంభించి, 1944లో ఆ విభాగానికి ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఆయన 1939 లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.)లో కూడా చేరాడు. బాబా ఆమ్టే ప్రభావంతో ఆయన 1940-44 లలో అధికార్ల శిక్షణా కేంద్రానికి హాజరైనాడు. ఆయన 1947 లో "పూర్తి స్థాయి సేవకుడు" అనగా ఆర్.ఎస్.ఎస్. ప్రచారక్ అయ్యాడు. ఆయన దేశ విభజన తర్వాత జరిగిన అల్లర్ల వల్ల న్యాయ శాస్త్ర విద్యాభ్యాసాన్ని మధ్యలోనే ఆపేశాడు. రాష్ట్రీయ స్వయంసేయక్ సంఘ్ విస్తారక్ గా ఉత్తరప్రదేశ్ వెళ్ళిన వాజపేయి, అక్కడ దీన్ దయాళ్ ఉపాధ్యాయ నడుపుతున్న "రాష్ట్రధర్మ" (హిందీ మాసపత్రిక), "పాంచజన్య" (హిందీ వారపత్రిక) పత్రికలలోను, స్వదేశ్", "వీర్ అర్జున్" వంటి దిన పత్రికలలోనూ పనిచేయటం ప్రారంభించాడు. వాజపేయి జీవితాంతం బ్రహ్మచారిగా జీవించాడు. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో, ఆయన తన అన్న ప్రేమ్‌తో కలిసి 23 రోజుల పాటు అరెస్టయిన సందర్భంలో వాజపేయికి తొలిసారిగా రాజకీయాలతో పరిచయ మేర్పడింది. 1951 లో క్రొత్తగా ఏర్పడిన భారతీయ జనసంఘ్ అనే హిందూ దక్షిణ పక్ష రాజకీయ పార్టీలో పనిచేయడానికి, దీన్ దయాళ్ ఉపాధ్యాయతో పాటు వాజపేయిని ఆర్.ఎస్.ఎస్ నియమించింది. ఇది ఆర్.ఎస్.ఎస్ తో కలిసి పనిచేస్తున్న రాజకీయ పార్టీ. ఆయన ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న పార్టీ ఉత్తర విభాగానికి జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాడు. అనతి కాలంలోనే జనసంఘ్ నాయకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అనుయాయిగా, సహాయకునిగా మారాడు. 1957లో వాజపేయి బల్రామ్‌పూర్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యాడు. ఆయన వాగ్ధాటి మూలంగా, అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఏదో ఒకరోజు వాజపేయి దేశ ప్రధాని అవుతాడని ఊహించాడు. ఆయనకు గల వాగ్ధాటి, సంస్థాగతమైన నైపుణ్యాల కారణంగా జనసంఘ్‌లో ముఖ్యనేతగా ఎదిగాడు. దీన్దయాళ్ ఉపాధ్యాయ మరణానంతరం జనసంఘ్ మొత్తం బాధ్యత, యువ వాజపేయిపై పడింది. 1968 లో జనసంఘ్ జాతీయ అధ్యక్షునిగా ఎదిగాడు. నానాజీ దేశ్‌ముఖ్, బాల్‌రాజ్ మధోక్, లాల్ కృష్ణ అద్వానీ లతో కలిసి జనసంఘ్‌ను జాతీయస్థాయి ప్రాముఖ్యతను సంతరించుకునే దిశగా నడిపించాడు. 1975, 1977 ల మధ్య, భారత జాతీయ కాంగ్రెసు పార్టీకి చెందిన ప్రధాని, ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన ఎమర్జన్సీ కాలంలో అనేకమంది విపక్ష నాయకులతో పాటు అరెస్టు అయ్యాడు. 1977 లో సంఘ సంస్కర్త జయప్రకాశ్ నారాయణ్, కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా సంఘటితమై పోరాడటానికి, అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు ఇచ్చిన పిలుపు మేరకు, వాజపేయి జనసంఘ్‌ను క్రొత్తగా ఏర్పడిన సంకీర్ణ కూటమి, జనతాపార్టీలో విలీనం చేశాడు. 1977 సార్వత్రిక ఎన్నికలలో జనతా పార్టీ విజయం తరువాత ఆయన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశాడు. విదేశీ వ్యవహారాల మంత్రిగా ఆయన ఐక్యరాజ్య సమితి యొక్క సర్వప్రతినిధి సభలో హిందీలో ప్రసంగించిన మొట్టమొదటి వ్యక్తిగా నిలిచాడు. 1979లో జనతా ప్రభుత్వం కూలిపోయే నాటికి వాజపేయి, స్వతంత్రంగా గౌరవప్రథమైన రాజకీయవేత్తగా, అనుభవ జ్ఞుడైన నాయకునిగా ఎదిగాడు. వాజపేయి, జనసంఘ్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ల నుండి వచ్చిన తన సహచరులను, ముఖ్యంగా దీర్ఘకాల స్నేహితులైన ఎల్.కె.అద్వానీ, భైరాన్ సింగ్ షెకావత్ లను కలుపుకొని 1980 లో భారతీయ జనతా పార్టీని ఏర్పరచి, మొట్టమొదటి అధ్యక్షునిగా పనిచేసాడు. జనతా ప్రభుత్వం తర్వాత వచ్చిన ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వానికి బలమైన విమర్శకునిగా అవతరించాడు. 1995 నవంబరులో ముంబాయిలో జరిగిన బి.జె.పి సమావేశంలో బి.జె.పి అధ్యక్షుడైన లాల్ కృష్ణ అద్వానీ వాజపేయిని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించాడు. 1996 మే నెలలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బి.జె.పి విజయం సాధించింది. వాజపేయి 1996 నుండి 2004 ల మధ్య మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. వాజపేయి ప్రభుత్వం యేర్పడిన నెలరోజులలోనే ప్రోక్రాన్ అణు పరీక్షలు జగిపారు. ఢిల్లీ-లాహౌర్ బస్సును 1999 ఫిబ్రవరిలో ప్రారంభించారు. కార్గిల్ యుద్ధం, భారత్ పాకిస్తాన్ మధ్య మే - జూలై 1999 లో కాశ్మీర్ లోని కార్గిల్ జిల్లాలోను, మరికొన్ని సరిహద్దుల వద్దనూ జరిగింది. మూడవ దఫా పరిపాలనా కాలంలో అనేక దేశీయ ఆర్థిక, మౌలిక సంస్కరణలను చేపట్టాడు. వాటిలో ప్రైవేటు రంగాన్ని, విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించాడు. నేషనల్ హైవే డెవలప్‌మెంటు ప్రాజెక్టు", "ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన" వాజపేయి అభిమాన ప్రాజెక్టులు చేపట్టాడు. 2001 లో వాజపేయి ప్రభుత్వం, ప్రాథమిక, మాధ్యమిక విద్యాభివృద్ధి లక్ష్యంగా సర్వశిక్షా అభియాన్ అనే ప్రసిద్ధ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2005 డిసెంబర్ నెలలో వాజపేయి క్రియాశీల రాజకీయాలనుండి నిష్క్రమిస్తు న్నట్లు ప్రకటించి, "ఇకనుండి లాల్ కృష్ణ అద్వానీ, ప్రమోద్ మహాజన్‌లు భారతీయ జనతా పార్టీకి రామలక్ష్మణుల వంటివారు" అని ప్రకటించాడు. భారతదేశ రాజ్యసభలో అప్పటి ప్రధాని డా.మన్మోహన్ సింగ్ తన ప్రసంగంలో వాజపేయిని రాజకీయ భీష్మునిగా అభివర్ణించాడు. అటల్ బిహారీ వాజ్‌పేయిని ఆయన శత్రువులు కూడా విమర్శించరు. 'అజాత శత్రువు, సర్వప్రియుడు, సర్వమాన్య' లాంటి ఉపమానాలను ఆయన పేరుతో జోడిస్తారు. అనారోగ్య కారణాలతో అటల్ జీ 2018 ఆగష్టు 16న మృతి చెందారు. అటల్ జీ జన్మదినమైన డిసెంబర్ 25 ను భారత ప్రభుత్వం సుపరి పాలనా దినంగా ప్రకటించింది.

# వందకు వంద ఫలితాలు సమాజ పతనానికి సంకేతం

ప్రతి విద్యా సంవత్సరాంతంలో వినిపించే ఒకే ఒక డిమాండ్... వందకు వందశాతం ఫలితాలు. ఈ సంఖ్యే నాణ్యతకు ప్రమాణంగా మారిపోయింది. కానీ ఈ ఫలితాల వెనుక దాగి ఉన్న మౌన త్యాగం... పిల్లల బాల్యం, వారి మానసిక ఆరోగ్యం, వారి హక్కులు. మార్కులే ప్రధాన ప్రమాణంగా మారినప్పుడు, పిల్లాడు నేర్చుకునే మనిషిగా కాకుండా ఒక గణాంకంగా మారుతున్నాడు. ప్రశ్నలు అడగడం అనే తన సహజ గుణాన్ని జిజ్ఞాసను కోల్పోతున్నాడు. ప్రశ్నలు అడగడం వాటికి సమాధానాలు అన్వేషిస్తూ సాగడం అనే చర్య ఒక వృథా ప్రయాసగా మారిపోయిన ఈ తరుణంలో , తప్పులు చేయడం వైఫల్యం పొందడం తద్వారా కొత్త జ్ఞానాన్ని సంపాదించడం అనే విషయం ఒక పనికిమాలిన పనిగా తీర్చిదిద్దబడిన నేటి పరిస్థితులలో, పిల్లవాడు తన స్వతః జ్ఞానాన్ని తానే తొక్కివేసుకుంటున్నాడు. తక్కువ మార్కులు నేరంగా పరిగణింపబడుతున్న ఈ సమాజంలో, ఫెయిల్ అవ్వడం క్షమించరాని అవమానంగా మారిన ఇవాల్టి రోజున పిల్లవాడు తనకేం కావాలో తానే తేల్చుకోలేక అనేక పక్కదారులు పడుతున్నాడు. చివరికి బాల్యాన్ని, భవిష్యత్తును రెండింటినీ కోల్పోతూ ఒక భరించలేని ఆవేశాలకు, అర్థంపర్థం లేని ఆలోచనలకు బానిసలా మారుతున్నాడు. ఇది విద్యను భయంతో నడిపించే విధానంగా మార్చడం వలన కలిగిన ఒక దుష్ఫలితం. ఇది బాలల హక్కుల ఆత్మకు విరుద్ధం. ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల కన్వెన్షన్ (యుఎన్‌సిఆర్‌సి) ప్రకారం ప్రతి పిల్లాడికి భయపడకుండా నేర్చుకునే హక్కు ఉంది. ఆర్టికల్ 28 విద్య హక్కును, ఆర్టికల్ 29 విద్య యొక్క అసలైన లక్ష్యాన్ని ఇంకా స్పష్టంగా నిర్వచిస్తాయి. విద్య లక్ష్యం కేవలం మార్కులు కాదని బీ పిల్లవాడి వ్యక్తిత్వం, ఆలోచనా శక్తి మానసిక-శారీరక సామర్థ్యాల సంపూర్ణ అభివృద్ధి దిశగా ఆ లక్ష్యం సాగాలని . అయితే నేటి పరీక్షా కేంద్రిత వ్యవస్థలో ఈ లక్ష్యం క్రమంగా మసకబారుతోంది, లక్ష్యం దిశనూ మార్చుకుంటోంది. యుఎన్‌సిఆర్‌సి ఆర్టికల్ 31 ప్రకారం పిల్లాడికి ఆడుకునే, విశ్రాంతి తీసుకునే హక్కు ఉంది. కానీ నేటి టైం టేబుల్‌లో ఈ హక్కు దాదాపు కనుమరుగైంది. సిలబస్ భారం, పరీక్షల ఒత్తిడి మధ్య బాల్యం నిశ్శబ్దంగా తొక్కబడుతోంది. ఆడుకోవడం టైం వేస్ట్‌గా ముద్ర వేయబడితే, పిల్లాడి మానసిక ఆరోగ్యం ఎవరి బాధ్యత? తద్వారా పిల్లవాడు కోల్పోతున్న శారీరక ఎదుగుదలకు ఎవరు మూల్యం చెల్లించాలి? అలాగే ఆర్టికల్ 12, 19లు పిల్లాడి గౌరవం, భద్రత, తన అభిప్రాయం చెప్పే హక్కును గుర్తు చేస్తాయి. కానీ మార్కుల ఆధారిత విద్యలో పిల్లాడి స్వరం వినిపించడం లేదు. ఉపాధ్యాయుడిపై ఫలితాల బాధ్యత మోపబడుతున్నప్పటికీ, బాల్యానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించే స్వేచ్ఛ మాత్రం ఇవ్వబడటం లేదు.) ఈ మొత్తం చర్చలో తరచూ మరిచిపోతున్న మరో ముఖ్యమైన అంశం..ఉపాధ్యాయుడి పాత్ర. బాలల హక్కుల పరిరక్షణలో ఉపాధ్యాయుడు కీలకమైన స్థానం



కలిగిన వ్యక్తి. యుఎన్‌సిఆర్‌సి స్ఫూర్తి ప్రకారం ఉపాధ్యాయుడు కేవలం పాఠాలు చెప్పేవాడు కాదుబీ పిల్లాడి భద్రత, గౌరవం, అభివృద్ధిని కాపాడే బాధ్యత కలిగిన మార్గదర్శి. కానీ నేటి ఫలితాల కేంద్రిత వ్యవస్థలో ఉపాధ్యాయుడి పాత్ర తీవ్రమైన ఒత్తిడికి లోనవుతోంది. పిల్లవాడిని వాడి స్వచ్ఛ జీవితంలో నుంచీ పెకలించి ఒక అదనపు మోతలా చదువును రుద్దే వ్యక్తిలా నేటి ఉపాధ్యాయుడు మార్చబడ్డాడు. వందకు వంద ఫలితాల డిమాండ్ ఉపాధ్యాయుడిని బోధకుడిగా కాకుండా, ఫలితాలు ఉత్పత్తి చేసే నిర్వాహకుడిగా మారుస్తోంది. విద్యార్థి వెనుకబడ్డప్పుడు, కారణాలను విశ్లేషించకుండానే, నేరుగా బాధ్యత ఉపాధ్యాయుడిపై మోపుతున్నారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యం, సమాజపు ఒత్తిడి, పిల్లల మానసిక స్థితి వంటి అంశాలు పక్కకు నెట్టివేయబడి, "ఫలితాలు రాలేదు" అన్న ఒకే ఒక్క ప్రమాణంతో ఉపాధ్యాయుడి సామర్థ్యాన్ని కొలవడం పరిపాటిగా మారింది. ఈ పరిస్థితుల్లో ఉపాధ్యాయుడు బాల్యానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించాలనుకున్నా, భయంలేని తరగతి గదిని నిర్మించాలనుకున్నా, వ్యవస్థ అతనికి ఆ స్వేచ్ఛ ఇవ్వడం లేదు. సిలబస్ పూర్తి చేయాలి, పరీక్షల కోసం డ్రిల్ చేయాలి, ఫలితాలు మెరుగుపరచాలి.. ఇవే ప్రధాన ఆదేశాలుగా మారాయి. ఫలితంగా, పిల్లవాడి భావోద్వేగాలు, అభిప్రాయాలు, ఆడుకునే హక్కు వంటి అంశాలు ద్వితీయ స్థాయికి నెట్టబడుతున్నాయి. ఇది ఉపాధ్యాయుడికి కూడా ఒక మానసిక సంఘర్షణ. ఒక వైపు బాలల హక్కులను గౌరవించాలనే వృత్తి ధర్మం, మరో వైపు ఫలితాల ఒత్తిడి. ఈ ద్వంద్వ బాధ్యతల మధ్య ఉపాధ్యాయుడు కూడా తన వృత్తి ఆనందాన్ని కోల్పోతున్నాడు. బాల్యాన్ని కాపాడే కాపలాదారుడిగా ఉండాల్సిన ఉపాధ్యాయుడు, అనుకోకుండా బాల్యాన్ని తొక్కే వ్యవస్థలో ఒక పావుగా మారిపోతున్నాడు. కాబట్టి బాలల హక్కుల పరిరక్షణ గురించి, వారి విద్యా సామర్థ్య ఫలితాల గురించి మాట్లాడేటప్పుడు ఉపాధ్యాయులను నిందించడం కాదుబీ వారికి అవసరమైన మద్దతు, స్వేచ్ఛ, విశ్వాసం కల్పించడం అత్యవసరం. ఉపాధ్యాయుడికి బాల్యాన్ని గౌరవించే విద్యను అమలు చేసే అవకాశం ఇస్తేనే, విద్యార్థి మానసిక స్థితిని అర్థంచేసుకుని తదనుగుణంగా బోధన చేసే అవకాశం కల్పిస్తేనే ఐక్యరాజ్యసమితి బాలల హక్కులు నిజంగా తరగతి గదిలో ఆచరణలోకి వస్తాయి. లేకపోతే, వందకు వంద ఫలితాల కోసం సాగుతున్న పోటీలో, పిల్లలతో పాటు ఉపాధ్యాయులూ ఓడిపోయే ప్రమాదం ఉంది. వందకు వంద ఫలితాలు తప్పు కావు. అవి నిశ్చింతతో కూడుకున్న, ఆనందమయ అవకాశాల ఫలితంగా, నిర్భయ లోకంలో సాధించబడాలి అంతేకానీ ఇష్టంలేని తప్పనిసరి వ్యాపకంగా మారి భయంతో, అవమానంతో, మానసిక ఒత్తిడితో సాధించబడితే, అవి విద్యా విజయాలు కాకుండా బాల్య హక్కుల ఉల్లంఘనలుగా మారతాయి. పరీక్షలో పాస్ అయిన పిల్లాడు, జీవితాన్ని ఎదుర్కొనే ధైర్యం కోల్పోతే సమాజం నిజంగా గెలిచినట్టేనా!? అన్న ప్రశ్న ఎదురవుతోంది. పరీక్షలలో ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థి లేదా వంద శాతం ఫలితాలు సాధించలేని పాఠశాల పైన ప్రకటించబడుతున్న నిర్లక్ష్య చూపు ఏ సమాజ పతనానికి సంకేతంగా మారుతోంది, అది ఏ దిశగా వ్యవస్థను తీసుకువెళుతోంది!? మనమే ఆలోచించుకోవాలి. కాబట్టి అవసరం వందకు వంద మార్కులుకాదుబీ వందకు వందశాతం ఉత్తీర్ణతా కాదు. వందకు వంద శాతం బాల్యానికి గౌరవం. బాల్యం కోల్పోయిన సమాజం, చివరికి మనుషులనే కోల్పోతుంది. ఈ నిజాన్ని గుర్తించే సమయం ఇదే. విద్యా వ్యవస్థ మారాల్సిన అవసరమూ ఇప్పుడే.

## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## -జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల :** జిల్లా ప్రజలకుజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్. క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.. ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన పండుగని కలెక్టర్ పేర్కొన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రేమను పంచుకోవడం, సేవాభావంతో మానవత్వాన్ని కాపాడుకోవడం ఎలా అన్న విషయాలను క్రీస్తు బోధనలు తెలియచేస్తాయని తెలిపారు. జిల్లా ప్రజలంతా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని, పరస్పర సహాయార్థంతో, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని సూచించారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు దీవెనలు ఉండాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## అమృత్ 2.0 పథకంలోని పనులను వేగవంతం చేయాలి

**జగిత్యాల :** మున్సిపాలిటీల్లో జనాభా పెరుగుతున్న దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశ్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమృత్ 2.0 పథకం క్రింద నిధులు మంజూరు చేయగా ఈ పథకం కింద వాటర్ ట్యాంక్లు, వాటర్ సంప్, పైప్ లైన్లు నిర్మిస్తున్నారు. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో పనులు కొనసాగుతున్న నేపథ్యంలో బుధవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ కోరుట్ల మున్సిపల్ పరిధిలో అమృత్ 2.ా పథకం క్రింద నిర్మిస్తున్న పనులను లే అవుట్, బయో మైనింగ్ లో భాగంగా డంప్ యార్డులను పరిశీలించారు. ఈ పరిశీలనలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్, డిప్యూటీ ఈఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వీర బాలల దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**

**జగిత్యాల/పెగడపెల్లి :** గాంధీ,నెహ్రూల జయంతులు వర్ధంతులు నిర్వహించినట్లుగానే డిసెంబర్ 26 న వీర బాలల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి బాల బాలికల్లో విద్యార్థులలో యువతలో దేశభక్తి దైవభక్తి పెంపొందింపజేయాలని వీర్ బాల దివస్ అభియాన్ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్ డిమాండ్ చేశారు. ఔరంగాజేబు పరిపాలన కాలంలో 1704 సంవత్సరంలో డిసెంబర్ 26వ తారీకున సిక్కుల పదవ మత గురువైన గురు గోవింద సింగ్ కుటుంబాన్ని వజీర్ ఖాన్ అనే ముస్లిం సైన్యాధిపతి తన సైన్యంతో బంధించి ముస్లిం మతం స్వీకరించినట్లయితే మాత్రమే వారిని ప్రాణాలతో వదిలిపెడతామని లేకుంటే హింసించి చంపేస్తామని బెదిరిస్తే గురు గోవిందు సింగ్ చిన్న కుమారులు అయినా ఇద్దరు బాలలు తొమ్మిది సంవత్సరాల వయసు గల జోరావర్ సింగ్ ఆరు సంవత్సరాల వయసు గల ఫతేసింగ్ నవ్వుతూ మా ప్రాణాలు పోయినా పర్వాలేదు కానీ మతం మారబోమని గంభీర స్వరంతో మతం మారడానికి నిరాకరించినందున వారిని ప్రాణాలతో ఉండగానే గోడ కట్టించి సమాధి చేయించాడని మతం మారడాన్ని నిరాకరించి వీర మరణం పొందిన ఆ బాలల స్మారకార్థం మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డిసెంబర్ 26ను జాతీయ వీర బాలల దినోత్సవం గా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం తరపున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇలాంటి ఎన్నో వీర చరిత్ర కలిగిన ఘట్టాలను కాంగ్రెస్ పార్టీ మరుగున పడేసిందని అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ మొగలుల ఔరంగాజేబు, అక్బర్ ల పేరిట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్పించి తప్పుడు చరిత్రను విద్యార్థి దశ నుండి విద్యార్థుల మస్తిష్కంలోకి పుస్తకం రూపంలో ఎక్కించారని దుయ్యబట్టారు. అందుకే రానున్న రోజుల్లో నిజమైన భారతీయ యోధుల వీర గాథలను వారి చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతీయ హిందూ సంస్కృతిపై ముస్లిం మత చాందసవాదులు చేసిన దాడులను రాబోయే తరం వారికి తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాలల్లో కళాశాలలో మండల కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి విద్యార్థుల్లో యువతలో దేశభక్తి దైవభక్తి పెంపొందించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు..

## కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఉచిత కంటి పరీక్షలు



**జగిత్యాల :** జగిత్యాల కస్తూర్బా బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లాలో 6 నుండి 10వ తరగతి చదివే ప్రభుత్వ గురుకుల విద్యార్థులకు అందత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 132 మంది విద్యార్థులను పరీక్షించి దృష్టిలోపం ఉన్న పిల్లలకు త్వరలో అద్దాలు పంపిణీ చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ఆర్ బి ఎస్ కే వైద్యులు డాక్టర్ సురేందర్, డాక్టర్ విద్య, ఆప్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి, కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## వైద్య సిబ్బంది ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కృషి చేయాలి

**జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**

**ఏఆర్టీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం**



**జగిత్యాల :** జిల్లా లోని వైద్య సిబ్బంది బాధ్యతగా ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కృషి చేయాలనిజిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా ఆంటీ రెట్రో వైరల్ తెరపి సమన్వయ కమిటీ సమావేశం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా టిబి,ఎయిడ్స్ మరియు లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 4387 మందికి హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు ఉన్నారని వారిలో మూడువేల తొమ్మిది వందలు ఏఆర్టీ చికిత్స తీసుకుంటున్నారని, ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తారీఖు నుండి ఇప్పటివరకు 117 మంది వ్యాధిగ్రస్తులను కొత్తగా గుర్తించామని వీరందరికీ ఏఆర్టీ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. హెచ్ఐవి వ్యాధి యొక్క చికిత్స 95-95-95 విధానం అమల్లో ఉందని అనగా 95% జనాభా వారి యొక్క హెచ్ఐవి స్థితి గురించి తెలిసి ఉండాలని, 95% వ్యాధిగ్రస్తులు ఏఆర్టి చికిత్స తీసుకోవాలని, 95% ఏఆర్టీ చికిత్స తీసుకునే వ్యాధిగ్రస్తులలో వైరస్ యొక్క లోడు తగ్గింపబడాలని తెలిపారు. ఇప్పటివరకు 15963 రక్త పరీక్షలు చేశారని ఇందులో 117 మంది పాజిటివ్గా గుర్తించి వారిని ఏఆర్టి విధానంలో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. అనంతరం డాక్టర్ శ్రావణి, డాక్టర్ శిరీష ఎయిడ్స్ వ్యాధి గురించి వాటి యొక్క చికిత్స విధానాల గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ శిరీష, డాక్టర్ శ్రావణి, డిపిఎం నరేందర్,అనిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# వాయు కాలుష్యం ఊపిరితిత్తులకు హాని కలిగిస్తుందా?



గాలి నాణ్యత సూచికలో మార్పులు చాలా శ్వాసకోశ సమస్యలను కలిగిస్తున్నాయి . కానీ ఇటీవల కేంద్ర ప్రభుత్వం దీనిని పరిష్కరించడానికి ఏమీ చేయడం లేదని ప్రశ్న తలెత్తినప్పుడు, కేంద్ర పర్యావరణ మంత్రి దీనిని ఖండించారు. శ్వాసకోశ సమస్యలతో దీనికి సంబంధం లేదని అన్నారు. దీనికి తగినంత ఆధారాలు లేవని ఇటీవల చర్చనీయాంశమైంది. దీని వెనుక నిజం ఏమిటి? పర్యావరణ మార్పులకు, ముఖ్యంగా గాలి నాణ్యత సూచిక స్థాయికి మరియు శ్వాసకోశ సమస్యలకు మధ్య ఏదైనా సంబంధం ఉందా? లేదా? ఇక్కడ మనం చూడబోతున్నాం. ఊపిరితిత్తుల సామర్థ్యంపై ప్రభావం: గాలి నాణ్యత సూచిక స్థాయిలలో నిరంతర మార్పులు వివిధ ఆరోగ్య సమస్యలు, పర్యావరణ సమస్యలను కలిగిస్తాయి. ముఖ్యంగా గాలి నాణ్యత సూచిక స్థాయి చాలా పేలవంగా ఉండి చాలా కాలం పాటు కొనసాగినప్పుడు, అది ఊపిరితిత్తుల సామర్థ్యం తగ్గడానికి కారణమవుతుంది. అంటే, పల్మనరీ ఫైబ్రోసిస్ అభివృద్ధి చెందే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని అనేక వైద్య అధ్యయనాలు నిరూపించాయి. ఢిల్లీ, ఇతర పెద్ద నగరాలు మీకు ఏమీ తెలియదు. శీతాకాలం వచ్చినప్పుడు, ఢిల్లీ విపరీతమైన వాయు కాలుష్య ప్రదేశంగా మారుతుంది, అక్కడ పొగమంచు తప్ప మరేమీ ఉండవు. గాలి నాణ్యత సూచిక బాగా ఉన్న ఇతర పెద్ద నగరాలతో పోలిస్తే, ఢిల్లీ వాసులు అత్యంత తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా, వారి ఊపిరితిత్తుల వశ్యత దాదాపు 50% తగ్గిందని చెబుతారు. గాలి నాణ్యత లేకపోవడం వల్ల కలిగే సమస్యలు: సాధారణంగా, గాలి నాణ్యత నిరంతరం ప్రభావితమైనప్పుడు, మనం ఎదుర్కొనే మొదటి సమస్య చాలా స్పష్టంగా ఉంటుంది. సమస్య ఏమిటంటే శరీరం నిర్జలీకరణం చెందుతుంది మరియు చర్మం చాలా పొడిగా మారుతుంది. చర్మం పొరలుగా మారడం, పల్మనరీ ఫైబ్రోసిస్, సిఒపిడి, ఎంఫిసెమా, మొత్తం ఊపిరితిత్తుల పనితీరు బలహీనత, ఊపిరితిత్తుల స్థితిస్థాపకత కోల్పోవడం చాలా సాధారణం. తీసుకోవలసిన నివారణ చర్యలు: వాతావరణ మార్పు మానవ ఆరోగ్యంపై భారీ ప్రభావాన్ని చూపుతుంది. మనం దానిని నివారించాలనుకుంటే, దాని గురించి అవగాహన, విద్య, ముందు జాగ్రత్త చర్యలు, తగిన వైద్య సౌకర్యాలు, వాయు కాలుష్యం గురించి ప్రజలలో అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. తీసుకోవలసిన నివారణ చర్యలు: వాతావరణ మార్పు మానవ ఆరోగ్యంపై భారీ ప్రభావాన్ని చూపుతుంది. మనం దానిని నివారించాలనుకుంటే, దాని గురించి అవగాహన, విద్య, ముందు జాగ్రత్త చర్యలు, తగిన వైద్య సౌకర్యాలు, వాయు కాలుష్యం గురించి ప్రజలలో అవగాహన కల్పించడం చాలా ముఖ్యం.

# రోజూ ఎనర్జీ డ్రింక్స్ తాగుతున్నారా?



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో అలసటను దూరం చేసుకునేందుకు చాలా మంది తక్షణ పరిష్కారంగా ఎనర్జీ డ్రింక్స్ పై ఆధారపడుతున్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో అలసటను దూరం చేసుకునేందుకు చాలా మంది తక్షణ పరిష్కారంగా ఎనర్జీ డ్రింక్స్ పై ఆధారపడుతున్నారు. ఆఫీస్ పనిలో ఉన్నా, జిమ్‌లో కష్టపడుతున్నా, రాత్రంతా చదవాలన్నా ఒక టిన్ ఎనర్జీ డ్రింక్ తాగితే చాలు.. కొండంత శక్తి వస్తుందని నమ్ముతారు. కానీ, ఈ అలవాటు మీ ఆరోగ్యానికి ఎంతటి చేటు చేస్తుందో ఎప్పుడైనా ఆలోచించారా? ఎనర్జీ డ్రింక్స్‌లో ఏముంటుంది? చాలా మంది వీటిని కేవలం పండ్ల రసాలు లేదా సాఫ్ట్ డ్రింక్స్ లాగే భావిస్తారు. కానీ వీటిలో ప్రధానంగా రెండు అంశాలు ఉంటాయి. అధిక మొత్తంలో కెఫీన్ అంటే సాధారణ కాఫీ కంటే వీటిలో కెఫీన్ పరిమాణం చాలా ఎక్కువ. అంతేకాదు, వీటివల్ల ఒకేసారి అధిక మొత్తంలో చక్కెర శరీరంలోకి వెళు తుంది. వీటితో పాటు టౌరిన్, గ్వారానా వంటి ఉత్ప్రేరకాలు కూడా ఉంటాయి. ఇవి గుండెపై తీవ్ర ప్రభావం చూపుతాయి. రోజూ తాగితే అనర్థమే.. ఎనర్జీ డ్రింక్స్ తాగగానే రక్తపోటు ఒక్కసారిగా పెరుగుతుంది. రోజూ తాగడం వల్ల గుండె కొట్టుకునే వేగం అసాధారణంగా పెరిగి, గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిలోని అధిక కెఫీన్ మీ నిద్రను దూరం చేస్తుంది. ఫలితంగా మెదడుపై ఒత్తిడి పెరిగి చిరాకు, ఏకాగ్రత లోపించడం వంటి సమస్యలు తలెత్తుతాయి. షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉండటం వల్ల కిడ్నీలపై భారం పడుతుంది. ఇది దీర్ఘకాలంలో కిడ్నీ ఫెయిల్యూర్లకు దారితీయవచ్చు. ఎనర్జీ డ్రింక్స్ వల్ల శరీరంలోని కాల్షియం స్థాయిలు తగ్గి, ఎముకలు బలహీనపడే అవకాశం ఉంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఎనర్జీ డ్రింక్స్‌ను రోజువారీ అలవాటుగా మార్చుకోకూడదు. ఏదో ఒక సందర్భంలో తాగితే పర్వాలేదు కానీ, రోజూ తాగడం వల్ల శరీరానికి శక్తి అందడం పక్కన పెడితే, అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. తక్షణ శక్తి కోసం వీటికి బదులుగా.. మంచినీరు ఎక్కువగా తాగడం, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తీసుకోవడం, తగినంత నిద్రపోవడం వంటివి మేలని సూచిస్తున్నారు. చిన్నపాటి అలసటను దూరం చేసుకునేందుకు ఎనర్జీ డ్రింక్స్‌ను ఆశ్రయించి ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దు. శక్తి అనేది సహజమైన ఆహారం మరియు విశ్రాంతి ద్వారా రావాలి తప్ప.. కెమికల్ డ్రింక్స్ ద్వారా కాదు. ఈ విషయంలో యువత మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# కరివేపాకును ఏరి పారేస్తున్నారా!

భారతీయ వంటకాల్లో కేవలం సువాసన కోసం మాత్రమే వాడే కరివేపాకు వెనుక అద్భుతమైన ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. అమ్మమ్మల కాలం నాటి చిట్కాలకే పరిమితమైన ఈ ఆకులు, ఇప్పుడు ఆధునిక వైద్య శాస్త్ర పరిశోధనల్లోనూ తమ శక్తిని చాటుకుంటున్నాయి. కేవలం రుచిని పెంచడమే కాకుండా ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో కరివేపాకు ఎంతగానో దోహదపడుతుందని శాస్త్రవేత్తలు ధృవీకరిస్తున్నారు. ప్రతి ఇంట్లో కరివేపాకు లేకుండా పోపు పూర్తి కాదు. అయితే చాలా మంది భోజనం చేసేటప్పుడు వీటిని ఏరి పక్కన పడేస్తుంటారు. కానీ ఈ చిన్న ఆకుల్లో ఉండే పోషక విలువలు తెలిస్తే, మీరు మళ్ళీ ఎన్నడూ అలా చేయరు. జీర్ణక్రియకు దివ్యౌషధం: కరివేపాకులో ఉండే జీర్ణ ఎంజైమ్‌లు ఉబ్బరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా కరివేపాకును వేడి నూనెలో వేసినప్పుడు విడుదలయ్యే గిరినింబైన్ అనే సమ్మేళనం కడుపు పూతలను తగ్గిస్తుంది. ఇది పేగుల అంతర్గత పొరను రక్షిస్తూ, ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తుంది. బరువు తగ్గడం: కరివేపాకులోని మహానింబైన్ అనే సమ్మేళనం శరీరంలోని మెటబాలిజంను పెంచుతుంది. ఇది కొవ్వు పేరుకుపోవడాన్ని అరికట్టడమే కాకుండా ఆకలిని నియంత్రణలో ఉంచుతుంది. స్థూలకాయంతో బాధపడేవారు తమ ఆహారంలో కరివేపాకును చేర్చుకోవడం వల్ల సహజంగా బరువు తగ్గే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. డయాబెటిస్ నియంత్రణ: కరివేపాకులో ఉండే యాంటీ–హైపోగ్లైసీమిక్ లక్షణాలు రక్తంలో చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరిస్తాయి. ఖాళీ కడుపుతో కరివేపాకు ఆకులను నమలడం లేదా వాటి సారం తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు చేస్తుంది. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు: నేటి కాలుష్య భరిత వాతావరణంలో మన శరీర కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురవుతాయి. కరివేపాకులోని యాంటీఆక్సిడెంట్లు కణాలను రక్షించి, అంతర్గత అవయవాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది దీర్ఘకాలిక వ్యాధుల ముప్పును తగ్గిస్తుంది. జుట్టు పెరుగుదల – కుదుళ్ల బలం: కరివేపాకు జుట్టు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో అందరికీ తెలిసిందే. ఇందులోని అమైనో ఆమ్లాలు, విటమిన్లు జుట్టు కుదుళ్లకు పోషణనిస్తాయి. జుట్టు రాలడాన్ని తగ్గించి, అకాల తెల్ల జుట్టును నివారిస్తుంది. తల చర్మంలో రక్త ప్రసరణను పెంచి జుట్టు వేగంగా పెరిగేలా చేస్తుంది. గుండె ఆరోగ్యం: కరివేపాకు సారం శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను దాదాపు 12శాతం వరకు తగ్గించగలదని అధ్యయనాలు వెల్లడించాయి. ఇందులోని ఫైబర్, బీటా–కెరోటిన్, విటమిన్–సి రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోకుండా చూస్తాయి. తద్వారా గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది.




# విటమిన్ డి లోపాన్ని ఎలా పోగొట్టాలి?




కీళ్లే కాకుండా శరీరంలో అనేక రకాల సమస్యలు ఉంటాయి. విటమిన్ డి లేకపోవడం వల్ల శరీరం బలహీనత గురించి ఫిర్యాదు చేస్తుంది. వ్యక్తి మరింత అలసిపోయినట్లు అనిపిస్తుంది. శరీరం మెరుగైన రోగనిరోధక శక్తికి విటమిన్ డి చాలా ముఖ్యమైనది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి రకరకాల విటమిన్లు అవసరం. కానీ తప్పుడు ఆహారపు అలవాట్ల వల్ల శరీరంలో విటమిన్ లోపం ఏర్పడుతుంది. ఈ రోజుల్లో విటమిన్ డి లోపానికి సంబంధించిన అనేక ఉదంతాలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఈ విటమిన్ లోపం వల్ల శరీరంలో కండరాలు, ఎముకల బలహీనతకు సంబంధించిన సమస్యలు వస్తాయి. దీని లోపం వల్ల జుట్టు రాలడంతోపాటు కొన్ని సందర్భాల్లో మానసిక సమస్యలు తలెత్తుతాయి. అటువంటి పరిస్థితిలో విటమిన్ డి లోపం లక్షణాలు, కారణాలు, నివారణ గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. శరీరంలో విటమిన్ డి లోపం ఉంటే, అది కీళ్ల నొప్పుల సమస్యను కలిగిస్తుంది. . కీళ్లే కాకుండా శరీరంలో అనేక రకాల సమస్యలు ఉంటాయి. విటమిన్ డి లేకపోవడం వల్ల శరీరం బలహీనత గురించి ఫిర్యాదు చేస్తుంది. వ్యక్తి మరింత అలసిపోయినట్లు అనిపిస్తుంది. శరీరం మెరుగైన రోగనిరోధక శక్తికి విటమిన్ డి చాలా ముఖ్యమైనది. దాని లోపం వల్ల మనకు కూడా ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ప్రస్తుత రోజుల్లో విటమిన్ డి లోపం పెద్ద సమస్య అని ఢిల్లీ సీనియర్ డాక్టర్ కవల్జిత్ సింగ్ చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య ప్రతి రెండవ వ్యక్తిలో కనిపిస్తుంది. సూర్యరశ్మిని తీసుకోకపోవడం, ఆహారంపై శ్రద్ధ చూపకపోవడం వల్ల శరీరంలో విటమిన్ డి లోపం ఏర్పడుతుంది. ఈ విటమిన్ లోపం మొత్తం శరీరాన్ని ప్రభావితం చేస్తుంది. మంచి ఎముక, కీళ్ళు, జుట్టు, మానసిక ఆరోగ్యానికి విటమిన్ డి అవసరం. కానీ ఈరోజుల్లో తిండి, పానీయాల పట్ల శ్రద్ధ చూపడం లేదు.

# బ్రోకలీ రోజూ తింటే ఏమవుతుంది?



బ్రోకలీ పోషకాల పవర్‌హౌస్. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్న ఈ కూరగాయ క్యాన్సర్‌ను నివారించి, కాలేయాన్ని రక్షిస్తుంది. ఎముకలను బలోపేతం చేసి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచి, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడి, రక్తపోటును నియంత్రిస్తుంది. బ్రోకలీ సంపూర్ణ ఆరోగ్యానికి కీలకమైన ఆహారం. చూసేందుకు కాలీఫ్లవర్ లాగా కనిపించే బ్రోకలీ పోషకాల పవర్ హౌస్. ఆకుపచ్చ కూరగాయలో ఒకటైన బ్రోకలీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బ్రోకలీలో యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యంతో పాటు అందానికి కూడా అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తాయి. బ్రోకలీలో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ముఖ్యంగా ఇందులో ఉంటే సల్ఫోరఫేన్ అనే సమ్మేళనం ఫ్రీ రాడికల్స్ వల్ల శరీర కణాలు డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. తద్వారా క్యాన్సర్ వంటి మహమ్మారి రాకుండా అడ్డుకోవచ్చు.బ్రోకలీలో గ్లుకోసినోలేట్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో సహాయపడతాయి. తద్వారా కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. బ్రోకలీలో కాల్షియం, విటమిన్ కె వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఎముకలకు కావాల్సినంత బలం అందిస్తాయి. తద్వారా వయసు పెరిగినా ఎముకలు బలంగా ఉంటాయి. బ్రోకలీలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా అనేక రకాల ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉండొచ్చు. బ్రోకలీలో డైటరీ ఫైబర్ మెండుగా ఉంటుంది. ఇది పేగులను ఆరోగ్యంగా ఉంచి మలబద్ధకం ఏర్పడకుండా కాపాడుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యల నుంచి ఉపశమనం కల్పిస్తుంది. అయితే పచ్చిగా తింటే మాత్రం జీర్ణ సమస్యలు వస్తాయి. బ్రోకలీలో పొటాషియం, ఫైబర్, ఒమెగా–3 ఫ్యాటీ యాసిడ్స్ వంటి గుండెకు మేలు చేసే పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి రక్తపోటు అదుపులో ఉంచి హృదయ సంబంధ సమస్యలు రాకుండా కాపాడుతాయి.


## బిజినెస్

### 700 బిలియన్ డాలర్ల కుబేరుడిగా ఎలన్ మస్క్ రికార్డులు




ప్రపంచ బిలియనీర్ కొత్త రికార్డులను సృష్టిస్తున్నారు. ఇటీవలే ప్రపంచంలో 600 బిలియన్ డాలర్ల సంపద కలిగిన వ్యక్తిగా నిలిచిన మస్క్, తాజాగా మరో చరిత్ర సృష్టించారు. 2018లో టెస్లా మస్క్‌కు ప్రకటించిన 55 బిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ విషయంలో డెలావేర్ సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో ఈ ఘనతను సాధించారు. దీంతో టెస్లా సీఈఓ చరిత్రలోనే 700 బిలియన్ డాలర్లకు పైగా సంపద ఉన్న తొలి వ్యక్తి అయ్యారు. మన కరెన్సీలో దీన్ని లెక్కిస్తే రూ. 62.70 లక్షల కోట్లు. టెస్లా కంపెనీ వృద్ధిలో కీలకంగా నిలిచినందుకు కంపెనీ బోర్డు నిర్ణయించింది. కానీ, ఈ స్థాయి ప్యాకేజీపై ఓ వాటాదారు అభ్యంతరం వ్యక్తం చేశాడు. దీంతో డెలావేర్ కోర్టే అనుమతుల్లో నిబంధనలు పాటించలేదని అభిప్రాయపడింది. దీన్ని రద్దు చేస్తున్నట్టు 2024లో కింది కోర్టు తీర్పు ఇచ్చింది. దీన్ని పునరుద్ధరించాలని తాజాగా డెలావేర్ కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రస్తుతం ఫోర్బ్స్ బిలియనీర్ల సూచీలో టెస్లా స్టాక్ ఆప్షన్లను పునరుద్ధరించడంతో ఎలన్ మస్క్ సంపదను 749 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. ప్యాకేజీ పునరుద్ధరణ వల్ల ఎలన్ మస్క్ సంపదలో కొత్తగా 139 బిలియన్ డాలర్లు చేరాయి.


### 10-12 శాతం పెరగనున్న ఏఐ, డేటా ఇంజనీర్ల జీతాలు



వచ్చే ఏడాది ఏఐ స్కిల్స్ ఉన్న వారికి భారీ వేతనాలు ఉండనున్నాయని ఓ నివేదిక తెలిపింది. ముఖ్యంగా ఏఐ బూమ్ మధ్య ఏఐ స్కిల్స్ ఉండే ప్రొఫెషనల్స్, డేటా ఇంజనీర్లు, సైబర్ సెక్యూరిటీ ప్రొఫెషనల్స్‌కు అధిక డిమాండ్ ఉంది. 2026 ఏడాదికి వారంతా తమ వేతనాల్లో 10-12 శాతం వృద్ధిని చూస్తారని పలు స్టాఫింగ్ కంపెనీలు వెల్లడించాయి. ఐటీ సేవల కంపెనీలు, స్టార్టప్‌లు ఏఐ-ఆధారిత వృద్ధికి ఎక్కువ దృష్టి సారిస్తున్నాయి. అందుకే ఏఐ స్కిల్స్ వారిని కాపాడుకునేందుకు, కొత్త వారిని తీసుకునేందుకు ఎక్కువ ఖర్చు చేస్తాయని, జీతాలూ పెంచుతాయని కంపెనీలు స్పష్టం చేశాయి. ప్రస్తుతం ప్రత్యేక స్కిల్స్ ఉన్న ఉద్యోగులు ఏడాదికి రూ. 30-38 లక్షల మేర జీతం తీసుకుంటున్నారు. కొంతమంది ఏఐ ఇంజనీర్లు, సైంటిస్టులు రూ. 60 లక్షల వరకు కూడా తీసుకుంటున్నారు. వచ్చే ఏడాది వివిధ రంగాలలో జీతాల పెరుగుదల మితంగా ఉన్నప్పటికీ, ప్రత్యేక స్కిల్స్ ఉన్న ఉద్యోగులు వేతన ప్యాకేజీలలో గణనీయమైన పెరుగుదలను చూసే అవకాశం ఉంది. ఇదే సమయంలో కొన్ని రంగాలు సగటు కంటే ఎక్కువ పెరుగుదలను చూస్తారు. క్లీన్ ఎనర్జీ, సెమీకండక్టర్, ఎన్‌బీఎఫ్‌సీలు, రక్షణ అండ్ ఏరోస్పేస్, ఎఫ్ఎంసీజీ, జీసీసీలు ఎక్కువ పెట్టుబడులు, డిజిటల్ అప్‌గ్రేడ్ వల్ల అధిక జీతం ఆఫర్ చేస్తాయని స్టాఫింగ్ కంపెనీలు పేర్కొన్నాయి.

## జాతీయ పింఛను పథకం కొత్త రూల్స్..

# నిబంధనల్లో కీలక మార్పులు



జాతీయ పింఛన్ వ్యవస్థ (ఎన్‌పీఎస్) నిబంధనల్లో కీలక మార్పులు వచ్చాయి. పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ సవరణలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేసింది. యాన్యుటీ లిమిట్ 20 శాతానికి కుదించడం సహా 85 ఏళ్ల వయసు వచ్చే వరకు ఎన్‌పీఎస్ స్కీమ్‌లో కొనసాగేందుకు అనుమతించారు. కనీసం ఆరేళ్ల పాటు సిస్టమిక్ యూనిట్ రిడంప్షన్‌ను అనుమతించారు. ఎన్‌పీఎస్ చందాదారులు ఇప్పటి వరకు 75 ఏళ్ల గరిష్ఠ వయసు వరకే కొనసాగేందుకు అనుమతి ఉండేది. ఇప్పుడు ఈ వయో పరిమితిని 85 ఏళ్లకు పెంచారు. ఈ వయసు తర్వాత తమ అకౌంట్లోని మొత్తాన్ని ఒకేసారి లేదా దశల వారీగా విత్ డ్రా చేసుకోవచ్చు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకూ వర్తిస్తుంది. రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక స్థిరత్వం ఉన్న ఎన్‌పీఎస్ చందాదారులకు లబ్ధిచేకూర్చుతుంది. గతంలో ప్రభుత్వేతర ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత లేదా ఇతర ప్రత్యేక సందర్భాల్లో తమ అకౌంట్లలో జమైన రూ.5 లక్షలకు మించి ఉంటే.. అందులో 40 శాతం యాన్యుటీల కొనుగోలుకు ఖర్చు చేయాల్సి ఉండేది. కానీ ఇప్పుడు దానిని 20 శాతానికి తగ్గించారు. కొత్త నిబంధనల ప్రకారం.. ప్రత్యేక సందర్భాల్లో 100 శాతం మొత్తాన్ని ఒకేసారి విత్ డ్రా చేసుకోవచ్చు. రిటైర్మెంట్ నాటికి ఎన్‌పీఎస్ అకౌంట్లో పోగైన రూ.8 లక్షలు లేదా అంతకంటే తక్కువగా ఉంటే మాత్రం ఇది వర్తిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులైతే మొత్తంలో కనీసం 40 శాతంతో, ప్రైవేట్ ఉద్యోగులైతే 20 శాతం కనీస మొత్తంతో యాన్యుటీ కొనాల్సి ఉంటుంది. ఎన్‌పీఎస్ చందాదారులు రిటైరయ్యేలోపు అంటే లేదా సూపర్‌యాన్యుయేషన్ లోపు 4 విడతల వరకు తమ ఎన్‌పీఎస్ అకౌంట్ నుంచి విత్ డ్రా చేయవచ్చు. అయితే ఇందు కోసం ఒక విత్ డ్రాయల్‌కు మరో విత్ డ్రాయల్‌కు మధ్య కనీసం నాలుగు సంవత్సరాల వ్యవధి ఉండాల్సి ఉంటుంది. ఇంతకు ముందు ఇది మూడు సంవత్సరాలుగా ఉండేది. పదవీ విరమణ లేదా 60 ఏళ్ల తర్వాత కొంత మంది పింఛను పథకంలో కొనసాగుతారు. వీరు కూడా మూడేళ్లకోసారి తమ చందా మొత్తం నుంచి 25 శాతం విత్ డ్రా చేయవచ్చు. ఎన్‌పీఎస్ చందాదారులు భారత పౌరసత్వం వదులుకుంటే ఆ వ్యక్తి తన ఖాతా క్లోజ్ చేసుకోవచ్చు. అప్పటి వరకు అకౌంట్లో జమైన మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తారు. కనిపించకుండా పోయిన లేదా చనిపోయారని భావించే వ్యక్తుల విషయంలో వ్యక్తుల నామినీలు లేదా చట్టబద్ధ వారసులకు 20 శాతాన్ని ఒకేసారి చెల్లిస్తారు. ప్రతి ఎన్‌పీఎస్ ఖాతాకు శాశ్వత రిటైర్మెంట్ ఖాతా (పీఆర్ఏ) పేరుతో ప్రత్యేక నంబరు కేటాయిస్తారు. ఎన్‌పీఎస్ అకౌంట్లో రిటైరయ్యే నాటికి రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు జమ అయితే విత్ డ్రాయల్స్ కోసం కొత్త శ్లాబులు తీసుకొచ్చారు. మొదటి ఆప్షన్ ప్రకారం ఒకేసారి రూ.6 లక్షల వరకు విత్ డ్రా చేసుకోవచ్చు. ఆప్షన్ 2 ప్రకారం ఒకేసారి రూ.6 లక్షల వరకు వెనక్కి తీసుకుని మిగతా మొత్తంతో యాన్యుటీలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఆప్షన్ 3 ప్రకారం రిటైర్మెంట్ ఖాతాలో 60 శాతం ఒకేసారి పన్నులు లేకుండా వెనక్కి తీసుకోవచ్చు.

# కొత్త ఏడాదిలో సొంతింటి కల భారమే..

నూతన ఏడాదిలో సొంత ఇల్లు కొనుగోలు చేయాలని భావిస్తున్న మధ్యతరగతి ప్రజలకు రియల్ ఎస్టేట్ రంగం నుండి చేదు వార్త అందుతోంది. దేశవ్యాప్తంగా గృహాలకు పెరిగిన విపరీతమైన డిమాండ్ కారణంగా, వచ్చే ఏడాది ఇళ్ల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని తాజాగా వెల్లడైన క్రెడాయ్ మ్యాట్రిక్స్ సర్వే స్పష్టం చేసింది. దాదాపు 68 శాతం మంది రియల్ ఎస్టేట్ డెవలపర్లు ధరల పెరుగుదల తప్పనిసరని అభిప్రాయపడుతున్నారు, ఇది సామాన్యుల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. ధరల పెరుగుదల ఏ స్థాయిలో ఉంటుందనే అంశంపై సర్వేలో ఆసక్తికరమైన గణాంకాలు వెల్లడయ్యాయి. సుమారు 46 శాతం మంది బిల్డర్లు ధరలు 10 శాతం వరకు పెరగొచ్చని అంచనా వేయగా, మరో 18 శాతం మంది డెవలపర్లు ఏకంగా 10 నుంచి 15 శాతం వరకు పెరుగుదల ఉంటుందని పేర్కొన్నారు. నిర్మాణ సామాగ్రి ధరలు పెరగడం మరియు ప్రీమియం ప్రాజెక్టులకు ఆదరణ పెరగడం వల్ల ఈ వ్యత్యాసం కనిపిస్తోందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. దీనివల్ల నగరాల్లో కొత్త ప్రాజెక్టుల ప్రారంభ ధరలే సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయే ప్రమాదం ఉంది. ఈ పెరుగుతున్న



వ్యయాన్ని అరికట్టేందుకు డెవలపర్లు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. నిర్మాణ రంగంలో అత్యాధునిక టెక్నాలజీని ప్రవేశపెట్టడం ద్వారా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసి, తద్వారా ఖర్చులను నియంత్రించాలని భావిస్తున్నట్లు క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్ తెలిపారు. టెక్నాలజీ వినియోగం వల్ల వృథాను అరికట్టవచ్చని, అయితే మార్కెట్ పరిస్థితుల దృష్ట్యా ధరల పెంపు అనేది అనివార్యమని ఆయన వివరించారు. ఈ పరిణామాలు గృహ కొనుగోలుదారుల్లో కొంత ఆందోళన కలిగిస్తున్నాయి. మరోవైపు, పెరుగుతున్న వడ్డీ రేట్లు మరియు భూముల ధరలు కూడా ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి. ప్రధాన నగరాలైన హైదరాబాద్, బెంగళూరు, ముంబై వంటి ప్రాంతాల్లో ఇన్వెంటరీ తక్కువగా ఉండటం వల్ల డిమాండ్ మించిపోయింది. రాబోయే పండుగ సీజన్లలో కొత్త లాంచ్‌లు భారీగా ఉన్నప్పటికీ, ధరల పెరుగుదల కారణంగా అమ్మకాలపై ఎలాంటి ప్రభావం ఉంటుందోనని రియల్ ఎస్టేట్ వర్గాలు వేచి చూస్తున్నాయి. సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునే వారు ఇప్పుడే నిర్ణయం తీసుకోవడం ఉత్తమమని నిపుణులు సూచిస్తున్నారు.

## యంగ్ ఇండియాకు ఏమైంది..

# తుది సమరాల్లో ఏమిటీ తడబాటు?

డిసెంబర్ 21న జరిగిన అండర్-19 ఆసియా కప్ 2025 ఫైనల్లో యంగ్ ఇండియా పాకిస్తాన్ చేతిలో 191 పరుగుల భారీ తేడాతో పరాజయంపాలై, భారత క్రికెట్ అభిమానులకు తీవ్ర నిరాశ కలిగించింది. ఈ టోర్నీ ఫైనల్ వరకు అజేయ జట్టుగా నిలిచిన భారత్.. తుది మెట్టుపై బోల్తా పడటాన్ని, అందులోనూ పాక్ చేతిలో ఓడిపోవడాన్ని సగటు భారతీయుడు జీర్ణించుకోలేకపోతున్నాడు. అంతవరకు తిరుగులేని శక్తిగా కనిపించిన భారత్.. అమీతుమీ పోరులో ఎందుకలా చతికిలబడిందని అంతా లెక్కలేసుకుంటున్నారు. కారణాలు ఏంటని విశ్లేషిస్తే.. ఒత్తిడే ప్రధాన కారణంగా తెలుస్తుంది. అయినా యువ భారత జట్టుకు ఆసియా కప్ ఫైనల్లో ఒత్తిడికి చిత్తవడం ఇది కొత్తేమీ కాదు. గత ఎడిషన్ ఫైనల్లోనూ బంగ్లాదేశ్ చేతిలో ఇలానే చిత్తైంది. స్టార్ ప్లేయర్లకు ఏమాత్రం తీసిపోని టాలెంట్ ఉన్న ఆటగాళ్లు ఉన్నా.. ఎందుకో యంగ్ ఇండియాకు ఫైనల్ ఫోబియా పట్టుకుంది. ఒత్తిడి మినహా కారణాలేమీ కనబడటం లేదు. ఎందుకంత ఒత్తిడా అన్ని పరిశీలిస్తే.. తాజా ఉదంతంలో (2025 ఎడిషన్ ఫైనల్లో) భారత్ తొలుత బౌలింగ్ ఎంచుకొని భారీ స్కోర్ సమర్పించుకోవడం కారణంగా తెలుస్తుంది. అలాగని బౌలింగ్ విభాగం బాగా లేదా అని చూస్తే అదీ లేదు. హెనిల్ పటేల్, దీపేశ్ దేవేంద్రన్ లాంటి సీనియర్ స్థాయి మీడియం పేసర్లు.. కనిష్క్ చౌహాన్, ఖిలన్ పటేల్ లాంటి నాణ్యమైన స్పిన్నర్లు జట్టులో ఉన్నారు. పిచ్ నుంచి సరైన సహకారం లభించకపోవడం భారత్ భారీ స్కోర్ సమర్పించుకోవడానికి



కారణమని తెలుస్తుంది. భారత కెప్టెన్ ఆయుశ్ మాత్రే టాస్ గెలిచినా పిచ్‌ను అంచనా వేయడంలో విఫలమయ్యాడని టాక్ వినిపిస్తుంది. ఇదే భారత్ కొంపముంచిదని అనిపిస్తుంది. పిచ్ నుంచి సహకారం లభించకపోయినా భారత బౌలర్లు చివరి ఓవర్లలో పుంజుకున్నారు. ఓ దశలో పాక్ 400 స్కోర్ దాటేలా కనిపించినా 347 పరుగులకే పరిమితం చేయగలిగారు. భారీ లక్ష్య ఛేదనను సైతం భారత్ ఆత్మవిశ్వాసంతోనే ప్రారంభించింది. తొలి బంతినే చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ సిక్సర్‌గా మలిచి పాక్ శిబిరంలో ఆందోళన రేకెత్తించాడు. ఇక్కడే పాక్ బౌలర్లు మైండ్ గేమ్ మొదలుపెట్టారు. భారత బ్యాటర్లను, ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీని బంతితో కట్టడి చేయలేమని తెలిసి నోటికి పని చెప్పారు. పదేపదే కెప్టెన్ ఆయుశ్ మాత్రే, వైభవ్ సూర్యవంశీని మాటలతో, దురుసు ప్రవర్తనతో రెచ్చగొట్టారు. దీంతో ఏకాగ్రత కోల్పోయిన యంగ్ ఇండియా బ్యాటర్లు వరుస పెట్టి వికెట్లు పారేసుకొని పెవిలియన్‌కు క్యూ కట్టారు. భారత ఓటమి తొలి 10 ఓవర్లలోనే ఖరారైపోయింది. టాప్-5 ప్లేయర్లు 9.4 ఓవర్లలో 68 పరుగులకే ఔటైపోయారు. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు ఏదో ఆడాలని ఆడటంతో భారత్ 150 పరుగుల మార్కునైనా దాటగలిగింది.

మొత్తంగా చూస్తే.. నిన్నటి రోజున భారత్‌కు ఏదీ కలిసి రాలేదు. పిచ్‌ను అంచనా వేయడం నుంచి పాక్ ఆటగాళ్ల స్లెడ్జింగ్ వలలో పడటం, అలాగే ఒత్తిడి లోనవడం వంటివి జరిగిపోయాయి. ఈ టోర్నీలో అరివీర భయంకరమైన ఫామ్‌లో ఉండిన వైభవ్ సూర్యవంశీ, అభిగ్యాన్ కుందు అంతిమ పోరులో సత్తా చాటలేకపోవడం భారత ఓటమికి మరో కారణం. గ్రూప్ దశలో పాకిస్తాన్‌ను చిత్తు చేసిన యంగ్ ఇండియా అదే విశ్వాసాన్ని తుది సమరంలో కొనసాగించలేకపోవడం ఇంకో కారణం. అంతిమంగా భారత్ అన్ని విధాల అర్హమైన ఆసియా కప్ టైటిల్‌ను కోల్పోవాల్సి వచ్చింది. వరుసగా రెండు ఎడిషన్లలో ఫైనల్స్ వరకు వచ్చి ఓడిపోవడం భారత క్రికెట్ అభిమానులకు చాలా బాధ కలిగిస్తుంది. ఈ టోర్నీ చరిత్ర చూస్తే.. భారత్ అత్యంత విజయవంతమైన జట్టుగా ఉంది. ఇప్పటివరకు 12 ఎడిషన్లు జరగ్గా భారత్ 8 సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. చివరిగా 2021 ఎడిషన్‌లో టైటిల్ సాధించింది. ఆ ఎడిషన్ ఫైనల్లో శ్రీలంకను చిత్తుగా ఓడించి ఆసియా ఛాంపియన్‌గా అవతరించింది.

## ఇంగ్లండ్ ఓడినా.. 'ఆసీస్' చెత్త జట్టు.. ఇప్పటికీ అదే మాట అంటాను!

ఇంగ్లండ్‌కు మరోసారి ఘోర పరాభవం ఎదురైంది. ప్రతిష్టాత్మకదయాషెస్ సిరీస్‌ను వరుసగా రెండోసారి ఆస్ట్రేలియాకు కోల్పోయింది. సొంతగడ్డపై ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన కంగారూలు... మరో రెండు మ్యాచ్‌లు మిగిలుండగానే సిరీస్‌ను చేజిక్కించుకున్నారు. దీంతో ఇంగ్లండ్ బిక్కముఖం వేయాల్సి వచ్చింది.

**సంపూర్ణ ఆధిపత్యం**

ఐదు టెస్టుల సిరీస్‌లో భాగంగా తొలి రెండు మ్యాచ్‌లలో ఇంగ్లండ్‌పై సంపూర్ణ ఆధిపత్యంతో గెలిచిన ఆసీస్.. మూడో టెస్టులోనూ దుమ్ములేపింది. అడిలైడ్ వేదికగా ఆదివారం ముగిసిన ఈ మ్యాచ్‌లో ఆసీస్ 82 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తుచేసింది. ఆసీస్ విధించిన 435 పరుగుల విజయలక్ష్యంతో ఓవర్‌నైట్ స్కోరు 207/6తో చివరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్... చివరకు 102.5



ఓవర్లలో 352 పరుగుల వద్ద ఆలౌటైంది. ఇక 2011 నుంచి సొంతగడ్డపై 'యాషెస్' సిరీస్ కోల్పోని కంగారూలు... ఈసారి కూడా పూర్తి ఆధిపత్యం కనబర్చగా... అప్పటి నుంచి కనీసం ఒక్క మ్యాచ్‌లో అయినా విజయం సాధించాలనుకుంటున్న ఇంగ్లండ్ జట్టుకు మరోసారి నిరాశ తప్పలేదు.

**చెలరేగిన బౌలర్లు**

ఇంగ్లండ్ వికెట్ కీపర్ బ్యాటర్ జేమీ స్మిత్ (83 బంతుల్లో 60; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) కాస్త పోరాడగా... అతడికి విల్ జాక్స్ (137 బంతుల్లో 47; 3 ఫోర్లు), బ్రైడన్ కార్స్(64 బంతుల్లో 39 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్) సహకరించారు.

## స్పోర్ట్స్

### స్నికోమీటర్ చిరాకు తెప్పిస్తోంది.. డీఆర్ఎస్ లోపాల్ని వెంటనే సరిచేయండి!




ఈమధ్య కాలంలో డీఆర్ఎస్ వ్యవస్థపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా యాషెస్ సిరీస్ మూడో టెస్టులోనూ డీఆర్ఎస్‌లోని స్నికోమీటర్ లోపాలు స్పష్టంగా కనిపించాయి. అడిలైడ్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ రెండు సందర్భాల్లో అంపైర్ నిర్ణయాన్ని సవాల్ చేయగా ఆతిథ్య జట్టుకే అనుకూలంగా నిర్ణయం వచ్చింది. దాంతో.. ఇంగ్లండ్ ఆటగాళ్లు అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ ఐసీసీకి కీలక విజ్ఞప్తి చేశాడు. డీఆర్ఎస్ వ్యవస్థలోని లోపాలను సరి చేయాలని అంతర్జాతీయ క్రికెట్ మండలిని కోరాడు. 'డిసిషన్ రివ్యూ సిస్టమ్ అనేది లోపభూయిష్టంగా ఉంది. ప్రేక్షకులకు, అధికారులకు, బ్రాడ్‌కాస్టర్లకు ఈ నియమం చిరాకు తెప్పిస్తోంది. డీఆర్ఎస్‌పై నా అభిప్రాయం చెప్పదలచుకున్నాను. ఈ వ్యవస్థను మ్యాచ్ అధికారులు ఉపయోగిస్తారు. అలాంటప్పుడు ఐసీసీ ఎందుకు డబ్బులు చెల్లించాలి. అన్ని బోర్డులకు ఒక్కరే ఈ సిస్టమ్‌ను ఎందుకు అందించడం లేదు. ఐసీసీ టోర్నీలతో పాటు అన్ని సిరీస్‌లకు ఒకేరకమైన సాంకేతికతను ఎందుకు ఉపయోగించడం లేదు. ఒకవేళ అన్నింటా ఒకే టెక్నాలజీ ఉపయోగిస్తే గందరగోళం తగ్గుతుంది. అంతేకాదు ఎవరికీ చిరాకు పడరు అని ఐసీసీకి స్టార్క్ విన్నవించాడు. ఏకీకృత వ్యవస్థను తీసుకురావాలని సూచించాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఇకనైనా ఐసీసీ ఉత్తమమైన డీఆర్ఎస్ వ్యవస్థను తీసుకురావాలి' అని వాన్ సూచించాడు.

**అసలేం జరిగిందంటే..**

తొలి ఇన్నింగ్స్‌లో అలెక్స్ క్యారీని అంపైర్ ఔటిచ్చాడు. అయితే.. రివ్యూ తీసుకొని బతికిపోయిన ఆసీస్ వికెట్ కీపర్ ఏకంగా సెంచరీతో జట్టుకు భారీ స్కోర్ అందించాడు. ఆ తర్వాత ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లోనూ డీఆర్ఎస్ నిర్ణయం ఆసీస్‌కు అనుకూలంగా వచ్చింది. బ్యాట్, బంతి మధ్య దూరం ఉన్నట్టు కనిపిస్తున్నా సరే స్నికోమీటర్ మాత్రం బంతి ఎడ్జ్ తీసుకున్నట్టు చూపించింది. దాంతో.. ఇంగ్లండ్ బ్యాటర్ నిరాశగా పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్‌లో 81 పరుగుల తేడాతో గెలుపొందిన ఆతిథ్య జట్టు 3-0తో సిరీస్ పట్టేసింది.




# ఫన్నీగా శర్వానంద్ కొత్త మూవీ టీజర్

గత కొన్నేళ్లుగా సరైన హిట్ అనేదే లేక ఇబ్బంది పడుతున్న తెలుగు హీరో శర్వానంద్.. ల్యాంగ్ గ్యాప్ తర్వాత ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. 'నారీ నారీ నడుమ మురారి' పేరుతో తీసిన సినిమా.. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలోకి రానుంది. తాజాగా టీజర్ రిలీజ్ చేసి ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇందులో శర్వా సరసన సంయుక్త, సాక్షి వైద్య హీరోయిన్లుగా నటించారు. 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకుడు. అనిల్ సుంకర నిర్మించారు. టీజర్ చూస్తుంటే కామెడీ బాగానే ఉంది. విజువల్స్, మ్యూజిక్ కూడా ఆకట్టుకునేలా అనిపించాయి. కాకపోతే సంయుక్త, నరేశ్, సునీల్ డబ్బింగ్ ఏదో తేడాగా అనిపించింది. ఆఫీస్‌లో ఓ అమ్మాయిని ప్రేమించిన హీరో, హీరోయిన్‌తో పెళ్లికి సిద్ధమవుతాడు. కానీ ఇతడి టీమ్ లీడర్‌గా మరో హీరోయిన్ వస్తుంది. ఈమెకి హీరోకి గతంలో లవ్ స్టోరీ ఉంటుంది. మరి ఇద్దరు హీరోయిన్లలో హీరో ఎవరిని పెళ్లి చేసుకున్నాడనేదే స్టోరీలా అనిపిస్తుంది. సంక్రాంతి బరిలో దీనితో పాటు చాలా సినిమాలు ఉన్నాయి. జనవరి 9న ప్రభాస్ 'రాజాసాబ్' రానుంది. ఇదే రోజున తమిళ డబ్బింగ్ మూవీ 'జననాయగణ్' పోటీలో ఉంది. 10వ తేదీన మరో తమిళ డబ్బింగ్ సినిమా 'పరాశక్తి' విడుదల కానుంది. 12వ తేదీన 'చిరంజీవి మన శంకరవరప్రసాద్ గారు', 13న రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి', 14న నవీన్ పొలిశెట్టి 'అనగనగా ఒక రాజు' రిలీజ్ కానున్నాయి. మరి వీటితో పోటీపడి శర్వా ఎలాంటి ఫలితాన్ని అందుకుంటాడో చూడాలి?

## అగ్రెసివ్‌గా రష్మిక మందన్నా.. మైసా ఫస్ట్ గ్లింప్స్ వచ్చేస్తుంది




కన్నడ భామ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో నటిస్తున్న ప్రాజెక్ట్ మైసా పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన రష్మిక మందన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. రష్మిక మందన్నా ఇదివరకెన్నడూ కనిపించని నయా అవతార్‌లో కనిపించనున్నట్టు హింట్ ఇచ్చేశారు మేకర్స్. తాజాగా మరో క్రేజీ వార్తను షేర్ చేశారు. మైసా ఫస్ట్ గ్లింప్స్‌ను డిసెంబర్ 24న గ్రాండ్‌గా లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో రష్మిక మందన్నా గోండ్ గిరిజన మహిళగా కనిపించనుందని పోస్టర్లతో తెలుస్తోంది. మైసా సినిమాతో ఘఝఅఅఎఠీఝ్రాబశ్రీశ్రీవ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ అందిస్తున్నాడు. పుష్ప ఫ్రాంచైజీలో శ్రీవల్లిగా డీగ్లామరస్ రోల్‌లో పాన్ ఇండియా మార్కెట్‌ను షేక్ చేసిన రష్మిక మందన్నా మరి గోండు గిరిజన మహిళగా ఎలా మెప్పించబోతున్నదన్నది ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ మూవీలో పుష్ప 2 విలన్ తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తుండగా.. కల్కి 2898 ఏడీ చిత్రానికి పనిచేసిన ఆండీ లాంగ్ గ్యుయెన్ స్టంట్ మాస్టర్‌గా పని చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ డెబ్యూ డైరెక్టర్ ఇటీవలే మైసా నుంచి రష్మిక మందన్నా అగ్రెసివ్ లుక్ లాంచ్ చేసి హైప్ క్రియేట్ చేస్తున్నాడు. కేరళలోని అథిరప్పిల్లీలో షూటింగ్ షురూ అయినట్టు ఇప్పటికే మేకర్స్ అప్‌డేట్ అందించారు.

# ప్రభాస్ సలార్ మేనియాకు రెండేళ్లు..

## సీక్వెల్ కోసం వెయిటింగ్ ఇక్కడ!

బాహుబలి ఫ్రాంచైజీ తర్వాత ప్రభాస్ కెరీర్‌లోవన్ ఆఫ్ ది బెస్ట్ యాక్షన్ థ్రిల్లర్‌గా నిలిచే చిత్రం సలార్ కేజీఎఫ్ ఫేం డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహించిన ఈ మూవీ ఫ్రాంచైజీగా వస్తున్న విషయం తెలిసిందే. 2023 డిసెంబర్ 22న థియేటర్లలో విడుదలైన బాక్సాఫీస్ వద్ద నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. మరోవైపు సలార్ ఓటీటీ ప్లాట్‌ఫాంలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కాగా సలార్ మేనియా మొదలై నేటితో రెండేళ్లు పూర్తయింది. సలార్ 2 నా బెస్ట్ వర్క్‌లో ఒకటిగా నిలుస్తుందని ఓ ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ చెప్పడంతో.. పార్ట్ 2పై అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. నేటికి అన్‌స్టాపబుల్‌గా మూవీ లవర్స్‌లో సలార్ స్పిరిట్ కొనసాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సలార్ 2 (శౌర్యాంగపర్వం) వార్ త్వరలోనే మొదలు కానుందని వార్తలు వస్తుండగా.. సలార్ 2 సీక్వెల్ అప్‌డేట్ కోసం వెయిటింగ్ ఇక్కడ.. క్లారిటీ ఇవ్వండి అంటూ మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు నెట్టింట కామెంట్స్ పెడుతున్నారు. అయితే సీక్వెల్ ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందనే దానిపై మాత్రం మేకర్స్ ఇప్పటిదాకా ఏం హింట్ ఇవ్వకుండాసైలెన్స్‌ను మెయింటైన్ చేస్తూ వస్తున్నారు. మరి సలార్ రెండేళ్లు పూర్తయిన సందర్భంగానైనా సీక్వెల్‌పై ఏదైనా ప్రకటన చేస్తారేమో చూడాలి. సలార్ హిందీ వెర్షన్ టెలివిజన్ ప్రీమియర్– 2024 జాబితాలో 30 మిలియన్లకుపైగా వ్యూయర్స్‌తో టాప్ 3 స్థానంలో నిలిచింది. మరోవైపు డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో గత ఎనిమిది నెలల నుంచి టాప్ 10లో ట్రెండింగ్‌లో నిలిచింది. సలార్ మరోవైపు 2024 జులై 5న జపనీస్ భాషలో విడుదలైంది. సలార్ జపనీస్ వెర్షన్ ఎబశ్రీబ జీఝుఝూఖఅ లో స్ట్రీమింగ్ అవుతోంది. సలార్‌లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగాడ జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ , బాబీ సింహా, ఈశ్వరీ రావు, శ్రియారెడ్డి, జాన్ విజయ్, సప్తగిరి, సిమ్రత్ కౌర్, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రల్లో పోషించారు. హోంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరగందూర్ తెరకెక్కించారు.




# అప్పుడే అజయ్‌దేవ్‌గన్ దృశ్యం 3 హిందీ రిలీజ్ డేట్ లాక్

మాలీవుడ్‌లో తెరకెక్కి పలు భాషల్లో విడుదలై టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఫ్రాంచైజీ దృశ్యం మలయాళంలో క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చిన ఈ మూవీకి జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించాడు. ఈ ఫ్రాంచైజీలో దృశ్యం 3 కూడా వస్తోన్న విషయం తెలిసిందే. మోహన్ లాల్ మీనా లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న దృశ్యం 3 షూటింగ్ కూడా పూర్తి చేసుకుంది. కాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌పై క్లారిటీ రాకముందే.. దృశ్యం 3 హిందీ వెర్షన్‌పై అదిరిపోయే అప్‌డేట్ అందించారు మేకర్స్. అజయ్ దేవ్‌గన్, శ్రియా శరణ్ కాంబోలో వస్తోన్న మూడో పార్టు రిలీజ్ డేట్‌ను ఎవరూ ఊహించని విధంగా లాక్ చేశారు మేకర్స్. దృశ్యం 3ను 2026 అక్టోబర్ 2న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. ప్రస్తుతం హిందీ వెర్షన్ షూటింగ్ కొనసాగుతుంది. ఈ మూవీలో టబు, రజత్ కపూర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అభిషేక్ పాఠక్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని స్టార్ స్టూడియోస్ సమర్పణలో పనోరమ స్టూడియోస్ సమర్పిస్తోంది. కాగా దృశ్యం 3 ఒరిజినల్ వెర్షన్ థియాట్రికల్, డిజిటల్ రైట్స్ కలిపి ఏకంగా రూ.350 కోట్లు పలికాయని మాలీవుడ్ సర్కిల్‌లో ఓ వార్త ఇప్పటికే హల్ చల్ చేస్తోంది. జార్జ్‌కుట్టీ (మోహన్ లాల్ పాత్ర) ఫ్యామిలీ చుట్టూ తిరిగే కథతో తెరకెక్కిన దశ్యం ఫ్రాంచైజీలో వచ్చిన రెండు పార్టులు ఇప్పటికే బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని తెరకెక్కిస్తోంది.






# 'కాంచన 4'లో కొత్త అందం.. చాన్స్ ఇచ్చిన రాఘవ లారెన్స్

సౌతిండియా నుంచి వచ్చి దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటున్న నటి మీరా రాజ్. ఆమె తాజాగా నటించిన చిత్రం 'సన్ ఆఫ్' ఇప్పటికే మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు భారీ రెస్పాన్ వస్తోంది. ఈ మూవీలో మీరా చేసిన తన పాత్రకు.. ఆమె స్వయంగా తెలుగులో డబ్బింగ్ చెప్పింది. ఉత్తర భారతీయురాలైనా, స్వచ్ఛమైన తెలుగు ఉచ్చారణతో డైలాగులు చెప్పి ఫ్యాన్స్‌ను ఆశ్చర్యపరిచింది. తాజాగా ఈ బ్యూటీ మరో క్రేజీ ఆఫర్ కొట్టేసింది. పాన్ ఇండియా చిత్రం కాంచన 4లో కీలక పాత్రలో నటించబోతోంది. ఈ మూవీలో పూజా హెగ్డే, రాఘవ లారెన్స్, నోరా ఫతేహి లాంటి స్టార్ నటీనటులతో కలిసి నటించడం మీరా రాజ్‌కు బిగ్ ఛాన్స్‌గా చెప్పుకోవచ్చు. ఈ మూవీ డైరెక్టర్ రాఘవ లారెన్స్‌పై మీరా రాజ్‌కు అపారమైన గౌరవం ఉంది."నా మీద నమ్మకం ఉంచి ఈ పాత్ర ఇచ్చినందుకు లారెన్స్ గారికి ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఆయన నుంచి నాకు ఎప్పుడూ పూర్తి సపోర్ట్ లభిస్తోంది. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నా శక్తినంతా పెట్టి పనిచేస్తున్నాను" అని మీరా భావోద్వేగంగా చెప్పింది. ఇంకో విశేషం ఏమిటంటే.. ఈ చిత్రంలో తన పాత్రను మరింత సహజంగా మలచుకోవడానికి మీరా ప్రస్తుతం తమిళ భాషను కూడా నేర్చుకుంటోంది. పాత్ర కోసం కొత్త భాషను నేర్చుకోవడమే కాకుండా, సంస్కృతి, మేనరిజమ్స్‌ను అర్థం చేసుకునే ప్రయత్నం చేయడం ఆమె ప్రొఫెషనలిజానికి నిదర్శనం. ఇప్పుడున్న స్పీడ్ చూస్తుంటే రాబోయే రోజుల్లో సౌత్ స్క్రీన్‌పై మీరా రాజ్ స్టార్ హీరోయిన్‌గా ఎదగడం ఖాయంగా కనిపిస్తోంది.



# రిలీజ్‌కు ముందే ఛాంపియన్ రికార్డ్.. భారీ ధరకు ఓటీటీ డీల్.!

శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా వస్తోన్న పీరియాడికల్ యాక్షన్ చిత్రం ఛాంపియన్. బ్రిటీష్ కాలంలో జరిగిన బైరాన్‌పల్లి గ్రామంలో జరిగిన ఘటన నేపథ్యంలో ఈ సినిమాను తెరకెక్కించారు. ఇటీవలే ట్రైలర్ రిలీజ్ చేయగా ఆడియన్స్‌లో అంచనాలు పెంచేసింది. ఈ మూవీ ట్రైలర్‌ను గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ట్రైలర్ రిలీజ్ తర్వాత ఈ మూవీపై బజ్ మరింత పెరిగింది. రిలీజ్‌కు ముందే ఈ సినిమా ఓటీటీ రైట్స్ భారీ ధరకు అమ్ముడైనట్లు తెలుస్తోంది. దాదాపు రూ.45 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించారు. ఈ సినిమా ఓటీటీ హక్కులు దాదాపు రూ.16 కోట్లకు డీల్ కుదిరినట్లు తెలుస్తోంది. పెద్ద స్టార్స్ లేకపోయినా ఈ రేంజ్‌లో డీల్ సెట్ చేశారంటే మామూలు విషయం కాదు. ఇప్పటికే రోషన్ మరో సినిమాకు రెడీ అయిపోయినట్లు టాక్ వినిపిస్తోంది. కాగా.. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించారు. ఈ మూవీని వైజయంతి మూవీస్, స్వప్న సినిమాస్ బ్యానర్లపై నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా ఈ నెల 25న విడుదల కానుంది.

# ఆకాశమే హద్దు



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో మైలురాయిని అధిగమించింది. తన అత్యంత శక్తిమంతమైన 'బాహుబలి' రాకెట్ ఎల్వీఎం3-ఎం6 ద్వారా అమెరికాకు చెందిన 'బ్లూబర్డ్ 6' (దీశ్రీబవదీఱతీస 6) ఉపగ్రహాన్ని బుధవారం విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి జరిగిన ఈ ప్రయోగం భారతీయ అంతరిక్ష రంగ చరిత్రలో అతిపెద్ద వాణిజ్య విజయంగా నిలిచిపోయింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ 'ఇస్రో' ఈరోజు (2025, డిసెంబర్ 24) ప్రయోగించిన 'బ్లూబర్డ్ బ్లాక్-2' ఉపగ్రహం టెలికాం రంగంలో ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టనుంది. సాధారణంగా మనం వాడే ఇంటర్నెట్ కోసం ప్రత్యేకమైన డిష్‌లు లేదా శాటిలైట్ ఫోన్‌లు అవసరమవుతాయి. కానీ, 'బ్లూబర్డ్ బ్లాక్-2' సాంకేతికతతో ఎటువంటి అదనపు పరికరాలు లేకుండానే మన సాధారణ 4జీ/5జీ స్మార్ట్‌ఫోన్‌లకు నేరుగా బ్రాడ్‌బ్యాండ్ సిగ్నల్స్ అందుతాయి. ఇది మొబైల్ కనెక్టివిటీలో ఒక అద్భుతమైన మార్పును తీసుకురానుంది.

**మారుమూల ప్రాంతాలకు డిజిటల్ వెలుగులు**

భారతదేశంలోని పలు గ్రామీణ, అటవీ, కొండ ప్రాంతాల్లో ఇప్పటికీ మొబైల్ టవర్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్లూబర్డ్ బ్లాక్-2 ఈ 'డిజిటల్ డివైడ్'ను శాశ్వతంగా పరిష్కరించనుంది. భౌగోళిక అడ్డంకులు ఏమి ఉన్నా, అంతరిక్షం నుండి వచ్చే సిగ్నల్స్ ప్రతి మారుమూల గ్రామానికి చేరువవుతాయి. దీనివల్ల ఆ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఆన్‌లైన్ విద్య, రోగులకు టెలిమెడిసిన్, రైతులకు ఈ-గవర్నెన్స్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయి.

అమెరికాకు చెందిన 'ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్' రూపొందించిన ఈ ఉపగ్రహం ప్రత్యేకత ఏంటంటే.. దీనివల్ల ఎలాంటి అదనపు పరికరాలు లేకుండానే సాధారణ స్మార్ట్‌ఫోన్లకు నేరుగా అంతరిక్షం నుంచి 4+/5+ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందుతాయి. ఈ ప్రయోగంలో ఒక ఆసక్తికరమైన మలుపు చోటుచేసుకుంది. ముందుగా ఉదయం 8:54 గంటలకే రాకెట్ బయలుదేరాల్సి ఉంది. కానీ రాకెట్ వెళ్లే మార్గంలో అంతరిక్ష వ్యర్థాలు, లేదా ఇతర ఉపగ్రహాలు ఢీకొనే ప్రమాదం ఉందని ఇస్రో శాస్త్రవేత్తలు గుర్తించారు. దీంతో అప్రమత్తమైన ఇస్రో, కచ్చితమైన సమయ పాలనతో ప్రయోగాన్ని 90 సెకన్ల పాటు ఆలస్యం చేసి, 8:55 గంటల 30 సెకన్లకు ప్రయోగించింది. తద్వారా పెను ప్రమాదాన్ని నివారించి విజయాన్ని అందుకుంది.

ప్రయోగం విజయవంతమైన తర్వాత ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ మాట్లాడుతూ.. "ఎల్వీఎం3 రాకెట్ తన అద్భుతమైన ట్రాక్ రికార్డును మరోసారి నిరూపించుకుంది. ప్రపంచంలోనే అత్యుత్తమ రాకెట్లలో ఇదొకటని నిరూపితమైంది" అని సంతోషం వ్యక్తం చేశారు. ఇది ఇస్రో చేపట్టిన మూడవ పూర్తి స్థాయి వాణిజ్య మిషన్ కావడం విశేషం.

**విపత్తు సమయాల్లో..**

ఎక్కడైనా వరదలు, భూకంపాలు లేదా తుఫానులు సంభవించినప్పుడు భూమిపై ఉండే మొబైల్ టవర్లు కూలిపోవడం చూస్తుంటాం. అటువంటి విపత్కర పరిస్థితుల్లో ఆయా ప్రాంతాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి, రెస్క్యూ ఆపరేషన్లు అసాధ్యమవుతుంటాయి. అయితే 'బ్లూబర్డ్ బ్లాక్-2' అటువంటి సమయాల్లో ఆపద్బాంధవునిలా పనిచేస్తుంది. భూ నెట్‌వర్క్‌లతో సంబంధం లేకుండా నేరుగా ఉపగ్రహం నుండి సిగ్నల్స్‌ను అందిస్తుంది. తద్వారా సహాయక చర్యలు వేగవంతం అవుతాయి. బాధితుల ప్రాణాలను కాపాడటానికి అవకాశం మెరుగుపడుతుంది.

**'నో సిగ్నల్ లాస్'..**

మనం ప్రయాణాల్లో ఉన్నప్పుడు లేదా అడవుల గుండా వెళ్తున్నప్పుడు తరచుగా కాల్ డ్రాప్స్ లేదా డేటా సిగ్నల్ కోల్పోతుంటాం. అయితే 'బ్లూబర్డ్ బ్లాక్-2' ప్రవేశపెడుతున్న 'నో సిగ్నల్ లాస్' ఫీచర్ దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తుంది. మనం ఎక్కడ ఉన్నా, ఏ వాతావరణ పరిస్థితుల్లో ఉన్నా స్థిరమైన, హై-స్పీడ్ ఇంటర్నెట్ కనెక్టివిటీ అందుతుంది. ఫలితంగా డెడ్ జోన్‌లు అనే మాటే ఉండదు. నిరంతరాయంగా డేటా ప్రసారం అందించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యం.

**గ్లోబల్ స్పేస్ మార్కెట్‌లో..**

ఈ మిషన్ అంతరిక్ష రంగంలో భారతదేశ శక్తిని ప్రపంచానికి చాటి చెబుతుంది. బ్లూబర్డ్ ఉపగ్రహాలను ఇస్రో తన బాహుబలి రాకెట్ ఎల్వీఎం3 ద్వారా ప్రయోగించడం ద్వారా, అంతర్జాతీయ వాణిజ్య మార్కెట్‌లో భారత్ తిరుగులేని శక్తిగా ఎదగనుంది. ఇది న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) వంటి సంస్థలకు మరిన్ని విదేశీ ప్రాజెక్టులను దక్కించుకునేందుకు, దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇవ్వడానికి దోహదపడుతుంది.

**భవిష్యత్ డిజిటల్ విప్లవానికి పునాది**

బ్లూబర్డ్ బ్లాక్-2 ప్రయోగం రాబోయే రోజుల్లో 'కనెక్టెడ్ వరల్డ్' కలలను నిజం చేయనుంది. ప్రతి ఒక్కరికీ, ప్రతి చోటా ఇంటర్నెట్ అందుబాటులో ఉండాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. ఇది కేవలం సాంకేతిక మార్పు మాత్రమే కాదు.. సామాజిక, ఆర్థిక విప్లవం. ప్రపంచ డిజిటల్ మ్యాప్‌లో భారతదేశాన్ని అత్యున్నత స్థానంలో నిలపనుంది. అలాగే దేశంలోని సామాన్యుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ ఉపగ్రహం కీలక పాత్ర పోషించనుంది.

# 'మహా' సంచలనం.. 20 ఏళ్లకు కలసిన 'ఠాక్రేలు'



**ముంబై:** సుమారు 20 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మహారాష్ట్ర రాజకీయాల్లో ఒక అరుదైన దృశ్యం కనిపించింది. విభేదాలతో విడిపోయిన ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే మళ్లీ ఒక్కటయ్యారు. నేడు (బుధవారం) జరిగిన ఒక భారీ బహిరంగ సభలో ఇద్దరూ కలసి పాల్గొన్నారు. జనవరి 15న జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో శివసేన (ఠాక్రే వర్గం), మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు.

**కుటుంబ సభ్యుల సమక్షంలో..**

ముంబైలోని ఒక వేదికపై ఇద్దరు సోదరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి కనిపించడంతో కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వెల్లువెత్తింది. ఈ కలయికను ఉద్దేశించి సీనియర్ నేత సంజయ్ రౌత్ మాట్లాడుతూ, దీనిని ఒక శుభప్రదమైన ప్రారంభంగా అభివర్ణించారు. ముంబై మహానగర పాలక సంస్థ (బీఎంసీ)తో పాటు ఇతర కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగరాలంటే ఈ కలయిక అనివార్యమని ఆయన అన్నారు.

**వారసత్వ పోరాటమే స్ఫూర్తి**

ఈ సభలో ఉద్ధవ్ ఠాక్రే భావోద్వేగంతో మాట్లాడారు. తమ తాత ప్రబోధన్‌కర్ ఠాక్రే, తండ్రి బాలాసాహెబ్ ఠాక్రేల ఆశయాల గురించి గుర్తు చేసుకుంటూ, తాము ఇక్కడ కేవలం ఇద్దరు వ్యక్తులుగా కాకుండా ఠాక్రే సోదరులుగా నిలుచున్నామని అన్నారు. శివసేన స్థాపించి 60 ఏళ్లు అవుతున్న తరుణంలో, మరాఠీ ప్రజల ప్రయోజనాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

**ముంబై రక్షణే పరమావధి**

మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే ప్రత్యర్థులపై విమర్శలు గుప్పిస్తూ.. కొందరు నేతలు ముంబైని నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తాము విడిపోయి పోరాడితే అది ఇక్కడి అమరవీరులకు చేసే అవమానమవుతుందన్నారు. రాజ్ ఠాక్రే తన ప్రసంగంలో సంఘీభావం చాటారు. వ్యక్తిగత అపార్థాల కన్నా మహారాష్ట్ర గౌరవమే గొప్పదన్నారు. సీట్ల పంపకాల కంటే ముంబై ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నాసిక్ వంటి ఇతర కార్పొరేషన్లలో కూడా ఈ పొత్తు కొనసాగుతుందని అన్నారు. కాగా ఈ పొత్తు ద్వారా ముంబై పీఠాన్ని దక్కించుకుంటామని రాజ్ ఠాక్రే ధీమా వ్యక్తం చేశారు.

# విజయ్‌తో రాహుల్'.. సీక్రెట్ వెల్లడించిన టీవీకే నేత



**చెన్నై:** తమిళనాడు రాజకీయ రంగస్థలంపై సరికొత్త సమీకరణలు మొదలయ్యాయి. దళపతి విజయ్ తన 'తమిళగ వెట్రి కజగం' (టీవీకే) పార్టీతో ప్రజల్లోకి దూసుకుపోతుంటే, జాతీయ నేత రాహుల్ గాంధీ ఆయనకు సంఘీభావం తెలపడం సంచలనంగా మారింది. ఆమధ్య కరూర్‌లో జరిగిన విషాదకర ఘటన తర్వాత విజయ్ తీవ్ర రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో, రాహుల్ ఆయనకు స్వయంగా ఫోన్ చేసి, మద్దతు ప్రకటించడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**ఆ ఫోన్ కాల్ వెనుక అసలు కథ..**

తాజాగా కన్యాకుమారిలో జరిగిన ఒక కార్యక్రమంలో టీవీకే నేత ఆధవ్ అర్జున ఒక ఫోన్ కాల్ రహస్యాన్ని బయటపెట్టారు. కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత విజయ్ మానసిక వేదనలో ఉన్నప్పుడు, ఆయనకు ఫోన్ చేసిన మొదటి వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆయన తెలిపారు. 'బ్రదర్.. నేను ఎల్లప్పుడూ నీకు తోడుగా ఉంటాను, దేనికీ చింతించకు' అంటూ ఫోన్‌లో రాహుల్ అన్నారని ఆధవ్ అర్జున తెలిపారు. ఈ భరోసా వెనుక ఉన్నది కేవలం వారి వ్యక్తిగత స్నేహం మాత్రమే కాదని, లోతైన రాజకీయ వ్యూహం ఉందనే చర్చ సర్వత్రా మొదలైంది. అయితే ప్రస్తుతం డీఎంకే కూటమిలో ఉన్న కాంగ్రెస్, ఇలా నేరుగా విజయ్‌కు మద్దతు పలకడం అధికార పక్షానికి మింగుడు పడటం లేదు.

**డీఎంకేకు ఇది 'ప్లాన్ బీ' హెచ్చరికా?**

తమిళనాడులో దశాబ్దాలుగా డీఎంకే నీడలో జూనియర్ భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్, ఇప్పుడు తన వ్యూహాన్ని మారుస్తోందా? అన్న అనుమానాలు ఇప్పుడు విశ్లేషకుల్లో మొదలయ్యాయి. అయితే రాహుల్ గాంధీ, విజయ్ మధ్య ఉన్న బంధం ఈనాటిది కాదు. 2009లోనే విజయ్‌కు యూత్ కాంగ్రెస్ బాధ్యతలు అప్పగించాలని రాహుల్ భావించారు. ఇప్పుడు విజయ్ సొంత పార్టీ పెట్టడంతో, రాహుల్ ఆయనకు అండగా నిలవడం ద్వారా డీఎంకేపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇది భవిష్యత్తులో డీఎంకేకు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది.

**బహిర్గతమైన అసహనం**

విజయ్ పార్టీ కార్యక్రమాలకు పెరుగుతున్న ఆదరణ చూసి డీఎంకే ఇప్పటికే అప్రమత్తమైంది. అరుమనైలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చివరి నిమిషంలో గైర్హాజరు కావడం వెనుక డీఎంకే ఒత్తిడి స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు సీనియర్ రాజకీయ నేతలు కూడా విజయ్ వైపు మొగ్గు చూపుతుండటం విశేషం. 55 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న సెంగుట్టయ్యన్ వంటి వారు విజయ్‌కు మద్దతుగా నిలవడం చూస్తుంటే భవిష్యత్తులో టీవీకే ఒక బలమైన శక్తిగా ఎదగబోతోందనే సంకేతాలు వెలువడుతున్నాయి.

**2026 సమరానికి నాంది**

2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాహుల్-విజయ్ దోస్తీ తమిళనాడులో కొత్త కూటములకు బాటలు వేసేలా ఉంది. ఒకవేళ కాంగ్రెస్ తన మద్దతును విజయ్ వైపు మళ్లిస్తే, రాష్ట్రంలో దశాబ్దాల రాజకీయ చరిత్ర మారిపోతుంది.

## భాజపా విధానాలతో చిరు వ్యాపారులకు దెబ్బ



భాజపా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు చిన్న వ్యాపారాలు చేసేవారిని.. ముఖ్యంగా వైశ్య వర్గాన్ని దెబ్బతీస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ వర్గానికి తాను మద్దతుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా భాజపా మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వైశ్య వర్గానికి చెందిన వ్యాపారులతో రాహుల్ భేటీ అయ్యి మాట్లాడారు. చర్చల అనంతరం వారి సమస్యలపై రాహుల్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 'మా వ్యాపారం పతనానికి దగ్గరగా ఉంది.. అంటూ వైశ్య సమాజం నుంచి వచ్చిన ఆవేదన నన్ను తీవ్రంగా కలచివేసింది. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంతో దోహదపడిన సమాజం.. నేడు ఇలా నిరాశలో కూరుకుపోవడం ఓ హెచ్చరిక లాంటిది. గుత్తాధిపత్య సంస్థలకు స్వేచ్ఛనిచ్చి.. చిన్న, మధ్యతరహా వ్యాపారులపై అధికారం, జీఎస్టీ వంటి విధానాలతో ప్రభుత్వం భారం మోపుతోంది. ఇది కేవలం విధాన వైఫల్యం మాత్రమే కాదు. ఉత్పత్తి, ఉపాధితో పాటు భారత భవిష్యత్తు పైనా ప్రత్యక్ష దాడి' అని ఆరోపించారు. భాజపా ప్రభుత్వ మనస్తత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని రాహుల్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో దేశ వాణిజ్యానికి వెన్నెముక అయిన వైశ్య వర్గానికి తాను మద్దతుగా నిలబడతానన్నారు.

## మూడు రోజుల్లోనే అలర్జీ వచ్చింది




దిల్లీ కాలుష్యంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు. ఇక్కడ ఉన్న మూడు రోజుల్లోనే తనకు అలర్జీ వచ్చిందని వెల్లడించారు. దేశ రాజధానిలో జరిగిన ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు "నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. 40 శాతం కాలుష్యానికి కారణం రవాణారంగమే. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా..? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలి" అని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది. కేంద్ర మంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారును ఇప్పటికే నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. పెట్రోల్, ఇథనాల్‌ను కలిపి వినియోగించడాన్నే ఫ్లెక్స్‌ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. మంగళవారం అతి తీవ్రస్థాయికి దిగజారింది బుధవారం ఉదయం కాస్త మెరుగుపడింది. ఇదిలాఉంటే.. గతంలోనూ ఆయన దిల్లీ కాలుష్యం గురించి మాట్లాడారు. "నేను రెండు లేదా మూడు రోజులు మాత్రమే దిల్లీలో ఉంటాను. ఇక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని ఆలోచిస్తుంటా. నేను ముందే రిటర్న్ టికెట్లను బుక్ చేసుకుంటా" అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

## రెండు కొత్త విమానయాన సంస్థలకు అనుమతి



**న్యూఢిల్లీ:** రెండు కొత్త విమానయాన సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్‌కు విమానయాన మంత్రిత్వ శాఖ బుధవారం నో అబ్జెక్షన్ సర్టిఫికేట్లు (ఎన్వోసీ) మంజూరు చేసింది. దీంతో ఈ రెండు విమానయాన సంస్థలతో పాటు ఇప్పటికే ఎన్వోసీ పొందిన శంఖ్ ఎయిర్ కూడా కొత్త ఏడాది నుంచి సేవలు ప్రారంభించనున్నాయి. పౌర విమానయాన మంత్రి కే రామ్మోహన్ నాయుడు ఈ విషయాన్ని బుధవారం వెల్లడించారు. 'భారత విమానయాన రంగంలోకి అడుగుపెట్టాలని ఆకాంక్షిస్తున్న కొత్త విమానయాన సంస్థలు శంఖ్ ఎయిర్, అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్‌ల బృందాలను గత వారం రోజులుగా కలవడం సంతోషంగా ఉంది. శంఖ్ ఎయిర్ ఇప్పటికే మంత్రిత్వ శాఖ నుంచి ఎన్వోసీ పొందింది. అల్ హింద్ ఎయిర్, ఫ్లైఎక్స్‌ప్రెస్ కూడా ఈ వారం ఎన్వోసీలు అందుకున్నాయి' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా, ఉత్తరప్రదేశ్ కేంద్రంగా శంఖ్ ఎయిర్ కార్యకలాపాలు నిర్వహించనున్నది. అల్ హింద్ ఎయిర్‌ను కేరళకు చెందిన అల్ హింద్ గ్రూప్ ప్రమోట్ చేస్తున్నది. ఈ రెండితోపాటు ఫ్లైఎక్స్‌ప్రెస్ కూడా 2026లో తొలుత దేశీయంగా విమానాలు నడిపేందుకు సిద్ధమయ్యాయి. మరోవైపు ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై బిగ్ అక్టోబర్‌లో విమాన సేవలను నిలిపివేసింది. దీంతో ప్రస్తుతం తొమ్మిది దేశీయ విమానయాన సంస్థలు పనిచేస్తున్నాయి. అయితే ఇండిగో, ఎయిర్ ఇండియా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థల దేశీయ విమానయాన మార్కెట్ వాటా 90 శాతానికి పైగా ఉన్నది.

## తప్పతాగి రైలుపట్టాలపై ఆటో నిలిపి.. వందేభారత్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం



**ఇంటర్నెట్ డెస్క్:** కేరళలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. ట్రాక్‌పై ఓ ఆటో ఆగి ఉండడాన్ని గమనించిన లోకోపైలట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రయాణికులకు ప్రాణాపాయం తప్పింది. తిరువనంతపురంలోని అకతుమురి హాల్ట్ స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుం ది. రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి 10.10 గంటలకు అకతుమురి హాల్ట్ స్టేషన్‌ను వందేభారత్ రైలు దాటుతున్న సమయంలో రైల్వే ట్రాక్‌పై ఓ ఆటో ఆగి ఉండడాన్ని లోకోపైలట్ గుర్తించారు. వెంటనే అత్యవసర బ్రేకులు వేసి, రైలును ఆపివేశారు అయితే రైలు వేగంగా వస్తున్నందువల్ల ఆటోను ఢీకొనింది. అనంతరం ఘటనా స్థలానికి చేరుకున్న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బంది, స్థానిక పోలీసులు ఆటోను పట్టాలపై నుంచి తొలగించారు. ట్రాక్ భద్రతను నిర్ధరించిన అనంతరం రాత్రి 11.15 గంటలకు వందే భారత్ సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. సుధి అనే ఆటో డ్రైవర్ మద్యం మత్తులో తన ఆటోను పట్టాలపై నిలిపివేసి, అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామని పోలీసులు పేర్కొన్నారు. అతడిని అరెస్టు చేసి, విచారిస్తున్నామన్నారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137